ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

20-5-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 110 పేజీలు: 12 వెల: 6.50

సింగపూర్‌లో మళ్లీ కరోనా ఉధృతి 5లో

సన్యాసులంతా బిజెపికి పనిచేస్తున్నారు: మమత

# సిట్ దర్యాప్తు ముమ్మరం

పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో అల్లర్లపై విస్తృతంగా విచారణలు

వివిధపార్టీల నేతలు, ప్రజలను ప్రశ్నించిన సిట్

ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకొన్న నేతలు

అధికారుల నివేదికలు పరిశీలించి డిజిపికి పూర్తిస్థాయి నివేదిక ఇవ్వనున్న బ్రిజ్‌లాల్

అనవసర అజ్ఞాతం ఇంకెన్నాళ్లు? 3లో



ఆదివారం కూచివారిపల్లిలో విచారణ జరుపుతున్న సిట్ అధికారులు

**విజయవాడ మే 19, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి ఎన్నికల పోలింగ్ అనంతరం జరిగిన హింసాత్మక సంఘటనలపై కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. తిరుపతి అనంతపురంలో, సిట్ బృందంలో దర్యాప్తుని ముమ్మరంచేసింది. ఆయా రాజకీయ పార్టీల నాయకులను ప్రత్యేకంగా విచారించింది. ఈ సందర్భంగా సిట్ బృందానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంట్లో పోలీస్ వ్యవహరించిన తీరుపై వైఎస్సార్సీ లీగల్ సెల్ నాయకులు ఫిర్యాదు చేశారు. నర్సారావుపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారులు పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. >>2

## కారు, ఇల్లు కాల్చిందెవరో తెలుసా?

### కూచివారిపల్లిలో సిట్ బృందం విచారణ

**చంద్రగిరి, మే 19 ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున మీ గ్రామంలో ఏం జరిగిందో చెప్పండమ్మా అంటూ సిట్ బృందం అధికారి (డిఎస్పీ) రవిమనోహర్ ఆచ్చారి కూచివారిపల్లి గ్రామస్తులను అడిగారు. ఈ నెల 13 పోలింగ్ రోజు రాత్రి రామిరెడ్డిపల్లి పంచాయతీ, కూచివారిపల్లి గ్రామంలో చెలరేగిన అల్లర్లు,కారు, గృహ దహనా >>2



# భారీ వర్షాలు!

## ఆవరించిన ఉపరితల ద్రోణి

### 40 నుంచి 50 కి.మీ వేగంతో గాలులు

### దక్షిణ అండమాన్‌ను తాకిన నైరుతి పవనాలు

**విజయవాడ మే 19, ప్రభాతవార్త ప్రతినిధి:** వాతావరణ శాఖ ఎపి ప్రజలకు చల్లని కబురు చెప్పింది. ఈ నెల 22న నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతుందని, మే 24 నాటికి అది బలపడి వాయుగుండంగా మారుతుందని, కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా శ్రీలంక వరకు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో ఉపరితల ద్రోణి ఆవరించి ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉపరితల ఆవర్తనం తమిళనాడు ఉత్తర ప్రాంతం వరకు విస్తరించి ఉండగా, మే 23 వరకు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఓ మోస్తరు నులగంచి భారీ వర్షాలు కురిసే అవకాశంఉంది. తెలంగాణతోపాటు కోస్తాంధ్రలో కొన్నిచోట్ల భారీ నుంచి అతిభారీ >>2



## ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ
# ఆచూకీ గల్లంతు

### ఆయన ఎక్కిన హెలికాప్టర్ అజర్‌బైజాన్ సరిహద్దుల్లో కూలిపోయిందని అనుమానం

**టెహ్రాన్,మే 19:** ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీంరైసీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ సంక్లిష్టపరిస్థితుల్లో ల్యాండ్ అయిందని ఇరాన్ ప్రభుత్వం ధృవీకరించింది. తూర్పు అజైర్‌బైజాన్‌ప్రాంతంలో ఒక డ్యామ్ ప్రారంభించేందుకు వెళ్లిన రైసీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ వాతావరణం అధ్వాన్నంగా మారడంతో ఎక్కడో ఒకచోట క్లిష్టపరిస్థితుల్లో ల్యాండ్ అయిందని చెపుతున్నారు. కొందరు స్థానిక అధికారులయితే హెలికాప్టర్ క్రాష్‌ల్యాండింగ్ అంటే కూలిపోయిందని కూడా చెపుతున్నారు. కూలిందన్న వార్తలు ప్రభుత్వం అధికారికంగా ధృవీకరించడం లేదు. సహాయక బృందాలు సంఘటనాప్రాంతం జోల్ఫా ప్రాంతానికి వెళుతున్నాయని ఈదురు గాలులు, భారీ వర్షాల కారణంగా సహాయకబృందాలకు కొంత అంతరాయం కలుగుతున్నట్లు ఇరాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి అహ్మద్ వాహిది చెప్పారు. 63 ఏళ్ల రైసీ 2021లో రెండోసారి ఇరాన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. వచ్చీరావడంతోనే ఇరాన్‌లో నైతికవిలువలకు సంబంధించిన చట్టాలను మరింత కఠినంచేసారు. ప్రభుత్వ వ్యతిరేకనిరసనలపైనా, అణుచర్చలపైనా, ప్రపంచంలోని అగ్రరాజ్యాలపట్లకూడా ఇరాన్ పరంగా కఠిన వైఖరిని అవలతంభించారు. ఒకవిధంగా చెప్పాలంటే రైసీ ఇరాన్‌సుప్రీం నేత ఆయుతుల్లా ఖొమైనీ వారసుడని చెపుతారు. ఖొమైనీ మరణానంతరం లేదా ఆయన పదవినుంచి రాజీనామాచేస్తే వెంటనే రైసీ ఆ పదవిలోకి వెళతారన్న ప్రచారం బలంగా ఉంది. కాగా ఆదివారం ఉదయమే అజర్‌బైజాన్, ఇరాన్ దేశాలు సంయుక్తంగా నిర్మించిన ఒక డ్యామ్ ప్రారంభోత్సవం కోసం అద్యక్షుడు రైసీ హెలికాప్టర్‌లో ఆప్రాంతానికి వెళ్లారు. ఆయనతోపాటు ఇరాన్ విదేశాంగమంత్రి హోస్సేన్ అమిరాబ్దోల్లాహియన్, తూర్పు అజర్‌బైజాన్‌ప్రావిన్స్ గవర్నర్ ఇతర అధికారులు, బాడీగార్డులు ఉన్నారు. మరో రెండు హెలికాప్టర్లలో కొందరు మంత్రులు ఇతర ఉన్నతాధికారులు కూడా పయనిస్తున్నారు.

కాగా ఈసంఘటన ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు వాయవ్యంగా 600 కిలోమీటర్ల దూరంలోని జోల్ఫా ప్రాంతం వద్ద జరిగిందని చెపుతున్నారు. ఆదివారం ఉదయమే రైసీ అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్‌హమ్ అలియేవ్‌తో కలిసి ఒక డ్యామ్‌ను ప్రారంభించేందుకువెళ్లారు. రెండుదేశాలు కలిసి ఆరాస్ నదిపై నిర్మించినమూడో వంతెన కావడం గమనార్హం. కూలినట్లుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్న అధ్యక్షుడు ప్రయాణించిన హెలికాప్టర్ ఆచూకీ తెలుసుకునేందుకు సహాయక బృందంతో ప్రత్యేక హెలికాప్టర్ బయలుదేరింది. అయితే ఆప్రాంతంలో వాతావరణం అధ్వాన్నంగా మారడంతో ల్యాండింగ్‌కు వీలు చిక్కలేదు. రోడ్డు మార్గంలో అనేక ఎస్‌యువీలు అటవీప్రాంతంలోకి వెళ్లడాన్ని ఇరాన్ అధికారిక వార్తాసంస్థ ఇర్నా ధృవీకరించింది. అయితే రెండుదేశాలమధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి.

2023లోనే టెహ్రాన్‌లో ఉన్న అజర్‌బైజాన్ ఎంబసీపై దాడి సంఘటన తర్వాత సంబంధాలు క్షీణించాయి. దీనికితోడు అజర్‌బైజాన్ ఇజ్రాయిల్‌తో దౌత్యసంబంధాలు పెంపొందించుకోవడం ఇరాన్‌లోని షియేత సిద్ధాంతాలకు భిన్నంగా ఉండటంతో ఇరాన్‌కు ఈప్రాంతంలో అజర్‌బైజాన్‌శత్రుదేశంగా మారిపోయింది.

ఇరాన్ వైమానిక వ్యవస్థలో అనేకరకాల హెలికాప్టర్లు ఉన్నాయి. అయితే అంతర్జాతీయంగా ఇరాన్‌పై ఉన్న ఆంక్షల కారణంగా వాటి మరమ్మతులకు విడిభాగాలు లభించడంలేదు. ఇరాన్‌మిలిటరీ వైమానిక సంపద కూడా 1979కి ముందుకాలం నాటివి. ఇస్లామిక్ విప్లవానికి ముందు సమకూర్చుకున్నవి కావడంతో కొన్నింటికి కాలం చెల్లిపోవడం కూడా జరిగింది. కాలంచెల్లిన హెలికాప్టర్లనే వినియోగిస్తున్నట్లు అపవాదు >>2



## జగన్ రెండోసారి
# సిఎం ఖాయం
### - సజ్జల రామకృష్ణా రెడ్డి

**విజయవాడ,మే19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సిఎంగా జగన్ రెండో సారి ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు. అత్యధికశాతం ఓటింగ్ జరగడం, గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ జరిగిన సరళిని బట్టి శాస్త్రీయంగా సిఎం జగన్ మా పార్టీ విజయాన్ని అంచనా వేసారన్నారు. ఆయన మాకు లభించే స్థానాలపైనా స్పెక్యులేషన్ కచ్చితంగా చేసారు. ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, ఆ పార్టీతో పొత్తు చేసుకున్న జనసేన, బిజెపిలకు ఈ ఎన్నికల్లో గట్టిదెబ్బ తగులుందన్నారు. టిడిపికి విజయావకాశాలు లేనందువల్లనే మా పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతుందన్నారు.మా పార్టీ వారిని ఇబ్బంది పెట్టి తనకు అనుకూల మాధ్యమాల ద్వారా వాస్తవాలను తప్పుత్రోవపట్టిస్తుందన్నారు.అల్లర్లపై సిట్ వేసిన తరువాత,అందులో సభ్యులపై అభాండాలు వేస్తుందన్నారు. సిఎం జగన్ పేదల కోసం చేసిన కృషి ఫలితంగానే వారు ఉప్పెనలా ఓటు వేసేందుకు ముందుకు >>2

# నేడు ఐదో విడత

## 49 నియోజకవర్గాలలో పోలింగ్

### బరిలో పలువురు కేంద్రమంత్రులు

### రాయ్‌బరేలిలో రాహుల్ అమేథిలో స్మృతి ఇరానీ





**న్యూఢిల్లీ, మే 19:** సార్వత్రిక ఎన్నికల్లో ఐదోవిడత ఎన్నికలకు సర్వంసిద్ధం అయింది. ఎన్నికల యంత్రాంగం పూర్తిస్థాయి బందోబస్తుతో ఐదో విడత పోలింగ్ ఏర్పాట్లు పూర్తిచేసింది. ఎనిమిది రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో మొత్తం 49 నియోజకవర్గాల్లో ఐదో దశలో ఎన్నికలు జరుగుతున్నాయి. మొత్తం 695 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. 49 నియోజకవర్గాలకుగాను తొలుత 1586 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసారు. మే3వ తేదీతోనే నామినేషన్ల గడువు తీరిపోయింది. పరిశీలన అనంతరం మొత్తం 749 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు అధికారులు తేల్చారు. మహారాష్ట్రలో 13 నియోజకవర్గాలకుగాను 512 నామినేషన్లు దాఖలయ్యాయి. ఉత్తర ప్రదేశ్‌లో 14 నియోజకవర్గాలకుగాను 466 నామినేషన్లు వచ్చాయి.

జార్ఖండ్‌లోని ఛాత్రా స్థానానికి 69 నామినేషన్లు రాగా యుపిలోని లక్నో స్థానానికి 67 నామినేషన్లు అందాయి. సగటున ఒక్కో నియోజకవర్గంలో 14 మంది అభ్యర్థులుపోటీచేస్తున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఎన్నికలు జరుగుతున్న స్థానాల్లో బీహార్‌లో ఐదుస్థానాల్లో 80మంది, జమ్ము కాశ్మీర్‌లో ఒక్కస్థానంలో 22 మంది, జార్ఖండ్‌లోని మూడు సీట్లకుగాను 54 >>2

# అదుపులో శాంతిభద్రతలు

### తాడిపత్రి కొత్త ఎస్పీ గౌతమి శాలిని



**అనంతపురం, మే 19 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా ఎస్పీగా చార్జ్ తీసుకున్న గౌతమిశాలిని తాడిపత్రి పట్టణానికి ఆదివారం వెళ్లారు. అనంతపురం రేంజ్ డిఐజి హిమాంసి కలిసి తాడిపత్రిలో జరిగిన సంఘటలపై అనంతపురం జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా స్థానిక పోలీస్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. తాడిపత్రి ప్రజలు శాంతియుతంగా ఉండాలన్నారు. ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఎవరైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఇబ్బందులు పడతారని హెచ్చరించారు. ఎన్నికల కౌంటింగ్ తర్వాత జిల్లాలో ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఎన్నికల కౌంటింగ్‌కు అన్ని ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. తాడిపత్రిలో అల్లర్లు జరగకుండా ఉండేందుకు ఏపి ఎస్పీ ఫోర్స్, రాపిడ్ యాక్షన్ ఫోర్స్, బిఎస్ఎఫ్ ఫోర్స్ అందుబాటులో న్నాయన్నారు. తాడిపత్రి అదనంగా ఫోర్సు రప్పించడం జరుగుతుందని ఎస్పీ తెలియ జేశారు.

# ఆరు వారాల్లో తేల్చండి..

### ఎపి చెస్ అసోసియేషన్ గుర్తింపుపై హైకోర్టు ఆగ్రహం

**విజయవాడ మే 19, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి చెస్ అసోసియేషన్‌కు అనుబంధ గుర్తింపు ఇచ్చే వ్యవహారంలో జాతీయ క్రీడల కోడ్ నిబంధనలకు లోబడి తగిన ఉత్తర్వులు జారీచేయాలని అఖిల భారత చదరంగ సమాఖ్య కార్యదర్శిని. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎపి హైకోర్టు ఆదేశించింది. తమ అసోసియేషన్‌కు అనుబంధ గుర్తింపును రద్దు చేస్తూ అఖిల భారత చదరంగ సమాఖ్య తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఎపి చెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.సుమన్ హైకోర్టులో వ్యాజ్యం వేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు పిటిషనర్ వినతిని పరిగణనలోకి తీసుకొని గుర్తింపు విషయంలో తగిన ఉత్తర్వులు జారీచేయాలని ఆదేశించారు. అయినప్పటికి నిర్ణయం వెల్లడించకపోవడంపై న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం జారీచేసిన జాతీయ క్రీడల కోడ్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి రాష్ట్ర అసోసియేషన్‌కు అనుబంధ గుర్తింపు ఇవ్వాల్సిన చట్టబద్ధ బాధ్యత అఖిల భారత చదరంగ సమాఖ్యకు ఉందన్నారు. ఈ నేపథ్యంలో పిటిషనర్ వినతిని పరిగణనలోకి తీసుకొని ఆరు వారాల్లో తగిన ఉత్తర్వులు జారీచేయాలని స్పష్టం చేశారు.

# పోలీసులకు ఆహార కొరత!

### తాడిపత్రికి భారీగా బలగాలను రప్పించిన అధికారులు

### పోలీసు అధికారుల సస్పెన్షన్‌తో తీవ్రమైన సమస్య




తాడిపత్రిలో పహారా కాస్తున్న పోలీసు బలగాలు

**అనంతపురం, మే 19 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా తాడిపత్రిలో శాంతిభద్రతలను కాపాడేందుకు పెద్ద ఎత్తున పోలీసులను ఉన్నతాదికారులు రంగంలోకి దింపారు. అడుగడుగునా పోలీసులు మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బృందాలు డేగ కన్నుతో పరిశీలిస్తున్నాయి. అయితే ప్రత్యేక పోలీసు బృందాలు, ఇతర ప్రాంతం నుంచి బందోబస్తుకి వచ్చిన పోలీసులు ఆహారం దొరక్క, సరిగా సరఫరా చేయక అనేక తిప్పలు పడుతున్నట్లు తెలియవచ్చింది. తమ బాధను ఎవరికి చెప్పుకోలేక పోలీసులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. ఎన్నికల పోలింగ్ అనంతరం జరిగిన ఘర్షణ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ తీసుకున్న చర్యల వల్ల తాడిపత్రి డిఎస్పీ రంగయ్య పట్టణ సీఐ మురళీకృష్ణ సస్పెండ్ కావడంతో ఆహారం అందించేవారు ఇతర ప్రాంతాల నుంచి బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులు, సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. వైఎస్ఆర్‌సిపి, టిడిపి పార్టీలకు చెందిన నాయకులు కూడా తాడిపత్రి పట్టణంలో లేకపోవడంతో పోలీస్ సిబ్బందిని పరోక్షంగా ఆదుకునేందుకు కూడా అవకాశం లేకుండా పోయింది. ఈ పరిస్థితుల్లో తాడిపత్రిలో ఆహారం సరైన వసతులు లేక ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పోలీసు అధికారులు సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు.

తాడిపత్రిలో ఎన్నికల తర్వాత జరిగిన అల్లర్లను అరికట్టుకునేందుకు రాయలసీమ జిల్లాల నుంచి పోలీసు అధికారులు సిబ్బందిని పెద్ద ఎత్తున రప్పించారు. వారితోపాటు తొమ్మిది కంపెనీల ఏపి ఎస్పీ ఫోర్స్ బిఎస్ఎఫ్ ఫోర్స్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు ఒక్కొక్క కంపెనీ చొప్పున తాడిపత్రికి వచ్చాయి. 2వేల మంది పోలీస్ సిబ్బంది తాడిపత్రిలో విధులు నిర్వహిస్తున్నారు. డిఎస్పీ గంగయ్య తాడిపత్రి టౌన్ సిఐ >>2

# 24లోగా రబీ పంట నష్టాన్ని లెక్కించండి

### వ్యవసాయశాఖ ప్రత్యేక కమిషనర్ ఆదేశం

**విజయవాడ మే 19, ప్రభాతవార్త ప్రతినిధి:** రబీ కరవు ప్రభావిత ప్రాంతాల్లో ఈ నెల 24లోగా పంటనష్టం గణన పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ హరికిరణ్ రాజకీయ లబ్ధికి తావులేకుండా నష్టాన్ని లెక్కించాలని ఎన్నికల సంఘం ఆదేశించిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఆ మేరకు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారులకు సూచించారు. రబీలో అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో 87 కరవు మండలాలను ప్రభుత్వం ప్రకటించింది. ఈ మండలాల్లో 33% పైగా దెబ్బతిని, నష్టపోయిన వివరాలను పంటల వారీగా రూపొందించాలని, ఒక్కో రైతుకు అయిదెకరాలకు >>2

## కిర్గిజ్ భారతీయ
# విద్యార్థులు అప్రమత్తం

### హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలి: సిఇఒ

**సచివాలయం. మే 19. ప్రభాతవార్త:** కిర్గిజ్‌స్తాన్ దేశంలోని ఒక ప్రాంతంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా భారతీయ పౌరులు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే కిర్గిజ్‌స్తాన్‌లోని భారత రాయబార కార్యాలయం ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నంబర్ 0555710041 ను సంప్రదించాలని సూచిస్తూ భారత విదేశాంగశాఖ 18వ తేదీన మార్గదర్శకాలు జారీ చేసిందని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏపిఎన్ఆర్టీఎస్ తెలిపారు. భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తుందన్నారు. విద్యార్థులు వసతి గృహాల్లోనే ఉండాలని.

భారత రాయబార కార్యాలయంతో నిత్యం అందుబాటులో ఉండాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్థ ఏపిఎన్ఆర్టీఎస్ ఈ విషయాన్ని నిన్ననే అధికారిక వెబ్ సైట్ సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్‌స్టా గ్రామ్‌లో ఫోస్ట్ చేసిందన్నారు. విదేశీ యాత్రలో ఉన్న సిఎం జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏపీఎన్ఆర్టీఎస్ ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ అనుసరిస్తూ, పరిస్థితిని తెలుసుకుంటుందన్నారు. 18న నలుగురు తెలుగు విద్యార్థులు ఏపీఎన్ఆర్టీఎస్ హెల్ప్‌ను సంప్రదించారన్నారు. అల్లర్లు జరుగుతున్న ప్రదేశాల నుండి భారతీయ తెలుగు విద్యార్థులందరూ సురక్షిత ప్రదేశాలలో ఉన్నారని తెలిపారు. భారతీయ విద్యార్థులు మెడిసన్ చదవడానికి ఎక్కువ సంఖ్యలో కిర్గిజ్‌స్తాన్ వెళ్లారు. అందులో >>2



కారును తగులబెట్టిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న సిట్ అధికారులు

# కారు, ఇల్లు కాల్చిందెవరో తెలుసా?

>> లపై సిట్ బృందం అధికారులు ఆదివారం దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా కూచివారిపల్లి గ్రామంలో పంచాయతీ మాజీ సర్పంచ్ కుమారి, గ్రామస్తులు మాట్లాడుతూ పోలింగ్ రోజున మధ్యాహ్నం ఓ ప్రత్యేక ప్రతిభావంతుడుని తమ కుటుంబ సభ్యులు తోడుగా వెళ్లి ఓటు వేసే క్రమంలో వైసిపి ఏజెంట్ నుండి అభ్యంతరం వ్యక్తం చేసినట్టు తెలిపారు. రాత్రి 8.45 గంటల ప్రాంతంలో తమ గ్రామానికి చెందిన మురళీధర్‌పై కొటాల చంద్రశేఖర్ రెడ్డి అనుచరులు పోలీసుల సమక్షంలోనే దాడిచేసి గాయపరిచినట్టు తెలిపారు. వ్యాపార పనుల నిమిత్తం బయట ప్రాంతాలలో వున్న సర్పంచ్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి సుమారు 15 ఏళ్ళుగా పంచాయతీలో తమ గ్రామంలోనే వుంటున్నట్లు వివరించారు. అయితే రాజకీయ కారణాలతో తరచూ తమకు ఆయన వలన ఇబ్బందులు వస్తుండేవన్నారు. అయినప్పటికీ సర్దుకు పోయామన్నారు. పోలింగ్ రోజున రాత్రి తమ గ్రామంలోకి పదుల సంఖ్యలో పెద్ద ఎత్తున గుర్తు తెలియని యువకులు, వ్యక్తులు చేతిలో కర్రలు తీసుకుని వచ్చి విచ్చలవిడిగా తమపై దాడులకు పాల్పడ్డారని అన్నారు. దీంతో చేసేదిలేక తాము ఆత్మరక్షణకు ప్రతిదాడికి పాల్పడటంతో అంతా పారిపోయారన్నారు. రాత్రి వైఎస్సార్సీపీ ఎంఎల్ఏ అభ్యర్థి మోహిత్ రెడ్డి రావడంతో తమపై జరిగిన దాడులను ఆయనకు వివరించినట్టు తెలిపారు. ఈ క్రమంలో గ్రామానికి మరోవైపున పులివర్తి వినీల్ రావడం, మరో గంట సమయానికి పులివర్తి నాని వచ్చినట్లు తెలిపారు. అయితే అప్పటికే తమ గ్రామంలో చోటుచేసుకున్న ఘర్షణలతో వైఎస్సార్సీపీ మూకలు, గ్రామస్తుల అరుపులు, కేకలతో పెద్ద సంఖ్యలో జనం గ్రామానికి చేరుకున్నట్లు వివరించారు. పులివర్తి నాని సమస్యను సర్దుబాటు చేసేందుకు ప్రయత్నించారని అన్నారు.

గ్రామంలోకి పెద్ద సంఖ్యలో జనం చేరిపోవడంతో ఎవరు ఏం చేస్తున్నారో తెలుసుకునే పరిస్థితి లేక భయాందోళనకు గురై తాము ఇళ్లలోకే వెళ్లిపోయామన్నారు. తమ గ్రామంలో టిడిపికి పనిచేసిన యువకులపై తప్పుడు కేసులు పెట్టారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతో చేసేదిలేక కేసులతో పోలీసులకు భయపడి పారిపోయి ఎక్కడ దాక్కున్నట్లు ఆయనకు వివరించారు. కారు గానీ, ఇంటికిగానీ ఎవరు నిప్పు పెట్టారో 2 వేల మందిలో ఎవరని చెప్పలేమని అన్నారు. గ్రామంలోని కొటాల చంద్రశేఖర్ రెడ్డి నివాసాన్ని పరిశీలించిన అధికారులు దిగ్భ్రాంతికి గురయ్యారు. మెయిన్ రోడ్డులో కాకుండా కాస్త లోపలికి వున్న ఇంటిని ఎలా కాల్చారని అన్నారు. దీనికి సిట్ రామయ్య పెద్ద సంఖ్యలో వచ్చిన జనం పెట్రోల్ పోసి నిప్పు పెట్టినట్లు వివరించారు. అనంతరం రామిరెడ్డిపల్లికి చేరుకున్న సిట్ అధికారులు గ్రామస్తులను విచారణ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సర్పంచ్‌గా కొటాల చంద్రశేఖర్ రెడ్డి, పద్మజ దంపతులు పంచాయతీని అన్ని రకాలుగా అభివృద్ధి చేశారన్నారు. గత ఎన్నికల సమయంలో వైఎస్సార్సీపీ నుండి టిడిపికి మారిన కొటాల చంద్రశేఖర్ రెడ్డి ఆ వెంటనే రెండు మూడు రోజుల్లో తిరిగి వైఎస్సార్సీపీ లోకి వచ్చేశారని అన్నారు. దీంతో అప్పటి నుండి ఆయనపై టిడిపి వారు కక్ష పెంచుకున్నట్లు తెలిపారు. అనంతరం సిట్ అధికారి రవిమనోహర్ ఆచారి విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో జరిగిన సంఘటనలు, విచారణపద్దతులు, ఎఫ్ఐఆర్‌లు, కేసులపై విచారణ చేయడం జరిగిందన్నారు. అయితే తాము నేరస్థలాలను పరిశీలించి, అన్ని ప్రాంతాల నుండి దర్యాప్తు నిర్వహించి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. వాటినినిశితంగా పరిశీలించి ఉన్నతాధికారులు మాత్రమే క్లుప్తంగా చెప్పగలరని అన్నారు.

# సిట్ దర్యాప్తు ముమ్మరం

>> సంఘటనాల స్థలాలకు వెళ్లి విచారించారు. సిట్ బృందం హింసాత్మక సంఘటనలపై ఈ రోజు రాత్రికి సిట్ కీలక అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ నివేదికను అందిస్తుంది. ఆయన నివేదికను పూర్తి పరిశీలించి డిజిపి హరీష్ కుమార్ గుప్తాకు అందజేస్తారు. తిరుపతి అనంతపురంలో, సిట్ బృందం దర్యాప్తుని ముమ్మరం చేసింది. ఆయా రాజకీయ పార్టీల నాయకులను ప్రత్యేకంగా విచారించింది. ఈ సందర్భంగా సిట్ బృందానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంట్లో పోలీస్ వ్యవహరించిన తీరుపై వైఎస్సార్సీపీ లీగల్ సెల్ నాయకులు ఫిర్యాదు చేశారు. నర్సారావుపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారులు పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంఘటనలు స్థలాలకు వెళ్లి విచారించారు. సిట్ బృందం హింసాత్మక సంఘటనలపై ఈ రోజు రాత్రికి సిట్ కీలక అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ నివేదికను అందిస్తుంది. ఆయన నివేదికను పూర్తి స్థాయిలో పరిశీలించి డిజిపి హరీష్ కుమార్ గుప్తాకు అందజేస్తారు. సిట్ పల్నాడులో రెండురోజులుగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆదివారం నరసరావుపేట పోలీసు స్టేషన్ కొందరు అనుమానితులు, ఆరోపణలను ఎదుర్కొంటున్న వారిని విచారించింది. ఎసిబి అడిషనల్ ఎస్పీ సౌమ్యలత నేతృత్వంలో విచారణ నిర్వహిస్తున్న సందర్భంలో మంత్రి అంబటి రాంబాబు సిట్ బృందాన్ని కలిసి ఫిర్యాదు చేశారు. సత్తెనపల్లి నియోజకవర్గ పరిధిలో పోలీసుల సహకారంతో తెలుగుదేశం కార్యకర్తలు దాడులు జరిపినట్లు ఆరోపించారు. ఇదే విషయాన్ని ఆయన సిట్‌కు కలిసిన తరువాత మీడియాకు వివరించారు. ఇక సిట్ అధికారులు పల్నాడులో జరిగిన అల్లర్లకు సంబంధించి వీడియోలను అధికారులు పరిశీలించారు. సిట్ అధికారులు కారంపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘటనలపైన అక్కడి పోలీస్ స్టేషన్‌లోనే దర్యాప్తు చేశారు. దాడులు, ఘర్షణలకు సంబంధించిన కేసుల రికార్డులను పరిశీలించారు. స్థానిక సిఐ నుంచి సిట్ డీఎస్పీ రామ్మూర్తి వివరాలను సేకరించారు. ఏపీలో పలు ప్రాంతాల్లో పోలింగ్ స్టేషన్లలోకి చొరబడి, ఇవిఎంలు ధ్వంసం చేసిన ఘటనలు చోటు చేసుకున్నాయి. 8 పోలింగ్ స్టేషన్‌లో ఈ ఘటనలు చోటు చేసుకోగా ఇక్కడ ఇసి ఆదేశాల మేరకు ప్రత్యామ్నాయ ఇవిఎంలతో పోలింగ్ నిర్వహించారు.

# భారీ వర్షాలు!

>> వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆంధ్ర, నైరుతి రుతుపవనాలపై వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. దక్షిణ అండమాన్ సముద్రంలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని వివరించింది. ఇవాళ నైరుతి రుతుపవనాలు బంగాళాఖాతంలోని ఆగ్నేయ ప్రాంతాల్లో విస్తరిస్తాయి. ఇవాళ నాటికి నైరుతి రుతుపవనాలు దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలు, నికోబార్ దీవుల్లోకి ప్రవేశించే అవకాశం ఉందని మరో నాలుగు రోజుల్లో నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఆ తర్వాత రెండు రోజుల్లో బలపడి మే 24 నాటికి తుపానుగా మారే అవకాశం ఉందని. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. కోస్తా ఆంధ్ర, తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. రాయలసీమ, కోస్తా, యానాంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. సోమవారం 30,40 కి.మీ వేగంతో బలమైన గాలులు వీస్తాయి. కొన్ని చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఉత్తర కోస్తా ఆంధ్ర, యానాంలో 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. ఈ ఏడాది సకాలంలోనే రుతుపవనాలు.. ముందుగానే వర్ష సూచన. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న రైతులు, ప్రజలకు చల్లని కబురు చెప్పింది భారత వాతావరణ శాఖ. నైరుతి రుతుపవనాలు నాలుగు రోజెలు అటూ ఇటూగా మే 31 నాటికి కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని అంచనా వేసింది. ఆ తర్వాత భారతదేశ భూభాగమంతా విస్తరిస్తాయని భారత వాతావరణశాఖ విడుదల చేసిన తాజా ప్రకటనలో వెల్లడించింది. అయితే, నైరుతి రుతుపవనాలు మే 31న కేరళను తాకడం ముందస్తు కాదని, సాధారణ తేదీకి సమీపంగా ఉందని ఐఎండీ వెల్లడించింది. కాగా వ్యవసాయాధారిత భారత ఆర్థిక వ్యవస్థకు నైరుతి రుతుపవనాలు చాలా ముఖ్యమైనవి. నైరుతి రుతు పవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా నాలుగు నెలలపాటు వర్షాలు కురుస్తాయి. కాగా ఈ ఏడాది సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవనుందని గత నెలలో ఐఎండి అంచనా వేసింది. సాధారణంగా నైరుతి రుతుపవనాలు జూన్ 1న దేశంలోకి ప్రవేశిస్తాయి. కేరళను తాకి ఆ తర్వాత దేశమంతా వ్యాపిస్తాయి. రుతుపవనాలు దేశవ్యాప్తంగా విస్తరించాలంటే దాదాపుగా నెల సమయం పడుతుంది.



మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి జయంతి సందర్భంగా చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# ఆచూకీ గల్లంతు

>> కూడా లేకపోలేదు. ఇదిలా ఉంటే 2021 అధ్యక్ష ఎన్నికల్లో విజేతగా నిలిచిన ఇబ్రహీం రైసీ అతితక్కువ మెజార్టీతో ఎన్నికయ్యారు. 1988 ఇరాన్ ఇరాక్ యుద్ధంలో వేలాది మంది రాజకీయ ఖైదీలనున సామూహిక మరణశిక్షలు అమలు చేసారని రైసీపై అమెరికా ఆంక్షలు ప్రకటించింది. ఇపుడు రైసీ హయాంలో ఇరాన్ ఆయుధాల స్థాయిలో అణునిల్వలను పెంపొందించుకుంటున్నది. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు ఇరాన్ ఆయుధ సరఫరా కూడా చేస్తోంది. ఇజ్రాయిల్‌పై ఇటీవలే డ్రోన్, క్షిపణుల దాడిని కూడా నిర్వహించింది. అంతేకాకుండా గాజాస్ట్రిప్‌లో పాలస్తీనాపై యుద్ధంచేస్తున్న ఇజ్రాయిల్‌ను ఇరాన్ తీవ్రంగా వ్యతిరేకించింది.

అంతేకాకుండా ఇరాన్‌పరంగా మధ్యప్రాచ్యంలోని సాయుధగ్రూపులకు, యెమెన్‌హౌతీ రెబెల్స్, లెబనాన్‌లోని హెజ్బొల్లా సాయుధ గ్రూపులకు ఆయుధాలు సరఫరాచేస్తున్నదన్న వాదనలతో అమెరికా ఇరాన్‌పై ఆంక్షలు ప్రకటించింది.

# విద్యార్థులు అప్రమత్తం

>> తెలుగు విద్యార్థులు కూడా ఉన్నారన్నారు. ఇప్పటి వరకు భారతీయ విద్యార్థులపై ఏటువంటి అవాంఛనీయ సంఘనలు జరిగినట్లు నివేదిక లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రజలు, విద్యార్థులుకు ఏపీఎన్‌ఆర్టీఎస్ 24 గంటల హెల్ప్ లైన్ నెంబర్లు 91863 2340678, 918500027678 మరియు కిర్గిజ్ స్తాన్‌లోని భారత రాయబార కార్యాలయం హెల్ప్ లైన్ నంబర్0555710041 ను సంప్రదించాలన్నారు. ఏపీఎన్‌ఆర్టీఎస్ ఇమెయిల్స్ ద్వారా కూడా సంప్రదించగలరని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏపీఎన్‌ఆర్టీఎస్ ప్రకటనలో తెలిపారు.

# నేడు ఐదో విడత

>> మంది, లడక్‌లో ఏకైక స్థానానికి ముగ్గురు, మహారాష్ట్రలో 264 మంది, ఒడిశాలో ఐదు సీట్లకు 40 మంది ఉత్తరప్రదేశ్‌లో 14 స్థానాలకుగాను 144 మంది, పశ్చిమబెంగాల్‌లో ఏడుస్థానాలకుగాను 88మంది పోటీలో ఉన్నారు. మొత్తం 49 స్థానాలకు 1586 నామినేషన్లు దాఖలుగా పరిశీలనలో 749 ఉన్నాయి. చివరకు ప్రస్తుతం పోటీలో ఉన్న అభ్యర్థులు 695 మంది మాత్రమే మిగిలారు. మహామహులు కొందరు ఐదోదశలో పోటీలో ఉన్నారు. కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ యుపిలోని లక్నోస్థానంనుంచి పోటీలో ఉంటే ఆయనపై సమాజ్‌వాదిపార్టీ రవిదాస్ మెహరో త్రాను అభ్యర్థిగా పోటీకి దించింది. ప్రస్తుతం లక్నో సెంట్రల్ స్థానంనుంచి ఎమ్మెల్యేగా రవిదాస్ ఉన్నారు. ఇక యుపిలోని రాయ్‌బరేలి స్థానం నుంచి ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ పోటీలో ఉంటే బిజెపి అభ్యర్థిగా దినేష్ ప్రతాప్ సింగ్‌ను పోటీకి నిలిపింది. అమేథి నుంచి కేంద్ర మంత్రి స్మృతి ఇరానిని పోటీకి దించితే ఇక్కడే గాంధీ కుటుంబానికి అత్యంత విదేయుడయిన కెఎల్‌శర్మను కాంగ్రెస్ అభ్యర్థిగా నిలిపింది. ఇక బీహార్‌లోని హాజీపూర్‌స్థానంనుంచి చిరాగ్‌పాశ్వాన్ పోటీలో ఉన్నారు.

| SINGAM KUIL BLUE SUNDAY<br>DrawDate on:19/05/24 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:239 | DAY - KUIL SERIES Dr No:239 |
| 1st Prize Rs.100000/- 738823 | 1st Prize Rs.100000/- 959699 |
| 2nd Prize Rs.7000/- 37891 | 2nd Prize Rs.7000/- 48800 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10418 23257 31506 49594 58288 | 01222 07873 15453 27879 37336 |
| 74528 76654 83958 94013 98532 | 63576 84914 90035 90514 96745 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0300 0922 2396 3577 4217 4339 6181 | 0705 1008 1859 2877 5688 6718 7642 |
| 7036 7464 8781 | 7712 8412 9199 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1370 2557 3396 4022 4795 5511 5734 | 3353 3903 4314 5075 5264 5796 7241 |
| 6883 9482 9876 | 8826 9621 9854 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0079 1986 3243 4367 5662 8274 9239 | 0083 1976 3535 4867 5978 7291 8963 |
| 0150 2084 3356 4399 5723 8311 9260 | 0316 2003 3696 4885 6060 7370 8978 |
| 0164 2144 3518 4421 5796 8324 9384 | 0460 2185 3788 5024 6141 7429 9030 |
| 0191 2278 3533 4449 6132 8368 9407 | 0579 2502 4023 5163 6294 7568 9036 |
| 0427 2350 3570 4477 6489 8505 9429 | 0854 2529 4050 5208 6379 7671 9216 |
| 0477 2380 3737 4550 6503 8591 9443 | 0915 2578 4106 5216 6443 7757 9530 |
| 0542 2431 3741 4606 6844 8598 9682 | 0956 2658 4167 5237 6764 7880 9533 |
| 0792 2703 3790 4888 6860 8692 9703 | 0990 2865 4215 5275 6792 7993 9785 |
| 1472 2796 3900 4977 6993 9044 9944 | 1053 2958 4279 5290 6955 8053 9858 |
| 1613 2921 3976 5139 7217 9059 9945 | 1281 3003 4343 5535 6999 8077 9859 |
| 1616 2964 4166 5181 7248 9092 | 1312 3173 4347 5545 7000 8240 |
| 1680 3088 4299 5209 7546 9118 | 1471 3409 4383 5703 7006 8397 |
| 1744 3158 4301 5362 7700 9167 | 1795 3417 4612 5813 7014 8401 |
| 1766 3164 4342 5403 8041 9206 | 1856 3444 4677 5843 7090 8528 |
| 1824 3207 4358 5580 8163 9222 | 1939 3461 4754 5975 7268 8724 |

| ROSA DEAR SILVER SUNDAY<br>DrawDate on:19/05/24 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:239 | DAY - DEAR SERIES Dr No:239 |
| 1st Prize Rs.100000/- 486938 | 1st Prize Rs.100000/- 823702 |
| 2nd Prize Rs.7000/- 84793 | 2nd Prize Rs.7000/- 57879 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 25128 30982 39780 48738 63345 | 01770 16312 19163 21560 51738 |
| 78442 80250 86405 87674 94254 | 64340 65203 73483 78442 97969 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0028 0807 2283 3803 4088 6707 6791 | 0255 0484 1016 1649 1721 2019 2222 |
| 7625 8458 9388 | 6148 6790 8167 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0082 0473 0647 3300 3687 5573 5894 | 0353 1237 2501 4511 4917 5151 6208 |
| 7702 8793 8943 | 6677 6717 9943 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0012 0911 2487 4034 4945 6293 7856 | 0064 1319 2728 3814 6099 7094 8735 |
| 0093 0921 2559 4120 4957 6354 7990 | 0140 1407 2836 3947 6237 7212 8817 |
| 0241 0935 2754 4146 4982 6419 8028 | 0217 1409 2981 4138 6255 7419 8849 |
| 0285 0977 2829 4150 5064 6446 8383 | 0257 1425 2993 4504 6285 7452 9053 |
| 0424 1035 2951 4176 5065 6466 8686 | 0354 1445 3114 4619 6317 7521 9141 |
| 0487 1077 3415 4334 5113 6510 8805 | 0418 1447 3144 4769 6395 7639 9193 |
| 0546 1177 3436 4343 5145 6771 9055 | 0440 1471 3210 4984 6436 7650 9390 |
| 0624 1348 3458 4422 5159 6792 9488 | 0507 1598 3228 5014 6452 7722 9585 |
| 0631 1562 3468 4434 5334 6904 9661 | 0552 1978 3245 5247 6501 8036 9672 |
| 0646 1600 3496 4456 5376 6970 9716 | 0657 2058 3396 5362 6528 8069 9904 |
| 0684 2066 3556 4581 5378 6972 | 0968 2438 3535 5489 6565 8143 |
| 0760 2278 3601 4630 5472 7189 | 0999 2496 3685 5610 6631 8414 |
| 0814 2373 3857 4790 5892 7380 | 1212 2534 3695 5643 6638 8515 |
| 0902 2407 3873 4867 6061 7501 | 1217 2550 3743 5675 6676 8579 |
| 0908 2414 3986 4903 6081 7749 | 1287 2684 3759 5941 6774 8620 |

| THANGAM VAIRAM EFFORT SUNDAY<br>DrawDate on:19/05/24 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:239 | DAY - VAIRAM SERIES Dr No:98 |
| 1st Prize Rs.100000/- 248211 | 1st Prize Rs.50000/- 351320 |
| 2nd Prize Rs.7000/- 81716 | 2nd Prize Rs.7000/- 78654 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14064 19144 27403 33438 44488 | 12915 16769 20777 21860 34423 |
| 47697 72531 90130 94566 99040 | 61512 70626 73483 80386 82826 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2913 3588 4356 5166 6305 6681 7617 | 0430 3697 5142 5147 5626 5809 6017 |
| 7948 9624 9895 | 6677 7438 9067 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0399 1158 3309 3836 5951 6998 7525 | 0835 1319 3275 3681 5469 5632 7101 |
| 9085 9601 9987 | 9461 9507 9964 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0092 2151 3403 4940 6339 8001 9184 | 0225 1275 3000 4109 5645 7269 8671 |
| 0149 2242 3516 5035 6542 8165 9241 | 0259 1292 3029 4353 5659 7380 8690 |
| 0615 2245 3724 5284 6693 8309 9358 | 0599 1307 3043 4618 5706 7450 8849 |
| 0737 2319 3763 5361 6868 8430 9371 | 0606 1367 3094 4641 5714 7515 8977 |
| 0983 2513 3807 5452 7019 8661 9430 | 0687 1802 3218 4647 6040 7572 9014 |
| 1015 2593 3818 5471 7106 8768 9658 | 0750 1904 3276 4695 6045 7785 9061 |
| 1116 2658 3825 5503 7127 8880 9659 | 0808 1925 3286 4707 6240 7920 9287 |
| 1247 2703 3945 5633 7202 8968 9788 | 0843 2074 3361 4883 6313 7970 9660 |
| 1335 2772 4052 5885 7337 8977 9956 | 0846 2191 3429 4956 6337 8208 9828 |
| 1406 2897 4083 5924 7362 8978 9992 | 0854 2204 3496 5229 6444 8240 9898 |
| 1486 3025 4155 6021 7409 8979 | 0965 2238 3846 5320 6455 8347 |
| 1573 3071 4321 6077 7520 9030 | 1001 2459 3879 5336 6520 8474 |
| 1865 3154 4332 6162 7798 9031 | 1026 2523 3983 5370 6721 8578 |
| 1873 3180 4348 6163 7890 9120 | 1192 2578 3987 5389 7202 8641 |
| 1998 3367 4581 6188 7983 9183 | 1248 2744 3988 5616 7246 8649 |

| NALLANERAM MANI EFFORT SUNDAY<br>DrawDate on:19/05/24 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:239 | DAY - MANI SERIES Dr No:98 |
| 1st Prize Rs.50000/- 768177 | 1st Prize Rs.50000/- 173688 |
| 2nd Prize Rs.7000/- 71914 | 2nd Prize Rs.7000/- 39382 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08495 18642 22433 23372 27162 | 02186 05685 09678 24440 33433 |
| 31927 37386 63768 90099 96405 | 54278 81372 85332 88502 94474 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0568 1599 3328 4864 5807 6504 7406 | 0239 0631 0643 2900 4241 4661 5693 |
| 7818 9035 9816 | 6328 7246 8763 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1019 2439 6305 6441 6711 7880 8347 | 0953 1628 3345 5206 5527 5621 7164 |
| 9556 9567 9878 | 7738 8139 8330 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0433 2121 3367 4872 6350 7327 9177 | 0133 1495 2669 4401 5460 7180 9136 |
| 0751 2195 3606 4941 6447 7350 9223 | 0342 1541 2929 4446 5549 7289 9174 |
| 0841 2345 3622 4963 6480 7485 9370 | 0395 1623 3105 4479 5566 7328 9243 |
| 0978 2566 3858 5000 6525 7646 9383 | 0401 1928 3212 4506 5665 7705 9278 |
| 0979 2671 3928 5013 6593 7725 9401 | 0432 1970 3282 4716 5832 7713 9492 |
| 0983 2710 4158 5018 6615 7800 9510 | 0456 2000 3421 4740 6446 7903 9555 |
| 1038 2712 4195 5019 6626 7998 9801 | 0744 2022 3497 4753 6460 7962 9664 |
| 1080 2820 4202 5235 6630 8078 9903 | 0807 2025 3501 4864 6473 8067 9810 |
| 1299 2953 4301 5311 6685 8329 9935 | 0944 2056 3769 4871 6484 8123 9823 |
| 1545 2979 4332 5486 6800 8513 9961 | 1115 2302 3888 5044 6494 8161 9904 |
| 1562 3004 4341 5673 6926 8621 | 1133 2348 3977 5217 6530 8194 |
| 1637 3117 4376 5712 6991 8825 | 1145 2359 4152 5242 6544 8621 |
| 1909 3227 4528 5831 7184 8937 | 1351 2435 4179 5283 6801 8799 |
| 1968 3234 4568 5919 7190 9086 | 1355 2444 4195 5378 7052 8859 |
| 2021 3355 4754 6162 7244 9142 | 1363 2619 4308 5423 7116 8975 |

| KUMARAN VISHNU THUNDER SUNDAY<br>DrawDate on:19/05/24 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:239 | DAY - VISHNU SERIES Dr No:239 |
| 1st Prize Rs.50000/- 477360 | 1st Prize Rs.50000/- 548594 |
| 2nd Prize Rs.7000/- 55341 | 2nd Prize Rs.7000/- 83919 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11305 14374 15589 19170 41817 | 09252 18882 31695 40640 42288 |
| 49321 65587 74454 89313 95493 | 51759 52865 63644 76645 90034 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0485 1024 2635 2666 2782 4396 5824 | 0737 0941 2145 2476 4366 4755 6753 |
| 7591 8975 9516 | 7129 8252 8400 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0726 1458 3239 4077 4122 4166 6076 | 0746 1086 2081 4162 4189 4582 4655 |
| 6105 7580 7626 | 7513 7557 9001 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0108 1789 3352 4923 6279 7286 8970 | 0033 1582 3123 4458 6042 7359 8304 |
| 0170 2067 3433 5032 6286 7323 9391 | 0044 1608 3166 4576 6229 7403 8408 |
| 0260 2114 3509 5111 6394 7368 9487 | 0200 1734 3207 4647 6293 7462 8523 |
| 0275 2126 3552 5288 6409 7744 9588 | 0257 1756 3272 4678 6319 7631 8636 |
| 0353 2263 3585 5321 6507 7791 9631 | 0273 2134 3347 4758 6377 7722 8883 |
| 0463 2347 3792 5454 6509 7897 9780 | 0474 2202 3403 4813 6539 7729 9161 |
| 0686 2703 3829 5494 6860 7931 9792 | 0516 2282 3489 4891 6628 7734 9162 |
| 0688 2838 3927 5517 6866 8107 9823 | 0628 2548 3491 5150 6656 7743 9850 |
| 0931 2940 4014 5657 6909 8116 9837 | 0854 2637 3692 5154 6677 7810 9852 |
| 0994 2963 4034 5659 6940 8223 9944 | 0907 2689 3695 5188 6680 7819 9974 |
| 1061 3197 4134 5852 6941 8519 | 1114 2751 4020 5253 6821 7858 |
| 1251 3214 4433 5859 7032 8678 | 1250 2817 4182 5366 6831 7913 |
| 1548 3344 4694 6035 7122 8716 | 1290 2819 4255 5401 6888 8048 |
| 1685 3347 4811 6096 7206 8724 | 1394 2872 4282 5493 7001 8154 |
| 1702 3351 4870 6153 7236 8872 | 1488 3063 4388 5809 7173 8203 |

| SWARNALAXMI LION RUBY SUNDAY<br>DrawDate on:19/05/24 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:239 | DAY - LION SERIES Dr No:98 |
| 1st Prize Rs.50000/- 728825 | 1st Prize Rs.50000/- 449203 |
| 2nd Prize Rs.7000/- 41134 | 2nd Prize Rs.7000/- 51323 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17698 17918 28445 39310 41599 | 16428 27523 27984 38213 38847 |
| 63287 74484 74670 96199 96777 | 49913 51926 62900 73342 84196 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0438 3036 3243 3263 3285 5787 6149 | 0739 0969 1657 2498 3606 3954 4532 |
| 6335 8043 9230 | 5217 7990 8653 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0052 2210 3572 3721 5412 6986 7785 | 2960 3102 6059 6102 6625 7110 8441 |
| 8514 8718 8940 | 8625 8905 8952 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0122 1602 2708 3898 6028 7966 9474 | 0008 1895 3094 4172 5646 7614 8949 |
| 0233 1617 3302 4013 6087 8038 9590 | 0119 2037 3108 4179 5804 7617 8997 |
| 0289 1641 3315 4020 6104 8206 9714 | 0142 2072 3165 4313 5918 7947 9246 |
| 0564 1642 3316 4093 6164 8233 9724 | 0315 2106 3300 4371 5985 7965 9285 |
| 0634 2044 3493 4211 6294 8238 9815 | 0503 2130 3419 4394 6097 7966 9387 |
| 0651 2234 3499 4213 6432 8250 9828 | 0550 2151 3444 4640 6292 8002 9484 |
| 0711 2263 3501 4293 6575 8391 9884 | 0692 2219 3496 4655 6322 8048 9532 |
| 1010 2269 3640 4397 6645 8497 9886 | 0961 2462 3552 4707 6791 8083 9662 |
| 1035 2322 3673 4582 6866 8590 9893 | 1028 2553 3624 4762 6917 8148 9826 |
| 1171 2376 3711 4639 7000 8657 9994 | 1036 2572 3776 4808 6952 8191 9914 |
| 1388 2387 3727 5173 7183 8690 | 1056 2634 3805 5354 7143 8426 |
| 1419 2420 3807 5202 7443 8698 | 1060 2745 3970 5389 7316 8439 |
| 1465 2446 3833 5256 7661 9017 | 1166 2770 3993 5524 7340 8485 |
| 1516 2472 3834 5385 7842 9334 | 1178 2977 4123 5614 7387 8583 |
| 1587 2505 3879 5852 7919 9335 | 1228 3054 4171 5627 7430 8880 |

# పోలీసులకు ఆహార కొరత!

>> మురళీకృష్ణపై ఎన్నికల అధికారులు సస్పెన్షన్‌వేటు వేయడంతో ఆ స్థానాల్లో ఇన్‌చార్జ్‌లుగా ఇంత వరకు ఎవరిని నియమించలేదు. అధికారులు ఇరువురు సస్పెన్షన్ కాక మునుపు పట్టణ పోలీసుస్టేషన్‌లో వంట మనుషులు ఏర్పాటు చేసి సరైన సమయానికి ఆహారం అందించేవారు. ప్రస్తుతం వారు సస్పెండ్ కావడంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన అధికారులకు సిబ్బందికి ఆహారం ఇవ్వడంలో అధికారులు విఫలం అవుతున్నారు. తాడిపత్రి చుట్టుపక్కల ప్రాంతాలలో కొత్తవారు పట్టణంలోకి రాకుండా పోలీసులు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి బందోబస్తు ఏర్పాటు చేశారు. వారికి నీరు ఆహారం లేక పడుతున్న బాధలు వర్ణనాతీతం. మరొకవైపు అల్లర్లకు సంబంధించిన కేసులలో వైఎస్ఆర్‌సిపి, టిడిపి నాయకులు తమను అరెస్టు చేస్తారని ఉద్దేశ్యంతో తాడిపత్రి వదిలి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కొంత మంది పోలీసు సిబ్బంది తమకు భోజనం పెట్టాలని ప్రజలను అడగడం చూపర్లను కలచివేస్తోంది. తాడిపత్రి ప్రాంతంలో శాంతి భద్రతలు అదుపు కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పోలీసు అధికారులు సిబ్బంది పడుతున్న అవస్థలను చూసి కొంతమంది ఆహారం అందిస్తున్నారు. తాడిపత్రిలో శాంతిబద్రతలు ఎప్పుడూ అదుపులోకి వస్తాయో తాము ఎప్పుడూ తమ ప్రాంతాలకు వెళ్తామా అని పోలీసు అధికారులు సిబ్బంది ఎదురుచూస్తున్నారు. ఆహారం కోసం ఇబ్బందులు పడుతున్నామని ఉన్నతాధికారులకు తెలిస్తే తమపై వేటు వేస్తారేమోనని కొంత మంది పోలీస్ సిబ్బంది తమ పేర్లు కానీ ఫోటులు కానీ చెప్పవద్దంటూ మీడియా ముందు వాపోయారు. ఉన్నతాధికారులు ఈ విషయంపై సీరియస్‌గా దృష్టి సారించి సిబ్బందికి ఆహార కొరత సౌకర్యాలు కల్పించాలని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

# లెక్కించండి

>>మించకూడదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అలా తయారు చేసిన జాబితాలను 25 నుంచి 27వ తేదీ వరకు రైతు భరోసా కేంద్రాల్లో సామాజిక తనిఖీకి ఉంచాలని, తుది జాబితాలను 31లోగా కలెక్టర్ల ద్వారా పంపాలని ఆదేశించారు.

## వారం - వర్జ్యం

తేది : 20-05-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
ద్వాదశి మ.3.59
చిత్త పూర్తి
వర్జ్యం మ.12.05-1.51,
దు.మ.12.38-1.30
2) మ.3.14-4.06
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం :** కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఊహించని ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తి కరంగా వుంటుంది. సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కార మవుతాయి.

**కర్కాటకం :** ఉద్యోగులకు స్థాన చలనం వుంటుంది. బంధుమిత్రుల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**సింహం :** స్థిరాస్థి వివాదాలు తీరి లబ్ది పొందుతారు. బంధువుల ద్వారా శుభవార్తలు వింటారు.

**కన్య :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**తుల :** తొందరపాటు నిర్ణయాలు వద్దు. వ్యాపార లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**వృశ్చికం:** నూతన ఉద్యోగావకాశాలు కలిసి వస్తాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు.

**ధనుస్సు:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వాహన సౌఖ్యం పొందుతారు.

**మకరం :** సన్నిహితులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కుంభం :** ఆరోగ్యం వాహనాల విషయంలో మెలకువ అవసరం. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది.

**మీనం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

- శ్రీమతి ములుగు శివశక్తి, కోఠి, హైదరాబాద్

# బస్సులో అగ్ని ప్రమాదం

## ప్రయాణికులు సురక్షితం

**రేణిగుంట, మే 19 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా రేణిగుంట మండలం వెదళ్ల చెరువు వద్ద ఆదివారం వేకువ జామున జాతీయ రహదారిపై మార్నింగ్ స్టార్ ప్రైవేటు టూరిస్టు ఎసి స్లీపర్ కోచ్ బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. డ్రైవర్ అప్రమత్తత వల్ల పెను ప్రమాదం తప్పింది. బస్సులోని 12 మంది ప్రయాణికులు సురక్షితంగా బయట పడ్డారు. బెంగళూరు నుంచి అనకాపల్లికి ప్రైవేటు ట్రావెల్స్ బస్సు వెళుతుండగా బస్సు తిరుపతిదాటి రేణిగుంట మండలం వెదళ్ళచెరువు వద్ద వెనుక చక్రాలు బ్రేక్ డ్రమ్ములు పట్టేయడంతో ప్రమాదానికి గురైంది. విషయం గుర్తించిన డ్రైవర్ బస్సును ఆపి ప్రయాణికులను దింపివేశాడు. వెనుక చక్రం వద్ద వస్తున్న మంటలు ఆర్పే ప్రయత్నంలో బస్సు పూర్తిగా మంటలో చిక్కుకుని ఆహుతైంది. ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. అప్పటికే బస్సు పూర్తిగా కాలిపోయింది. ప్రాణం నష్టం జరగకపోయినా ప్రయాణికుల విలువైన వస్తువులు మంటల్లో కాలిబూడిదయ్యాయి. రేణిగుంట అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జగన్ రెండోసారి సిఎం ఖాయం

>> వచ్చారన్నారు. సిఎం జగన్ ఈ ఎన్నికల్లో ఒక్కటే విజ్ఞప్తి చేసారు. తనపై విశ్వసనీయత ఉంటే, మీకు మంచి చేసానని అనుకుంటేనే ఓటు వేయమని అడిగారన్నారు. తనకు ప్రజలే ప్రచారకర్తలను, లబ్దిదారులే స్టార్ క్యాంపెనయిర్‌లని స్పష్టం చేసారన్నారు. అందుకే జనం తమ ప్రియతమ నాయకుడిని గెలిపించుకోవడానికి పోలింగ్ బూత్‌లకు తరలివచ్చారని తెలిపారు. టిడిపి ఓటమి భయంతో సంది ప్రేలాపనలు చేస్తుందన్నారు. తమ ఎన్నికల ప్రణాళికను జనం విశ్వసించారన్నారు. నవరత్నాలు ప్లస్‌కు మంచి ఆదరణ ఉందన్నారు. చంద్రబాబు ఎన్నికల ప్రణాళిక ప్రజలన చేరలేదన్నారు. గెలుపుపై నమ్మకం లేనందునే రాష్ట్రంలో ఎన్డీఏ పక్షాలు నోరు మెదపటం లేదన్నారు.

మొదటి నుంచి ఎన్ని సీట్లయితే నిర్దేశిత లక్ష్యంగా పెట్టుకున్నామో ఆ దిశలో విజయాలు సాధిస్తామన్నారు. మహిళలు, వృద్ధులు అధికంగా పాల్గొన్న ఈ ఎన్నికల పోలింగ్‌లో తమ పార్టీ విజయం ఖాయమన్నారు. ఎన్నికలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రభుత్వం ఎంతో శ్రద్ధపెట్టిందన్నారు. అనేక చోట్లు టిడిపి కార్యకర్తలు తమ పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డారన్నారు. ప్రజలు ఓటింగ్‌పై ముందుగానే నిర్ణయించుకున్నారన్నారు. దాదాపు మంగళవారం వేకువ జాము వరకు క్యూలైన్లల్లో నిలబడి ఓట్లు వేసారన్నారు. జగన్ వదులుకునే దిశలో ప్రజలు లేరన్నారు. అందుకే కసితో ఓట్లు వేసారన్నారు. మేము ప్రజలను నమ్ముకున్నాం, గెలుస్తున్నామన్నారు. గతంలో ఈ ట్రెండ్ ఎప్పుడు లేదని తెలిపారు.

ప్రజలు అసెంబ్లీ, పార్లమెంటు స్థానాల విషయంలో ఒకే రీతిలో స్పందించారన్నారు. సిఎం జగన్ విదేశీ పర్యటన అప్పటికప్పుడు తీసుకున్న నిర్ణయం కాదన్నారు. న్యాయస్థానం అనుమతి లభించిన తరువాతనే ఆయన లండన్ వెళ్లారన్నారు. ఆయన విదేశాలకు వెళ్లే సందర్భంలో విజయవాడ విమానాశ్రయంలో అనుమానస్పద పరిస్థితుల్లో పోలీసులు అదుపులోకి తీసుకున్న వ్యక్తి వివరాలు వారే వెల్లడిస్తారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తమ పార్టీకి ప్రజలు ఒకే విధమైన ఆదరణను చూపించారన్నారు.

# ఫలితాలు వచ్చాక ముఖాలు దాచుకోవాల్సిందే..

## నారా లోకేష్ ట్వీట్లతో పప్పు అయ్యాడు

### రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**తిరుపతి రూరల్, మే 19 ప్రభాతవార్త:** జూన్ 4న ఎన్నికల ఫలితాలు వచ్చాక మీ ముఖాలను ఎక్కడ దాచుకోవాలో చూసుకోండని నారా లోకేష్, దేవినేని ఉమాను ఉద్దేశించి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నారా లోకేష్, దేవినేని ఉమా తమపై కుట్ర పూరిత ఆరోపణలకు పాల్పడుతున్నట్లు దుయ్యబట్టారు. తాము విదేశాలకు పారిపోతున్నట్లు ట్వీట్లు చేయడం ద్వారా పప్పు లోకేష్ అయ్యాడంటూ ఎద్దేవా చేశారు. 2013 నుండి మాకు ఆఫ్రికాలో వ్యాపారాలు వున్నాయన్నారు. స్వర్ణమెటల్స్‌కు 100 వాహనాలు అవసరం కావడంతో మొదటి విడత 20 వాహనాలు పంపినట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించడంతోనే మహిళల ఓటు శాతం పెరిగిందన్నారు. ఇదే విషయాన్ని ఐ ప్యాక్ టీమ్ వెల్లడించినట్లు గుర్తు చేశారు. ఇరిగేషన్ మంత్రిగా పనిచేసి కనీసం ఎంఎల్ఏ టిక్కెట్ తెచ్చుకోలేకపోయావంటూ దేవినేని ఉమాను ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఒత్తిడి వల్లనే రాష్ట్రంలో ఘర్షణలు చోటుచేసుకుంటున్నట్లు ఆరోపించారు. వైసిపి గత మెజార్టీని మించి ఘనవిజయం సాధించబోతున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. తాము వ్యాపారాలు చేస్తూ రాజకీయాల్లోకి వచ్చామన్నారు. విద్యార్ధి దశ నుండే చంద్రబాబుకు పోటీగా వున్నట్లు తెలిపారు.

# అనవసర అజ్ఞాతం ఇంకెన్నాళ్లు?

## సొంతింటికి వెళ్లలేని నాయకులు, కార్యకర్తలు

### సిట్ ఏర్పాటుతో సమగ్ర దర్యాప్తు

**తాడిపత్రి, మే 19, ప్రభాతవార్త:** పోలింగ్ ముగిసిన అనంతరం తాడిపత్రిలో చెలరేగిన అల్లర్లతో సంబంధం లేని కుటుంబాలు కూడా భయం భయంగా కాలం వెల్లదీస్తున్నాయి. కళాశాల మైదానానికి అల్లరిమూకలు చేరుకోవడానికి తగినంత సమయమున్నప్పటికీ దాడులు అడ్డుకోవడంలో పోలీసుశాఖ అభాసుపాలైంది. ఆలస్యంగా అప్రమత్తమైనప్పటికీ బాధితులనే లక్ష్యంగా చేసుకొని ప్రత్యేక పోలీసుల సాయంతో దాడులు చేయడం ఆశాఖ ప్రతిష్టను మరింత దిగజార్చింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**:సొంతింటికి వెళ్లలేని నాయకులు, కార్యకర్తలు..!**
తాడిపత్రిలో చోటుచేసుకున్న అల్లర్లను నియంత్రించడంలో విఫలమైన పోలీసులు కేసులు నమోదు చేసి అమాయకులను కూడా ఇబ్బందులకు గురిచేస్తుండటంతో ప్రధాన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తమ కుటుంబాలకు దూరంగా గడపాల్సి వస్తోంది. ఆ రోజు జరిగిన అల్లర్లలో పాల్గొన్న వారిని లక్ష్యంగా చేసుకొని పోలీసులు అరెస్టుల వేట సాగిస్తే ఎలాంటి ఇబ్బంది లేదు కాని అల్లర్లలో పాల్గొనని రాజకీయ పార్టీలకు చెందిన మండల, గ్రామ



అల్లరిమూకల ఆగడానికి వేదికగా మారిన కళాశాల మైదానం

స్థాయి నాయకులను, సీనియర్ కార్యకర్తలను, అనుచరులను అరెస్టు చేస్తున్నారనే భయంతో వారు సొంతిళ్లకు కూడా వెళ్లలేని దుస్థితి ఏర్పడింది. అల్లర్లతో సంబంధం లేని యాడికి మండల నాయకులిద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడంతో నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తల్లో ఆందోళన మొదలైంది. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా నాయకులు, కార్యకర్తలు లేని పల్లెలే కనిపిస్తున్నాయి. గోవా, షిర్డీ, హైదరాబాద్, శ్రీశైలం వంటి సుదూర ప్రాంతాల్లోనూ గ్రామాలకు సమీపంలోని గుట్టల్లో, పుట్టల్లో, తోటల్లోనూ తలదాచుకుంటూబిక్కుబిక్కుమని కాలం వెళ్లదీస్తున్నారు.

**పోలీసు అధికారుల తీరుపై వెల్లువెత్తిన విమర్శలు**
ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడంలో విఫలమైన అధికారులను సస్పెండ్ చేసిన ఎన్నికల సంఘం సమగ్ర దర్యాప్తుకు ఆదేశించింది. తాడిపత్రి ఘటనకు సంబంధించి ఇప్పటికే ఎస్పీ అమిత్ బర్దర్, డీఎస్పీ గంగయ్య, సీఐ మురళీ కృష్ణలను సస్పెండ్ చేసిన విషయం విదితేమ. సిట్ దర్యాప్తుతో ఇం కా ఎవరిపైనైనా వేటు పడనుందా అని అధికారుల్లో కలవరం మొదలైంది. ఏఎస్పీ రామకృష్ణ ఏకపక్షంగా జేసీ ప్రభాకర్‌రెడ్డికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, అల్లర్ల అనంతరం పోలీసులు తన ఇంటిలోకి ప్రవేశించి నానా భీభత్సం సృష్టించారని ఆరోపిస్తూ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో సిట్ దీన్ని పరిగణలోకి తీసుకుంటుందా అనే మీమాంస వ్యక్తమవుతోంది. రాజంపేట నుంచి వచ్చి జేసీ ఇంటిలో పనిమనిషి కిరణ్‌ను గాయపరచినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న డీఎస్పీ చైతన్యపై కూడా చర్యలుంటాయా అనే చర్చసాగుతోంది. ఎమ్మెల్యే ఇంటిలో పోలీసుల దుశ్చర్యలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో వీటన్నింటికీ కారణమైన ఏఎస్పీపై చర్యలు తీసుకునేంతవరకు న్యాయ పోరాటం చేస్తామని కేతిరెడ్డి పెద్దారెడ్డితో పాటు కుటుంబసభ్యులు, ఆపార్టీలీగల్‌సెల్ అంటున్నారు.

**రాగితోటపాలెమే రచ్చకు కారణం:** తాడిపత్రి పట్టణంలోని రాగితోటపాలెంలో వైకాపా ఏజెంటుగా కూర్చున్న సంజీవ అనే వ్యక్తి తోపుడు బండిని, ఇంటి తలుపులను స్థానిక తెదేపా నాయకుల అనుచరులు ధ్వంసం చేయడంతో రచ్చకు దారితీసింది. తనకు జరిగిన అన్యాయాన్ని ఎమ్మెల్యేకు తెలపడం, దీంతో పరామర్శించడానికి వచ్చిన ఎమ్మెల్యే పెద్దారెడ్డి స్థానిక తెదేపా నాయకుడు సూర్యమునిని మందలిస్తుండగానే ఇరు పార్టీల అనుచరులు రాళ్లు రువ్వుకోవడంతో గొడవ మొదలైంది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి, తెదేపా నాయకులు కాకర్ల రంగనాథ్, జగదీశ్వరరెడ్డి తదితరులు తమ అనుచరులతో సూర్యమునికి మద్దతుగా ఎమ్మెల్యే ఇంటిపైకి దాడికి తెగబడ్డారు. దీంతో పరిస్థితి రణరంగంగా మారింది. రెండు గంటలకు పైగా రాళ్లదాడులు, బాణాసంచాపేలుళ్లతో కళాశాల మైదానం బాహుబలిలో యుద్ధరంగంలా తయారైనా పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించినట్లైంది. ఎస్పీ సైతం అటు ఇటు తిరగడమినహా ఏమీ చేయలేని నిస్సహాయతలో పడిపోయాడు. ఈఘటనలో స్థానిక అల్లరి మూకలతోపాటు తెలంగాణాకు చెందిన మూకలుకూడా పాలుపంచుకున్నట్లు వాదనలు వినిపిస్తున్నాయి. వీటన్నింటిపై సిట్ సమగ్ర దర్యాప్తు జరిపి తగిన నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.

# పెళ్లి కొడుకుగా ముస్తాబై కోనకు వెళ్లిన పెనుశిల లక్ష్మీనృసింహుడు

## గొల్లబోయిన స్వామికి తొలిదర్శనమిచ్చిన శ్రీవారు

### ఇంటి అల్లుడికి నైవేద్యాలు సమర్పించిన గిరిజనులు

**పెంచలకోన(రాపూరు),మే19ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారు బ్రహ్మోత్సవాలకు పెళ్లికొడుకుగా ముస్తాబై ఉభయ దేవేరులతో కలసి పెంచలకోన క్షేత్రానికి ఆది వారం గోనుపల్లి నుండి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్బంగా గోనుపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామంలోనుండి బ్రహ్మోత్సవాలకు పల్లకిలో బోయిల మోతల మధ్య కాలినడకను కోనకు బయలుదేరుతున్న స్వామి వారికి గ్రామస్తులు పెద్ద ఎత్తున వారి నివాసాల ముందు పందిళ్లు ఏర్పాటు చేసి స్వాగతం పలికి స్వామి వారికి మొక్కులు చెల్లించారు. స్వామివారు గిరిజన కాలనీ వద్దకు రాగానే గిరిజనులు ఇంటి అల్లుడైన పెంచలస్వామికి





గిరిజన సాంప్రదాయం ప్రకారం పుట్టతేనే, ఇంజేటి గడ్డ, ఇతర దుంపలు, ఆరినార మొలతాడు వంటి వాటిని నైవేద్యంగా సమర్పించారు. గోనుపల్లిలోని ఆలయం నుండి బయలు దేరిన స్వామి వారు గ్రామ శివార్లలో వున్న గోల్లబోయిన స్వామి వారి ఆలయం వద్దకు చేరుకోని గోల్లబోయిన స్వామికి తోలిదర్శనమిచ్చారు. ఈ సందర్బంగా గోల్లబోయిన స్వామి ఆలయంలో అర్చక స్వాములు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి సుమారు 5 కిలోమీటర్ల దూరం వరకు బోయిలు స్వామి వారిని పల్లకిలో మోస్తూ నమో పెంచలనారసింహ అంటూ పెంచలస్వామి నామ స్మరణ చేస్తూ పెంచలకోనకు తీసుకువెల్లారు. కోన ముఖ ధ్వారం వద్దకు రాగానే అర్చక స్వాములు స్వామి వారికి ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. మద్యాహ్నం 12 గంటలకు స్వామి వారి ఉత్సవ మూర్తులకు పాలు, పండ్లు, తేనే, పెరుగు, నెయ్యి, పంచదార, పలు రకాలైన పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం(అభిషేకం), నిర్వహించారు. ఈ సందర్బంగా స్వామి వారికి పూల అలంకరణ, పట్లు వస్త్రాలను ఆలయ మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, అనిత దంపతులతో పాటు జిల్లా సెంట్రల్ బ్యాంక్ మాజీ ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, సంపూర్ణమ్మ, తానంచర్ల గ్రామానికి చెందిన డాక్టర్ చెన్ను క్రిష్ణ కిశోర్ రెడ్డి, శిల్పా చైతన్య, చెన్ను అశోక్ రెడ్డి, మాళవిక, రాపూరు సోసైటీ మాజీ అధ్యక్షుడు చెన్ను బాస్కర రెడ్డి, వెంకటరత్నమ్మ దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమీషనర్ జె.విజయ సాగర్ బాబు, ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, ఆలయ సిబ్బంది, రాపూరు సిఐ యం.సుబ్రమణ్యాం, ఎస్ఐ మాల్యాద్రీలు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గోన్నారు.

# భక్తులతో కిటకిటలాడుతున్న శ్రీకాళహస్తీశ్వరాలయం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ

**శ్రీకాళహస్తి,మే 19 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం మూడు రోజుల నుంచి భక్తులతో కిట కిట లాడుతుంది. వేసవి సెలవులు ప్రకటించిన తరువాత ఆలయానికి భక్తులు సునామిలా తరలి రావటం ఈ వారమే. ఈ నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి సునామిలా వచ్చిన భక్తులతో పట్టణం కిట కిట లాడింది. సోమవారం ఉదయం స్వామి అమ్మవార్ల అభిషేకాలకు 90 మంది హాజరయ్యారు. సాధారణంగా ఇక్కడి ఆలయంలో అభిషేకాలకు పది మందిని మాత్రమే అనుమతించాలి. భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా వచ్చిన భక్తులను సంతృప్తి పరచుటకు పాలకులు అధికారులు చొరవ చూపుతున్నారు. ఈ నేపథ్యంలో వచ్చిన భక్తులకు స్వామి అమ్మవార్ల అభిషేక దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలు 5 వేలు దాటాయంటే ఇక రద్దీ అర్థమౌతుంది.

**చైర్మెన్,ఇఓ వ్యక్తిగత పర్యవేక్షణ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీని ముందుగానే గుర్తించిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయ ఇఓ ఎస్ వి నాగేశ్వరరావు సమీక్షించుకున్నారు. విమర్శలు, ఆరోపణలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం పొద్దుపొడవక ముందే ఇద్దరు క్యూలైన్ల వద్ద దర్శనం ఇచ్చారు. క్యూలైన్లలోభక్తులు ఇబ్బంది పడకుండా కంచుగడప వద్ద నిల్చొని క్రమబద్ధీకరించారు. ముఖ్యంగా ఆయన కంచుగడప వద్ద నిల్చొని 'దళారుల ఆట కట్టించారని' చెప్పవచ్చు. ఇఓ అక్కడ నిలబడటంతో సెక్యూరిటి, హోంగార్డులు ధైర్యంగా దళారులను ప్రవేశంచకుండా విధులు నిర్వహించారు.

**వేసవి సెలవులతో పెరిగిన రద్దీ:** రాష్ట్రంలో వేసవి సెలవులు రావటం, పరీక్షా ఫలితాలు వెలువడటం, కర్నాటకలో ఎన్నికల సందడి, తమిళనాడు నుంచి వరుస సెలవులతో శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ భారత దేశం నుంచే కాకుండా ఉత్తర భారత దేశం నుంచి కూడా భక్తులు సునామిలా వచ్చారు. అయితే క్యూలైన్లలోకి వచ్చిన వారు నిరాశ పడకుండా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పసి బిడ్డలకు పాలు, వృద్దులు, మధ్యవయస్కులకు మజ్జిగ అందించారు. అంతేకాక వృద్దులు, గర్బిణీ మహిళలకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేసి ఆ క్యూలైన్ నుంచి అనుమతించారు. శీఘ్ర దర్శనం జరిపించి ప్రశంసలందుకున్నారు. అలాగే ఆలయ సిబ్బంది సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్‌ఇన్సె పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం నాయుడు, ఎస్‌పిఎస్ సిబ్బంది, సెక్యూటిరి సిబ్బంది సహకరించారు.

# లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

## ఇద్దరు ప్రయాణికులు మృతి ,పలువురికి గాయాలు

**బుచ్చి (నెల్లూరు)మే 19 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డి పాళెం మండలంలోని దామరమడుగు సమీపంలో పెట్రోల్ బంకు ఎదురుగా ఆగివున్న లారీని కనిగిరి డిపో ఆర్టీసి బస్సు ఢీకొంది. ఈ సంఘటనలో ఇద్దరు మృతి చెందగా పలువురుకి గాయాలు అయ్యాయి. కనిగిరి నుండి చెన్నై వెళుతున్న ఆర్టీసి బస్సు పంచిరై ఆగివున్న లారీని వెనుకవైపు నుండి ఢీకొంది. ఈదుర్ఘటనలో మరియమ్మ (46), గన్నవరం ప్రకాశం జిల్లా, అలాగే మేవరపు డేవిడ్ (50) కంకణం పాడు గ్రామం వెలిగొండ్ల మండలం ప్రకాశం జిల్లా వారుగా పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. సమాచారం అందినవెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనలో మరో పది మందికి గాయాలు అయినట్లు తెలిపారు. పోలీసులు వెంటనే క్రైన్ తెపించి లారీని ఢీకొన్న బస్సును విడదీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సంఘటన జరిగిన ప్రాంతంలో గతంలో కూడా అనేక యాక్సిడెంటెంట్లు జరిగాయి. ఇకనైనా అధికారులు స్పందించి ఆప్రాంతంలో బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది.



# అనుమానాస్పద స్థితిలో మూడు మృతదేహాలు లభ్యం

**కర్నూలు రూరల్,మే 19,ప్రభాతవార్త:** కర్నూలు మండలంలోని గార్గేయపురం సమీపాన ఉన్న నగరవనం వెళ్ళే దారిలో గార్గేయపురం చెరువులో ఇద్దరి మహిళ మృతదేహాలు ఆదివారం ఉదయం పదిగంటల సమయంలో నీటిలో బోర్ల పడి తేలుతూ కనిపించాయి. ఈ ప్రదేశానికి మరి కొంత దూరంలో దర్గదగ్గర నిర్మాణంలో ఉన్న షాదిఖానా పరిసర ప్రాంతంలో మరో మహిళా మృతదేహం కనిపించింధి. స్థానికుల గ్రామ రెవెన్యూ సహాయకుల సమాచారం అందుకున్న తాలుకా అర్బన్ పోలీసు స్టేషన్ సి.ఐ.కిరణ్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పరిసరాలను పరిశీలించారు. వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. కర్నూలు డి.ఐ.జి.విజయరామరావు, ఎస్పీ కృష్ణకాంత్ సంఘటనా స్థలానికి చేరుకొని, డాగ్ స్క్వాడ్‌క్లూస్ టీం అధికారులతో మాట్లాడారు. అనంతరం విలేకర్లతో మాట్లాలడుతు చెరువులో లభ్యమైన మృతదేహాలకు దర్గాప్రాంతంలో లభ్యమైన మృతదేహాలకు పోషు ్టమార్టం పూర్తి అయిన తరు వాత డాక్టర్లు ఇచ్చే సూచనల ద్వారా వీరు నీటిలో ప్రమాదవశాత్తు పడి చనిపోయారా లేక ఎవరైన హత్య చేశారా అనే కోణంలో విచారిస్తామని ఆయన తెలిపారు. పక్కనున్న నంద్యాల జిల్లా పోలీసుశాఖకు కూడా సమాచారం ఇచ్చామన్నారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌తో పాటు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని ఈ మృతదేహాలపైన ఉన్న అనేక సందేహాలను త్వరలోనే కనిపెడతామని ఆయన తెలిపారు.



మీడియాతో మట్లాడుతున్న డిఐజి విజయరామరావు

# తిరుమల సమాచారం



## గరుడవాహనంపై వరుడుగా వెంకన్న వేంచేపు

### కన్నులపండువగా ముగిసిన పద్మావతి పరిణయం

**తిరుమల,మే 19ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీమహావిష్ణువు కలియుగంలో వేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించిన తొలిరోజుల్లో నారాయణవనంలోని ఆకాశరాజు కుమార్తె పద్మావతిని వివాహమాడిన ఘట్టం నేటికీ తిరుమల తిరుపతి దేవస్థానమ్ అధికారులు నిర్వహిస్తున్నారు. మూడురోజులు పాటు జరిగే ఈ పరిణయోత్సవాలు ఆదివారం సాయంత్రం కన్నులపండువగా ముగిశాయి. చివరిరోజు ఆదివారం సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకున్న మలయప్పస్వామి గరుడవాహనం అధిరోహించగా, శ్రీదేవిభూదేవి పల్లకీపై మరోవైపు నారాయణగిరి ఉద్యానవనంలోని కల్యాణవేదికపైకి మంగళవాయిద్యాల నడుమ వేంచేపుచేశారు. కల్యాణవేదిక వద్ద ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేకంగా ఫల,పుష్పాలతో తీర్చిదిద్దిన కల్యాణమండపం వేదికపై స్వామిఅమ్మవార్లను కొలువుదీర్చారు. ఆగమోక్తంగా కల్యాణఘట్టాన్ని జరిపించారు. కొలువు, ఎదురుకోలు, పూలబంతులాట ,నూతన వస్త్రాలు ధరింపజేయడం వంటివి అర్చకులు జరిపించడంతో భక్తులు కన్నులపండువగా వీక్షించి ముగ్ధులయ్యారు. అన్నమాచార్య కళాకారులు ఆలపించిన సంకీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి. అక్కడ నుండి మంగళ వాయిద్యాల నడుమ స్వామిఅమ్మవార్లు తిరిగి ఆలయానికి చేరుకోవడంతో పరిణయోత్సవాలు ముగిశాయి. పరిణయోత్సవ మండపాన్ని వివిధ రుచుల ఫలాలు, సువాసనలు వెదజల్లే రంగు రంగుల పుష్పాలతో అలంకరించి, శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాధం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.




## క్యూలైన్లలోనే దేవుడు కనిపిస్తున్నాడు!

### వేసవిసెలవులతో వెంకన్న దర్శనానికి 30గంటలు

**తిరుమల,మే 19ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులు కొనసాగుతుండటం..వరుసగా రెండు రోజులు సెలవులు కావడంతో సెలవుల్లో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులు పోటెత్తుతున్నారు. భారీగా భక్తులు తమిళనాడు, కర్నాటక, తెలుగురాష్ట్రాలు, మహారాష్ట్రనుండి తరలిరావడంతో తిరుమలలోని వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్ లు, నారాయణగిరి షెడ్లు నిండిపోయాయి. ఆలయం వెలుపల క్యూలైన్లు మూడు కిలోమీటర్లు వరకు ఆక్టోపస్ భవనం చేరాయి. దీంతో వెంకన్న సాధారణ సర్వదర్శనానికి (ఎలాంటి దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేనివారికి) 30గంటలు సమయం కేటాయిస్తున్నారు. సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు భక్తులకు 12గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనాల భక్తులకు ఎనిమిది గంటలు సమయం కేటాయిస్తున్నారు. పెరిగిన విపరీత రద్దీతో తిరుమలలో జోరువానను కూడా భక్తులు ఖాతరుచేయలేదు. గత మూడురోజుల నుండి తిరుమలలో విపరీతంగా భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఆదివారం ఉదయానికి కొండ కిటకిటలాడుతోంది.

టిటిడి అధికారులు భక్తుల రద్దీకి తగ్గట్లు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్దంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు, టీ పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 55వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.



## రాష్ట్రాన్ని వైఎస్సార్సీ నిర్వీర్యం చేసింది

### జగన్ సిఎం కావాలని దేవుడిని వేడుకున్నా..


### జగన్ మేనమామ రవీంద్రనాథ్‌రెడ్డి తిరుమలలో విరుద్ధ ప్రకటనలు

**తిరుమల,మే 19ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని వైసిపి నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యానించిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మేనమామ ,కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి వెనువెంటనే మళ్ళీ జగన్ సిఎం కావాలని దేవుడ్ని వేడుకున్నానని తెలిపారు. రాష్ట్రంసుభిక్షంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా పడాలని కోరుకున్నానన్నారు. రైతులు, కార్మికులు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. వైసిపికి 175 సీట్లు వస్తాయని, జగన్ పార్టీకి సైలెంట్ ఓటింగ్ ఉందని తెలిపారు. జూన్ 4వతేదీ మధ్యాహ్నం నుండి ఫలితాలు తెలుస్తాయన్న ఆయన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అంతగా ప్రభావం చూపించకపోవచ్చని అన్నారు. వైసిపి అధికారంలోకి వస్తుందని, కడప ఎంపిగా అవినాష్‌రెడ్డి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

కడప ఎంపిగా రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల పోటీ చేశారని, ఇంకెవరూ నిలబడ్డ గెలవలేరని చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రాన్ని అధోగతిపాలుచేసిందని విమర్శించారు. ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి వచ్చిన ఆయన విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు శ్రీవారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కేంద్రం, ఎపిలో ప్రభుత్వం మారే అవకాశం: సిపిఐ నేత నారాయణ

**విజయవాడ మే 19, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రం, ఏపీలో ప్రభుత్వం మారే అవకాశం ఉందని సీపీఐ నేత నారాయణ అన్నారు. ఎన్డీయేకు 400 సీట్లు వస్తాయంటూ ప్రధాని మోడీ మైండ్ గేమ్ ఆడుతున్నారని. వాస్తవానికి పరిస్థితులు అందుకు పూర్తిభిన్నంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఉత్తరభారతదేశంలోనూ ఎన్డీయేకు భారీగా సీట్లు తగ్గనున్నాయని చెప్పారు. కేజ్రీవాల్‌పై కక్షపూరితంగా కేసులుపెట్టి వేధిస్తున్నారని నారాయణ ఆరోపించారు. ఏపీలో ప్రస్తుతం ఉన్న



ప్రభుత్వంపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత ఉందన్నారు. జగన్ తిరిగి సీఎమ్ కాక పోవచ్చు అని జోస్యం చెప్పారు. ఇండియా కూటమి ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధిస్తుందన్నారు.

వార్త

ఇతరులు మనం చెప్పినట్టు చేయాలని ఆశించడమే మనం చేసే మొదటి తప్పు.

-సిసిరో

# దిగజారుతున్న ప్రజాస్వామిక విలువలు

ప్రజాసమస్యలను పార్లమెంటులోప్రతిబింబించి, దేశ అభివృద్ధికి మూలం అయ్యే పలువురు మేధావుల ఆలోచనలు పంచుకునే చట్టసభలు ఇప్పుడు ముష్టిఘాతాలకు వేదికలవుతున్నాయి. ప్రపంచంలోని అభివృద్ధిచెందిన దేశాలతోపాటు వర్ధమాన దేశాల్లోకూడా ఇదే ధోరణి కొనసాగుతోంది. దేశంలో వివాదాస్పద సంస్కరణల బిల్లులపై చర్చలు జరిపి ఆమోదించే క్రమంలో తైవాన్ పార్లమెంటులో జరిగిన ఘర్షణలు, ముష్టిఘాతాలు ప్రస్తుతం ఇదే కోవలో ఉన్నాయి. కీలకమైన వివాదాస్పదంగా మారిన బిల్లులు అనేకం ఉన్నా ముందు పార్లమెంటులో వివాదాస్పద ప్రకటనలు కల్లబొల్లి ప్రకటనలు చేసే అధికారులు, ప్రజాప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకోవాలన్న బిల్లుపైనే ఇప్పుడువాగ్వాదం చెలరేగింది. అధికార డిపిపి సభ్యులు ప్రవేశపెట్టిన ఈ బిల్లుపై చర్చలు జరుగుతున్న తరుణంలోనే విపక్ష, అధికార సభ్యులమధ్య ఘర్షణలు మొదలయ్యాయి. తైవాన్ పార్లమెంటుకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో డిపిపికి చెందిన లాయ్‌చింగ్‌తే అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఈనెల 20వ తేదీనే పదవీప్రమాణం చేయాల్సిన తరుణంలో అనుకోకుండా జరిగిన ఘర్షణలుదేశాన్ని అప్రతిష్టపాలు చేసాయి. ముందు ఛాంబర్ బయట ఆరంభమైన ఈ వాగ్వాదం చిలికిచిలికి పెద్దదిగా మారి చివరకు పార్లమెంటు హాలులోకే చేరుకుంది. ఎన్నికైన ప్రజాప్రతినిధులు స్పీకర్‌సీటు చుట్టూ కలియతిరుగుతు ఒకరిపై ఒకరు కలబడి బాహాబాహీ పిడిగుద్దులు కురిపించుకున్నారు. చివరకు మార్షల్స్ ప్రవేశించి అప్పటికప్పుడు కొంత సర్దుబాటుచేసినా మధ్యాహ్నం తిరిగి మళ్లీ మొదలయ్యాయి. చివరకు ఈ ముష్టిఘాతాలు ఎంతవరకూ పోయాయంటే స్పీకర్ పోడియంనే తమఅధీనంలోకి తెచ్చుకునేంత స్థాయికి వెళ్లాయి. ఈ బాహాబాహీలోనే ఐదుగురు సభ్యులు ఆసుపత్రిలోచేరి చికిత్సలు చేయించుకుంటున్నారంటే చట్టసభలు ఏస్థాయిలో దిగజారిపోతున్నాయో అవగతం అవుతోంది. పార్లమెంటులో అవాస్తవాలతో ప్రకటించే అధికారులు, ప్రజాప్రతినిధులను కఠినంగా శిక్షించే బిల్లులు ప్రవేశపెట్టారు. గత జనవరిలో జరిగిన ఎన్నికల్లోనే విపక్షం మొత్తం ప్రభుత్వంపై పార్లమెంటు అధికారాలను మరింత పటిష్టం చేయాలని చూస్తుంటే ఇతర పార్టీల సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. డిపిపి సభ్యులు కెఎంటి, టిపిపి ఈరెండు పార్టీలు కూడా ఎలాంటి చర్చలేకుండా ఈ బిల్లులను ఆమోదించకూడదని పట్టుబట్టాయి. ఇది ఎంతమాత్రం రాజ్యాంగబద్ధం కాదని తైవాన్ పార్లమెంటు చరిత్రలో ఈ విధంగా ఆమోదించిన దాఖలాలు లేవంటూ వాదన లేవనెత్తారు. రాజ్యాంగ వ్యతిరేకమని, అధికార దుర్వినియోగమని డిపిపి, కెఎంటి సభ్యులు వాదించారు. బిల్లులు వ్యతిరేకించకుండా ఈ బిల్లును ముందు చర్చకు ప్రవేశపడితే సభ్యుల అభిప్రాయాలు తెలుసుకోవచ్చని కొందరుఎంపిలు పట్టుబట్టినా ఏకపక్షంగా తైవాన్ ఈ ఒక్క బిల్లు మాత్రమే కాకుండామరికొన్ని ఇలాంటి వివాదాస్పద బిల్లులు తెస్తోందని విపక్షం, ఇతర చిన్నపార్టీల సభ్యులు ధ్వజమెత్తారు. దేశంలో ఒక్కరి మాటమీదే పాలన కొనసాగకూడదు, చట్టసభల్లో సమగ్ర చర్చలుజరిపిన తర్వాతనే బిల్లులు ఆమోదం పొందాలంటూ మూడుపార్టీలు కూడాఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్నారు. నువ్వెంత అంటే నువ్వెంత అంటూ ఒకరిపైకి ఒకరు లంఘించి పిడిగుద్దులతో చెలరేగిపోయారు. ఒకవిధంగా చెప్పాలంటే సంఘ వ్యతిరేక శక్తులు చట్టసభలో ప్రవేశించి ఆకస్మిక ఉద్రిక్తతలకు తెరలేపినట్లుగా తైవాన్ పార్లమెంటు సంఘటనలున్నాయి. తైవాన్ పార్లమెంటులో అధికార డిపిపి ఇటీవలి ఎన్నికల్లో మెజార్టీ కోల్పోయింది. ప్రధానప్రతిపక్షం కెఎంటి అధికార పక్షంకంటే మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుని పైచేయిగా ఉంది. తైవాన్ పీపుల్స్ పార్టీ కూడాకెఎంటి తో కలిసి ఈ బిల్లునుతీవ్రంగా వ్యతిరేకించింది. డిపిపి ఎంపి ఒకరైతే ముందుకు దూసుకునిపోయి సెక్రటరీ జనరల్‌వద్ద ఉన్న అధికారికపత్రాలను లాక్కుని చించేయడంతో సభాకార్యక్రమాలకు తీవ్రఅంతరాయం కలిగింది. పార్లమెంటు సమావేశాలకు ముందు అన్నిరాజకీయ పార్టీలమధ్య అవగాహన అనేది రాకపోవడంతోనే ఈ ముష్టిఘాతాలకు దారితీసిందని తెలుస్తోంది. అధికార డిపిపి, విపక్ష కెంఎటి, తైవాన్ పీపుల్స్ పార్టీలమధ్య ఈ వివాదాస్పద సంస్కరణల బిల్లులకు సంబంధించి ఒక అవగాహన అనేది ఏర్పడలేదు. బిల్లు ప్రవేశపెట్టడంతోనే ఎంపిల మధ్య మాటామాటా పెరగడం వివాదాలకు దారితీసింది. అక్కడితే ఆగలేదు. సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేలా ప్రజలు ఎన్నుకున్న ఎంపిలే ఒకరిపైఒకరు ముష్టిఘాతాలు కురిపించుకున్నారంటే కీలక చట్టాలపై ప్రజా ప్రతినిధులు ఏ రీతిన కొనసాగుతున్నారో తెలుస్తోంది. చిన్నచిన్నదేశాల్లో ఎంపిలు ఇలా కొట్టుకోవడం అనేది ఈరోజేమీ కొత్తకాదు. యూరోపియన్ దేశాల్లో సైతం కొన్నిచోట్ల వివాదాస్పద బిల్లుల ఆమోదంపరంగా ఇలాతెగబడి కొట్టుకున్న సందర్భాలున్నాయి. కొత్తపార్లమెంటులో తమ సమస్యలను ప్రస్తావించి పరిష్కారానికి కృషిచేస్తారని దేశ ప్రజలు ఎన్నో ఆశలతో ఎంపిలను ఎన్నుకుని చట్టసభలకు పంపిస్తారు. తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, తమ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్న కోటిఆశలే ప్రజలకు కనిపిస్తాయి. అలాంటి చట్టసభల్లో ప్రజలు ఎన్నుకున్న ఎంపిలు తన్నులాటకు దిగారంటే సమాజానికి ఎలాంటి సంకేతాలు వెళతాయన్నది కూడా వీరు పట్టించుకోవడం లేదు. ఇలా కీలక బిల్లులపై చర్చలుజరిపి అవసరమైతే మరింత మంది నిపుణుల సలహాలను తీసుకోవాల్సిందిపోయిఅత్యున్నత చట్టసభల్లో ఇలా దిగజారికొట్టుకోవడాలు, తన్నులాటలకు దిగుతున్నారంటే ఆదేశం అభివృద్ధిపరంగా ఎటు వైపునకు వెళుతుందన్నది మేధావులు ఆలోచించాల్సిందే.

విజయమే అంతిమ లక్ష్యమూ కాదు, అపజయం మరణమూ కాదు. రెండింటి కంటే ముఖ్యమైంది ధైర్యం.



డబ్ల్యు.ఎమర్సన్

సంబంధి కాకపోయినప్పటికీ ఎవరు మిత్ర భావంతో మసలుతున్నాడో అతడే బంధువు. అతడే మిత్రుడు. అతడే గతి, అతడే ఆశ్రయం.



గిబ్బర్

## ప్రజావాక్కు



### సినిమారంగంపై తగ్గుతున్న ఆసక్తి

వినోదంతోపాటు విజ్ఞానాన్ని, సంగీత జ్ఞానాన్ని, ఆహ్లాదకరమైన కుటుంబవ్యవస్థ రూపాన్ని, సామాన్యుల మనస్సుల్లో సజీవ శిల్పంగా నిల్పిన సినిమా పరిశ్రమ ఒకనాటి మాట. మారుతున్నజనరేషన్‌కు అనుకూలంగాకొత్త సాంకేతికతను జోడించడం ప్రారంభించాక అసహజం, అతిశయోక్తిచోటుచేసుకుని ప్రేక్షకులకు ఈరంగం దూర మైంది. ఏ టెక్నాలజీ అందుబాటులో లేని కాలంలోనే లవకుశ, మాయాబజార్ లాంటిసినిమాలు థియేటర్లలో రజితోత్సవాలు, శతదినోత్సవాలు జరుపుకున్నరోజులివి. పల్లెటూర్లలోని జనం పట్టణాలకు బండ్లు కట్టించుకుని వచ్చి మరీ నాటి దేవదాసు లాంటి సినిమాలను చూసేవారు. నాడు అతి తక్కువ నెలవారీ జీతాలకు పనిచేసే యాక్టర్లు, దర్శకులు కూడా ఒక సినిమా నిర్మాణం మహా యజ్ఞంగా భావించి సహజత్వంకోసం సంవత్సరాలు నిరీక్షించేవారు.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### హర్షణీయం కాదు

పదహారేళ్ల పాటు ప్రధానిగా ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవను ప్రధాని మోడీ గుర్తుంచుకోలేదు. రెండేళ్ల పాటు ఆవిడ విధించిన ఎమర్జెన్సీ కాలాన్ని మాత్రం చాలా బాగా గుర్తుంచుకున్నారు. ప్రతియేడాది జూన్ నెలలో ఎమర్జెన్సీని గుర్తుచేసుకుంటూ ఇందిరాగాంధీని విమర్శిస్తుంటారు. ఆవిడపై ఉన్న కోపంతో అక్టోబర్ 31న జరుపుకునే సద్భావనా దివస్‌ను రద్దుచేశారు. ఇందిరాగాంధీ బొమ్మతో ఉన్న పోస్టల్ స్టాంప్‌ను మాయం చేశారు. వివిధ రంగాల్లో కృషి చేస్తున్న వారికి ఇస్తున్న అవార్డులకు ఇందిరాగాంధీ పేరుకనుక ఉంటే పేరు మార్చడమో, మొత్తానికి తొలగించడమో చేస్తున్నారు.

- ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### సంక్షేమ హాస్టల్‌లో అడ్మిషన్లు

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ బిసి వికలాంగుల సంక్షేమ హాస్టళ్లలో 2024-25 విద్యాసంవత్సరంలో రాష్ట్రంలోని ప్రతి హాస్టల్‌లో పేద విద్యార్థుల సంక్షేమం కోసం వారి విద్యఅభివృద్ధి కోసంవారికి వసతి కల్పించడం కోసంప్రతి హాస్టల్‌లో తగిన వసతులు కల్పించి ప్రవేశాలు ప్రారంభించాలి. ప్రతి హాస్టల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి. ప్రతిహాస్టల్‌లో ఉదయం సాయంత్రం విద్యార్థులకు ట్యూషన్ క్లాసులు ప్రారంభించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్

### కొరవడిన నిఘా

భద్రత విషయంలో ఒక్క సీసీకెమెరా వందమంది పోలీసులతో సమానం ని అధికారులు చెబుతుంటారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం వీటి నిర్వహణను సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. హైదరాబాద్ మహానగరంలోని కొన్ని ప్రధాన రహదారుల్లో, ముఖ్యమైన ప్రాంతాల్లో, జనావాసాలు ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో దొంగతనాలు జరిగినప్పుడు, పసి పిల్లలు, ఎవరైనావ్యక్తులు కిడ్నాప్‌లకు గురైనప్పుడు, రోడ్డుప్రమాదాలు సంభవించినప్పుడు పోలీసు అధికారులు ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సిసికెమెరాల్లో నమోదైన దృశ్యాలను ఆధారంగా చేసుకుని నేరస్తులను పట్టుకోవడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడుతాయి. అయితే గత కాలం నుంచి కొన్ని చోట్ల ఈకెమెరాలు పనిచేయకపోవడం, ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో పలు చోట్ల పేరుకు 50కిపైగా సిసికెమెరాలు ఏర్పాటుచేసిన వాటిలో సరిగ్గా పనిచేసేవి ఐదు, ఆరు మాత్రమే.

-కె.శ్రావణ్, హైదరాబాద్

### బెట్టింగ్‌లలో ఆస్తులు మాయం

ఇటీవలి సార్వత్రిక ఎన్నికలలో ప్రధాన పార్టీలకు చెందిన ఒక్కో ఎమ్మెల్యే అభ్యర్థి పెడుతున్న ఖర్చు రూ. 50 నుంచి రూ.100 కోట్ల వరకు. ఎంపి అభ్యర్థులైతే రూ. వందల కోట్లల్లో ఖర్చు చేసారన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ అనారోగ్యకర ఒరవడి అభ్యర్థుల గెలుపోటములపై సాగుతున్న బెట్టింగ్‌ల్లోకి చొరబడింది. గతంలో బెట్టింగ్‌లంటే రూ.వేలల్లో నగదు రూపంలో ఉండగా తాజాగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తోడై కొత్తపుంతలు తొక్కుతున్నాయి. వెబ్‌సైట్లు, ఆన్‌లైన్‌లు, యాప్‌ల వంటి డిజిటల్ వ్యవస్థలతోపాటు పెద్దఎత్తున ఆఫ్‌లైన్, మాన్యువల్ బెట్టింగ్‌లు సాగుతున్నాయి. ఎన్నికల ఫలితాలపై రూ. 20వేల కోట్ల వరకు బెట్టింగ్‌లకు అవకాశం ఉందని అంచనా .

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఉపాధి లభించే పాఠ్యాంశాలు కావాలి

పాఠశాలల్లో బోధించబడుతున్నవి పాఠ్యాంశాల్లో లేవు. సమాజంలో జరుగుతున్నవి పాఠశాలలో బోధింపబడటం లేదు. ఈ రోజుల్లో చదివిన చదువుకు ఉపాధి లభించినప్పుడు ఆ చదువులు నిరార్థకం. చదువు అంటే పని చేయడానికి అవసరమైన విజ్ఞానం. పనివలన సామాజిక ప్రయోజనం జరగాలి. తమకూ ప్రయోజనం జరగాలి. కానీ కొంతమందికే ప్రయోజనం. కొంత మందికే ఉపాధి లభిస్తుంది. అందరికీ ఉపాధి లభించేవి లేవు.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# తరగతి గదికి ఇంకా తరగని సమస్యలు

**దేశంలో సుమారు 70శాతం బోధన సంప్రదాయబద్ధంగా, బట్టీవిధానంతో సాగుతున్నదని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. అంతేకాక, కృత్యాధార బోధన కొరవడడం, విద్యార్థుల తరగతివారీ అభ్యసనా ఫలితాలపై దృష్టిసడలి, సిలబస్ పూర్తి చేయడమే కర్తవ్యంగా భావించడంవలన విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు ఒక సవరించలేని తప్పిదంగా పరిణమించింది. ఈ దిశలో ప్రధానభూమికగా నూతనవిద్యావిధానం 2020తరగతి బోధనాసరళిని మార్చడానికి, పూర్వప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి, నూతన విద్యావిధానంలో ప్రధానంగా పొందుపరిచిన ఐదు ప్రధాన సామర్థ్యాలు అనగా సృజనాత్మకత, కమ్యూనికేషన్, సహకారం ఉత్సుకత, క్లిష్టమైన ఆలోచనా విధానాన్ని అలవరుచుకోవడానికి ఒక ప్రధాన భూమికగా చెప్పవచ్చు.**



మల్లాడి శ్రీనగేష్

నూతన విద్యా విధానం2020, భారత ప్రభుత్వం ప్రతిపాదించిన ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమెరసీ ద్వారా బాలల విద్యాభివృద్ధిలో పటిష్టమైన పునాదిని వేయడానికి ప్రస్తుతం విద్యార్థుల్లో ఎదురవుతున్న లెర్నింగ్ సమస్యలను సులభంగా సరిదిద్దడానికి భవిష్యత్తు ప్రణాళికగా ప్రభుత్వం ఎఫ్.ఎల్.యెన్ పేరిట ఒకబృహత్తర కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి విద్యార్థి తన ప్రాథమిక విద్యాస్థాయికి చేరుకునేసరికి రాయడం, చదవడంతోపాటు సంఖ్యాశాస్త్రంలో బాలల ప్రవేశాన్ని పరిపుష్టి చేయడానికి నిర్దేశించబడింది. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకుని 'నిపుణ్ భారత్' ప్రతి బాలుడు బాలిక తన మూడోవ సంవత్సరం వయసుకు చేరేసరికి చదవడం, సంఖ్యాశాస్త్ర పరిజ్ఞానాన్ని అందించడానికి ప్రత్యేక ప్రణాళిక ద్వారా ఉపాధ్యాయులను సంసిద్ధపరచడమే కాక తల్లిదండ్రులను కూడా సమాయత్తం చేసింది. అనగా ప్రాథమిక వాక్యాలను చదవడం, చిన్న చిన్న లెక్కలు చేయడం ద్వారా బాలల వయసు మూడు నుండి ఎనిమిది సంవత్సరాల లోపు అనగా మూడు సంవత్సరాల పూర్వ ప్రాథమిక విద్యతో రెండు సంవత్సరాల ప్రాథమిక విద్యగా నిర్దేశించి బాలలకు ఉన్నత తరగతులకు చేరేసరికి వయసు, తరగతి వారీ విద్యాసామర్థ్యాల సాధనను సులభతరం చేయడమే 'నిపుణ్ భారత్' ప్రధాన లక్ష్యంగా రూపొందించబడింది. ఫౌండేషనల్ లిటరసీలో బాలలు అక్షరాలను గుర్తించడం, వాక్యాలను గుర్తించి చదవడం, కొన్ని గుర్తులను సులభంగాగుర్తించడం, అర్థం చేసుకుంటూ వినడం, అర్థం చేసుకుంటూ చదవడం, పాఠ్యాంశాలకు సంబంధించినవే కాకుండా ఇతర భాషాపరమైన అంశాలను చదవడం, రాయడం అర్థం చేసుకోవడం అనే విషయాలు ప్రాధాన్యతాంశాలుగా పొందుపరిచారు. సంఖ్యాశాస్త్రంలో అంకెలను వాటి వ్యత్యాసాలను గుర్తించడం కొన్ని గుర్తులను, ఆకారాలను, గణితంలో, ఒక సంఖ్యలోని ప్రతి అంకెకు స్థానవిలువ ఉంటుంది. స్థాన విలువను సంఖ్యలో దాని స్థానం ఆధారంగా అంకెల ద్వారా సూచించే విలువలను గుర్తించి లెక్కించడం, కొలతలు తెలుసుకోవడం, మూడు అంకెల లెక్కలను చేయడం వంటి విషయాల్లో ప్రావీణ్యాన్ని అందించడం ఎఫ్.ఎల్.ఎన్ ప్రధాన భూమిక. అయితే ఈ కార్యక్రమానికి పూర్తిస్థాయి అమలు, జవసత్వాలు రావాలి. బాలలు పునాది స్థాయి నుండి పరిపుష్టి కలిగిన అభ్యసనతో ముందుకు సాగాలి. నూతన విద్యావిధాన పరికల్పనలో పూర్వ ప్రాథమిక విద్యకు పెద్దపీట వేయడం జరిగింది. ఎందుకనగా కరోనా ముందు, తర్వాత కూడా పాఠశాల విద్యార్థుల్లో సుమారు 25-35 శాతం మంది తన తరగతివారీ సామర్థ్యాలు సాధించక ఉన్నత తరగతులకు చేరుకొనే సరికి చదువంటే భయం, పాఠశాల అంటే ఒక నిర్లిప్తత కలిగి పాఠశాలకు దూరం కావడం మనం అనేక అధ్యయనాల ద్వారా గమనిస్తూనే ఉన్నాం. అంతేకాక కరోనా లాక్‌డౌన్ కారణంగా పాఠశాలలు మూతపడడం వలన సుమారు 92శాతం మంది విద్యార్థులు కనీస భాషా సంబంధమైన నైపుణ్యాన్ని కోల్పోయారని, 82 శాతం మంది గణిత శాస్త్రంలో కనీసం ఒక్క నైపుణ్యాన్ని కోల్పోయారని వరల్డ్ బ్యాంకు నివేదిక2022 ద్వారా వెల్లడైంది. ఉదాహరణకు 2022 సంవత్సరంలో మొదట విడుదల చేసిన నివేదికలో సుమారు 75శాతం మూడవ తరగతి చదువుతున్న పిల్లల్లో ఆ తరగతికి సంబంధించిన కనీసం చదువు, సంఖ్యాశాస్త్ర పరిజ్ఞానం కూడా లేదని తేలింది. సుమారు 48.2 శాతం 5వ తరగతి చదువుతున్న పిల్లలు కనీసం 2వ తరగతి పాఠ్యాంశాలను ధారాళంగా చదవలేని స్థితిలో ఉన్నారని, సుమారు 74శాతం మంది, 5వ తరగతి చదువుతున్న పిల్లలు లెక్కల్లో విభజన అంశాలను కూడా చేయలేక పోయారని అనగా61.8శాతం మంది విద్యార్థులు మాత్రమే



భాషా శాస్త్రంలో, 56.8 శాతం మంది విద్యార్థులు గణిత శాస్త్రంలో ప్రావీణ్యం కనబరచినట్టు ప్రథమ్ నివేదిక వెల్లడించింది. ఇంకా వివరాల్లోకి వెళ్తే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొనే 16.3శాతం 3వ తరగతిపిల్లలు 2వ తరగతి పాఠ్యాంశాలను చదవగలరు, 20.2 శాతం మంది 3వ తరగతి విద్యార్థులు తీసివేతలు చేయగలరు. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల పరిస్థితి గమనిస్తే 33శాతం మంది 3వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2వ తరగతి పాఠ్యాంశాలు చదవగలరు. 43.1 శాతం 3వ తరగతి విద్యార్థులు మాత్రమే లెక్కలు, తీసివేతలు చేయగలరు. అయితే 4-5 వయసు కలిగిన బాలికలు 56.8, 50.4 శాతం ప్రభుత్వ బడుల్లో చేరగా 43.2 బాలికలు, 49.6 శాతం మంది బాలురు ప్రైవేట్ పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో చేరుతున్నారు. ఈ విషయంలో బాలికలు ఎక్కువ శాతం ప్రభుత్వ బడుల్లో, బాలురు ఎక్కువ శాతం ప్రైవేట్‌పాఠశాలల్లో చేరుతున్నట్లు నివేదిక వెల్లడించింది. అనగా బాలికల పూర్వ ప్రాథమిక విద్యపట్ల కూడా తల్లిదండ్రుల్లో వివక్ష ఉన్నట్లు గమనించవచ్చు. ఈ వివక్షను రూపుమాపడానికి బాలికా విద్యను ప్రోత్సహించడానికి పాఠశాల యాజమాన్యాలు తల్లిదండ్రులు, సమాజం కలిసికట్టుగా కృషి చేయాలి. అంతేకాక బాలికలకు సమాన అవకాశాలతోపాటు వారు సాధించాల్సిన విజయాలకు తోడుగా నాణ్యమైన విద్యలో భాగంగా పటిష్టమైన పూర్వ ప్రాథమిక విద్యను అందుబాటులో ఉంచాలి. తద్వారా బాలికలు సెకండరీ విద్యాస్థాయిలో బడికి దూరమయ్యే సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలి. ఇదే దిశగా జాతీయ స్థాయిలో ఏర్పాటైన నిపుణ్ భారత్ ద్వారా సాధించదలచిన భాషా సామర్థ్యాలు, ప్రాథమిక సంఖ్యాబలంవంటి సామర్థ్యాలు, పూర్వ ప్రాథమిక స్థాయిలో సాధించడానికి ప్రభుత్వమే కాదు అన్నివిభాగాలు, విద్యాశాఖ వివిధ విభాగాలు, పిల్లలు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు, సమాజం అందరూ ముక్కుమ్మడిగా కృషి చేయాల్సిన అవశ్యకత చాలా ఉంది. అప్పుడే జాతీయ విద్యా విధానఫలాలు, నిపుణ్‌భారత్ ఏర్పరచిన ఎఫ్.ఎల్.ఎన్. సామర్థ్యాలు సాధించడం ద్వారా బాలల విద్యాభివృద్ధికి ఒక సుస్థిరమైన అభ్యసనా దిశను అందించడం సాధ్యమవుతుంది. పాఠశాలవిద్య తన రూపురేఖలను తీర్చిదిద్దాలంటే పిల్లలకు పరిశోధనాత్మక, ఆలోచనాత్మక విద్య అవసరమని, దీనికి వినూత్న బోధనా విధానాలను ఉపాధ్యాయులు అలవరచుకోవాలి. బోధన అనేది పిల్లల లెర్నింగ్ కేంద్రీకృతమై ఉండాలని, సిలబస్ పూర్తి చేయడమే పరమావధి కాకూడదని నొక్కివక్కాణించింది. పటిష్టమైన విద్యా విధానానికి ప్రముఖంగా ప్రతి విద్యార్థి పూర్వ ప్రాథమిక విద్యా ఫలాలను అందుకునేలా ప్రభుత్వాలు ప్రణాళికలు సిద్ధంచేయాలని, ఎఫ్.ఎల్. యెన్ కోర్సును భూమికగా స్వీకరించి బాలలకు పటిష్ట పునాది ఏర్పరచాలని నూతన విద్యావిధాన రూపకల్పనలో పాల్గొన్న నిపుణులు, అనేకమంది విద్యావేత్తలు ముక్తకంఠంతో చెబుతున్నారు. అనుకున్న ఫలితాలు సాధించడానికి కొన్ని ఆటంకాలు అవరోధాలు నిపుణులు, సత్వాలాంటి సాంకేతిక సంస్థలు తమ అధ్యాయంలో వివరించడమే కాక తగిన పరిష్కార మార్గాలను కూడా సూచించారు. తరగతి గది వైపు చూస్తే బాలల్లో పాఠశాల సంసిద్ధతాలోపం, కరికులం, దాని నిర్వహణలో లేదా బోధనాశాస్త్రంలో లోపం దానికితోడు మౌలిక వసతుల కల్పనలో లోపాలున్నాయని ప్రస్ఫుటమవుతుంది. పిల్లల అభ్యసనా సామర్థ్యాల సాధనలో లోపించిన జవాబుదారీతనం, ఆయారంగాల ప్రతినిధుల భాగస్వామ్యం లోపించడం అనేవిప్రధాన అంశాలు. అంతేకాక నిరంతర మూల్యాంకాన్ని ముఖ్యమైనదిగా గుర్తించక వార్షిక పరీక్షలపైనే ఎక్కువ దృష్టిని కేంద్రీకరించడం, దేశంలో సుమారు 70శాతం బోధన సంప్రదాయబద్ధంగా, బట్టీవిధానంతో సాగుతున్నదని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. అంతేకాక, కృత్యాధార బోధన కొరవడడం, విద్యార్థుల తరగతి వారీ అభ్యసనా ఫలితాలపై దృష్టి సడలి, సిలబస్ పూర్తి చేయడమే కర్తవ్యంగా భావించడంవలన విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు ఒక సవరించలేని తప్పిదంగా పరిణమించింది. ఈ దిశలో ప్రధాన భూమికగా నూతన విద్యావిధానం 2020 తరగతి బోధనా సరళిని మార్చడానికి, పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి, నూతన విద్యావిధానంలో ప్రధానంగా పొందుపరిచిన ఐదు ప్రధాన సామర్థ్యాలు అనగా సృజనాత్మకత, కమ్యూనికేషన్, సహకారం ఉత్సుకత, క్లిష్టమైన ఆలోచనా విధానాన్ని అలవరుచుకోవడానికి ఒక ప్రధాన భూమికగా చెప్పవచ్చు. ●

# వరదలతో తారెత్తుతున్న ప్రజలు

ఐ.పి.రావు

ఇటీవలకాలంలో వానలు, వరదలు ప్రపంచదేశాలను వణికిస్తున్నాయి. ప్రస్తుతం బ్రెజిల్, అఫ్ఘానిస్థాన్ వరదలుమనం అందరం ప్రత్యక్షంగా చూస్తున్నాం. బ్రెజిల్‌లో ఇప్పటికే ఐదు లక్షల మంది ఆచూకీ లేదు. కెన్యాలో వరదలు మూలంగా అనేకమంది మరణించడమే కాకుండా అనేక డ్యాంలు కొట్టుకొని పోయి అనేక పట్టణాలు నగరాలు విలవిల్లాడుతున్నాయి. ఇక ఈవారంలో అఫ్ఘానిస్థాన్ వరదలు పెద్ద అలజడి సృష్టించింది. అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. ఎందరో ఆచూకీ లేకుండా పోయారు. గత సంవత్సరం చైనా ఎన్నడూ లేనివిధంగా వరదలు సుడిగుండంలో చిక్కుకుంది. ఇటీవలే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, దుబాయ్ కూడా వరదల ప్రభావంతో విలవిల్లాడుతున్న పరిస్థితి. ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో వానలు భారీగా కురుస్తున్నాయి. అదే సమయంలో భారీ వరదలు పట్టణాలు, నగరాలు ముంచుతూ ఆస్తినష్టంతోపాటు అనేక మంది మరణాలకు కారణమవుతున్న పరిస్థితి నెలకొంది. వేలకొలది నిరాశ్రయులవుతున్నారు. దీనికి ప్రధాన కారణం 'గ్లోబల్ వార్మింగ్' అని ఇకనైనా ప్రపంచ దేశాలు గుర్తించాలి. తరచూ వాతావరణ మార్పులు ఏర్పడుతున్నాయి. ప్రస్తుతం 2024 ఏప్రిల్, మే నెలల్లో దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న వేడి వాతావరణం, వర్షాలు పరిశీలిస్తే ఇట్టే తెలిసిపోతుంది. అయినా ముఖ్యంగా అభివృద్ధి చెందినదేశాలు కార్బన్ ఉద్గారాలు ఉత్పత్తిలో వెనుకంజ వేయడం లేదు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం లేదు. ఎక్కడచూసినా ఆహార వృథా ప్లాస్టిక్ వ్యర్థాలు, వాయు కాలుష్యం కనపడుతుంది. ప్రపంచాన్ని కాలుష్యం కమ్మేసింది. కృత్రిమవర్షాలకు చేస్తున్న ప్రయత్నాలు కూడా వాతావరణ మార్పులకు కారణం అవుతుంది అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అడవులు కొండలు గుట్టలు కూల్చివేయడం, అక్రమ మైనింగ్, ఇసుకమాఫియా, ప్రకృతివనరులు దోపిడితో మొత్తం ప్రపంచం అంతా విపరీతమైన వాతావరణ మార్పులను ఎదుర్కొంటున్నది. అర్బనైజేషన్, పట్టణీకరణ ఆధునీకరణ ప్రభావం మొత్తం మానవ జీవనంపై ప్రభావం చూపుతుంది. మన దేశంలో కూడా ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, హర్యానా కూడా తరచూ వాతావరణ మార్పుల బారిన పడుతున్నాయి. 'జోషి మఠ్' ఉదంతం ఇంకా మరవలేదు. ఇటీవల టన్నెల్ ప్రమాదం, ఢిల్లీ వాయు కాలుష్యం, ముంబాయి, చెన్నై, బెంగళూరు, తరచూ హైదరాబాద్ వాతావరణ మార్పులకు గురవుతూ అనేక ఇబ్బందులు పడుతుండడం మనం అందరం చూస్తూనే ఉన్నాం. ఇటువంటి పరిస్థితుల్లో ప్రపంచంలో ఉన్న ప్రతీ దేశం ప్రస్తుత, భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణ ఏర్పాటుకు కట్టుబడి ఉండాలి. 'కాప్' నియమ నిబంధనలు పాటించాలి. దేశంలో నేషనల్ గ్రీన్ కోర్ విధానాలు సూచనలు పాటించాలి. ప్రకృతి వనరుల దోపిడీ అరికట్టాలి. కొండలు, అడవులను కాపాడుకోవాలి. అటవీ, పర్యావరణ చట్టాలను సక్రమంగా అమలుచేయాలి. మొక్కలు పెంచడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించండి. వివిధ వ్యర్థాలను నిర్మూలించాలి. ఆక్రమణాలను అరికట్టాలి. శాస్త్రీయపద్ధతిలో నగరీకరణ, టౌన్‌ప్లానింగ్ ఉండాలి. ప్రతి ఒక్కరూ ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణ ద్వారానే వాతావరణ మార్పులు అరికట్టగలం అనే భావనతో ముందుకుసాగాలి. పకడ్బందీగా చట్టాలు అమలు చేయాలి. వివిధ రకాల వ్యవస్థలు పారదర్శకంగా పని చేయాలి. ఐక్యరాజ్యసమితి, దీని అనుబంధసంస్థలు కూడా వివక్షత లేకుండా అన్ని దేశాల్లో వాతావరణ, పర్యావరణ చట్టాలు సక్రమంగా అమలు అయ్యేటట్లు చూడాలి. ఇప్పుడు మాత్రమే ప్రకృతి విపత్తులను అరికట్టగలం. ఇందులో భాగస్వాములు కావాలి. ●

# బిలియనీర్ల రాజ్యంలో పేదలకు ఉచితాలే గతి!

డాక్టర్ ఎనుగొండ నాగరాజనాయుడు

స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలవుతున్న ఏమి సాధించారు? గోరంత విజయాలు కొండంత దుఃఖాలు. స్వాతంత్ర్యపోరాటంలో నాయకులమాట ప్రజలు నమ్మేవారు. నేడు ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య అంతర్యాలు పెరిగాయి. రాజ్యాంగాన్ని గురించి అంతగా ఆలోచిస్తున్నామా? ప్రజల ఆకాంక్షలు కోరికలు ఒక రాజకీయ ప్రక్రియ ద్వారా సంవిధానం చేయాలి కదా. నేడు ప్రజా అవసరాల రీత్యా ప్రభుత్వాలున్నాయా? అదే విధంగా పాలిస్తున్నారా? నాయకులను చూసి ప్రజలు ఆనందంతో చిందులేస్తున్నారా? మనదేశం అని గర్వంగా, మా ఊరు అని గొప్పగా చెప్పుకుంటున్నారా? బతుకు తెరువు కోసం వలస పక్షుల వలె ప్రయాణాలా? బ్రిటిష్ రాజ్యాధికారాన్ని పారద్రోలి ప్రజాస్వామ్య దేశంగా భారత్ అవతరించాలని ఆనాడు కోరుకున్న కలలన్నీ చెదిరిపోతున్నాయా? దేశంలో డెమోక్రసీ ప్లూటోక్రసీగా మారిందా? ప్రజల ఆదాయాలు జాతీయ ఆదాయంలో వారి వాటా క్రమంగా తగ్గిపోతున్నదా? మధ్యతరగతి పేదలు వస్తుసేవల వినియోగంపై పన్నులు పెరిగిపోతూ కార్పొరేట్లు కట్టే పన్నులు మాత్రం తగ్గిపోతున్నాయా? దేశ ఆర్థిక అభివృద్ధి తిరోగమనంలో ఉన్నప్పటికీ కార్పొరేట్ వర్గాలకు చెందిన పైస్థాయి బిలియనీర్ల సంఖ్య ప్రతి యేడాది దేశంలో పెరుగుతుంది. వీరి సంపదలోని పెరుగుదల ఏ విధమైన ఉత్పత్తి క్రమం నుంచి వచ్చిందికాదు. దేశ సహజ వనరులను దేశ సంపదను ప్రభుత్వమే కార్పొరేట్లకు తాయిలాలుగా ఇస్తుంది. దేశంలో బడా కార్పొరేట్ సంస్థ చేతుల్లో దేశంలోని సిమెంట్ ఉత్పత్తుల్లో 45 శాతం, స్టీల్ పరిశ్రమలో 33శాతం, టెలికాంలో 60 శాతం, బొగ్గు ఎగుమతుల్లో 45 శాతం కేంద్రీకృతమై ఉన్నాయి. దేశం సంపద ప్రైవేట్ గుత్త సంస్థల చేతుల్లో కేంద్రీకృతం కారాదని ప్రభుత్వం అలా కాకుండా చర్యలు తీసుకోవాలని రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లో 39వ అధికరణలో స్పష్టంగా పొందుపరిచారు. మరి సంపద కేంద్రీకృతం అవుతుండడం రాజ్యాంగ ఉల్లంఘన కాదా? ఒకపక్క ద్రవ్యలోటు పేరుతో ప్రభుత్వ సంస్థలను కారు చౌకగా అమ్మేస్తున్నారు. మరోపక్క బడా బాబులు బ్యాంకులకు బకాయి పడ్డ లక్షల కోట్ల బకాయిలను మాఫీ చేస్తున్నారు. గత తొమ్మిదేళ్లలో బ్యాంకలకు బాకాయిలు పడిన పెద్దలు 14.56 లక్షల కోట్ల బకాయిలను మాఫీ చేసి కేవలం 15 శాతం మాత్రమే వసూలు చేయగలిగారు. మూడేళ్లలో ప్రభుత్వరంగ బ్యాంకులను 12కి కుదించారు. 2021-22లో ఎఫ్డిఐ రూపేణా 4.37 లక్షల కోట్ల మన దేశ ఆర్థిక వ్యవస్థలోకి ప్రవేశిస్తే 2022-23 సంవత్సరంలో మనదేశంలోకి విదేశీ పెట్టుబడులు భారీగా తగ్గి 3.67 లక్షల కోట్లు మాత్రమే వచ్చాయి. అస్థిరమైన విదేశీ పెట్టుబడుల కోసం అర్రులు చాస్తున్నారు. విదేశీ



పోర్ట్‌ఫోలియో పెట్టుబడులను దేశ ఆర్థికవ్యవస్థను ఎలా దెబ్బతిస్తున్నాయో దేశాల ఆర్థికవ్యవస్థ పతనం చూస్తే తెలుస్తుంది. ఇన్ని దశాబ్దాల అనుభవం ఉన్న ప్రభుత్వాలు విదేశీ పెట్టుబడుల కోసం ఎగబడుతూ చేయని పనిలేదు. 1944లో బాంబే ప్లాన్ ప్రకారం స్వాతంత్ర్య అనంతరం ప్రభుత్వం సహాయంతో పరిశ్రమ నెలకొల్పి పారిశ్రామికీకరణ జరగాలని నిర్ణయించారు. స్వాతంత్ర్యం తొలిరోజుల్లో సామ్యవాద తరహా సమాజాన్ని స్థాపించాలని మన పాలకులు భారత రాజ్యాంగాన్ని రాసుకున్నారు. ప్రభుత్వమే అనేక అనేక సంస్థలను స్థాపించి సంక్షేమ రాజ్యంబాట పట్టింది. సమసమాజంవైపు అడుగులు పడ్డాయి. నేడు విదేశీ పెట్టుబడులను స్టాక్ మార్కెట్లో నిధులు కలిసి దేశాన్ని బిలియనీర్ల రాజ్యంగా మారుస్తున్నారు. స్వదేశీ విదేశీ పెట్టుబడి వర్గాల ప్రయోజనాల రక్షణకు భారీగా సబ్సిడీలు కల్పించి ప్రజా బాహుళ్య ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారు. ప్రస్తుతం దేశంలో 200 మంది బిలియనీర్లు ఉన్నారు. అమెరికా, చైనా తర్వాత ఎక్కువ మంది బిలియనీర్లు ఉన్న దేశం మనదే. ప్రభుత్వం ప్రజల నుండి గడిస్తున్న ఆదాయం ఎవరి ప్రయోజనాల కోసం కార్పొరేట్ రంగానికి సబ్సిడీలు ఇచ్చేందుకైనా ఉచితంగా భూములు కేటాయింపు, వడ్డీ లేని రుణాలు ప్రభుత్వరంగ సంస్థ అమ్మకాలు, చౌకరేట్లను సహజ వనరుల అమ్మకాలు ఇవన్నీ ఎవరి కోసం? ప్రభుత్వ స్థానాన్ని ప్రైవేట్ కార్పొరేటర్ రంగం మెల్లగా అనుభవిస్తున్నది. మార్చి 2024లో వరల్డ్ ఈనీక్వాలిటీ ల్యాబ్ అనే గ్లోబల్ పరిశోధన సంస్థ వారు పరిశోధనా పత్రాన్ని ప్రచురించారు. ఇందులో భారత్ ఆదాయ సంపదల అసమానతల గురించి వివరంగా తెలియచేశారు. బ్రిటిష్ రాజ్యం నుంచి బిలియనీర్ల రాజ్యాంగ భారత్ పరిణామం చెందుతున్నదని వివరంగానే తెలియచేశారు. ఈ ప్రపంచ పరిశోధన పత్రం ద్వారా మనదేశంలో ఉన్నత ఆదాయ వర్గం వారు ఒకే ఒక శాతం. దేశంలోని జాతీయ ఆదాయంలో 22.6 శాతం పొందగలుగుతున్నారు. ఇంకా చెప్పాలంటే 0.1 శాతం ధనికులు మనదేశ జాతీయ ఆదాయంలో పది శాతం చేజిక్కించుకుంటున్నారు. ఇది ప్రపంచ దేశాల్లోనే ఎక్కువ. ఇంకా సంపద విషయానికొస్తే 2022-23లో ఒక శాతం ధనికుల దగ్గర 40.1 శాతం సంపద ఉన్నది. అల్పాదాయా వర్గాలైన పేదలు 50శాతం మధ్యతరగతి వర్గాల వారు 40 శాతం వారి సంపద క్రమంగా దేశంలో తగ్గిపోతున్నది. పేదలు నిరుపేదలుగాను ధనికులు ధనవంతులుగా మారుతున్నారు. 1990 మధ్యకాలంలో ఇద్దరే ఇద్దరు ఉన్న మన బిలియనీర్లు. ప్రస్తుతం 200 మందికి చేరారు. ఆనాడు ఈ ఇద్దరు బిలియనీర్ల ఆస్తులు విలువ 3.2 బిలియన్ డాలర్లు మాత్రమే. నేడు ఉన్న 200 బిలియనీర్ల ఆస్తుల విలువ 954 బిలియన్ డాలర్లు. ఈ విధంగా దేశ సంపద కొంతమంది చేతుల్లోకి పోవడంవలన ఆదాయ అసమానతలు పెరిగి మానవాభివృద్ధి కుంటుపడింది. అందుకే నేడు ప్రధానమంత్రి గరీబ్‌కళ్యాణ్ అన్న యోజనపథకంకింద 81.35కోట్ల మందికి ఐదుకిలోల బియ్యం ఉచితంగాకల్పించే పరిస్థితి ఏర్పడింది. పేదలకు ఉద్యోగతను కల్పించకుండా ఆదాయకల్పన చేయకుండా ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయి. పేదల జీవనం సాగాలంటే ఉచితాలే గతయ్యాయి. ●

# లూటుకుర్రు శ్రీ పళ్లాలమ్మ వారి ఆలయంలో అష్టోత్తర శత కలశ పూజ.

**మామిడికుదురు.మే19 ప్రభాతవార్త.**

మామిడికుదురు మండలం లోని లూటుకుర్రు గ్రామంలో బోనం వారి మెరక నందు వేంచేసియున్న శ్రీ పళ్లాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా ఆదివారం అష్టోత్తర శత కలశ పూజ నిర్వహించారు.వేద మంత్రాలు భక్తుల కోలాహలం నడుమ ఈపూజా కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి. ముత్తైదువులచే అమ్మవారికి సామూహిక కుంకుమార్చన వివిధ పుష్ప ఫలార్చనలు ఘనంగా జరిపించారు.బ్రహ్మశ్రీ పూజ్యం జగన్నాధ శర్మ ఆధ్వర్యంలో శ్రీ గణపతి,శ్రీ మహాకాళీ లక్ష్మి సరస్వతి,ఆది మూలా శాంతి హోమాదులు,పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలు కమనీయంగా జరిపించారు. భక్తులకు భారీ స్థాయిలో అన్న సమారాధన ఏర్పాటు చేశారు.జాతర మహోత్సవాల సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని బెంగళూరు పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.



# సీతారామ క్షేత్రం లో... ఏకాదశి పూజలు...

**రాజమహేంద్రవరం మే 19, ప్రభాతవార్త**

మండపేట సీతారామ క్షేత్రంలో వేంచేసియున్న శ్రీ సీతారామ దివ్య క్షేత్రం లో శనివారం ఏకాదశి పర్వదిన సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు.శ్రీ సీతారామ చంద్రుల వారికి అభిషేకాలు నిర్వహించారు.ఆలయ అర్చకులు వరదాచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వ హించారు . ఆలయ నిర్వాహకులు మల్లిపూడి గణేష్ , మల్లిపూడి కొండయ్య కుటుంబ సభ్యులు నేతృత్వంలో విశేష అభిషేకాలు నిర్వహించారు .భక్తుల గోత్ర నామాలతో శ్రీ స్వామివారికి పూజాభిషేకాలు నిర్వహించారు. తీర్థ ప్రసాదలు పంపిణీ చేశారు



# కళ్యాణం.. కమనీయం..





- ఘనంగా శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ భావనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం
- గరుడ వాహనంపై స్వామివారి తిరువీధి ఉత్సవం
- ఎదుర్కోలు ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

**కాకినాడ రూరల్,మే 19(ప్రభాత వార్త):**

రూరల్ మండలం సర్పవరం క్షేత్రంలో స్వయంభు గా కొలువుతీరిన శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ భావనారాయణ స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల వైకుంఠం గా జరిగింది. ఉదయం స్వామివారికి, అమ్మ వారికి పంచామృతా అభిషేకం, నూతన వస్త్రాలతో విశేషాలంకరణ , అర్చన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని గరుడ వాహనంపై గ్రామంలో తిరువీధి ఉత్సవంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం దేవస్థానంలో ఎదుర్కోలు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితులు వాడపల్లి కృష్ణమాచార్యులు, పెద్దింటి వెంకటాచార్యులు, బిక్కోలు కిరణ్ శాస్త్రోక్తంగా కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు. భక్త సందోహం నడుమ కన్నుల పండుగగా స్వామి కళ్యాణం జరిగింది. ఆలయ ప్రాంగణమంతా జై శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ భావనారాయణ గోవిందా అను నామంతో మారుమరోగింది.గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలువకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి జొన్నాడ భీమశంకరం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు , దేవస్థానం సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక తవ్వకాలకు పాల్పడకుండా పటిష్ట నిఘా ఏర్పాటుచేయాలి

**రావులపాలెం (ఆత్రేయపురం) మే 19 (ప్రభాతవార్త) :**

ఇటీవల సుప్రీం కోర్టు, జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ జారీ చేసిన ఆదేశాల మేరకు అక్రమ ఇసుక తవ్వకాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులు ఆదేశించారు. ఆదివారం స్థానిక మండల పరిధిలోని నార్కేడిమిల్లి గ్రామంలో ఇసుక ర్యాంపును ఆయ న అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక ర్యాంపు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండడంతో ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ర్యాంపుకు సంబంధించి సరిహద్దులను పటిష్టంగా ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం రాంపులో ఎటువంటి ఇసుక ఆపరేషన్ లేవని, పోలీస్ అధికారులు రాత్రి సమయంలో అక్రమ ఇసుక తవ్వకాలకు ఎవరు పాల్పడకుండా పటిష్ట నిఘా ఉంచాలన్నారు. అదేవిధంగా స్థానికంగా నివసించేవారు తమ తమ గృహ నిర్మాణ అవసరాలకు ఇసుకను అనుమతి లేకుండా ఎట్టి పరిస్థితులలోనూ తీసుకుని వెళ్లడానికి వీలు లేదని ఆయన స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా అక్రమ ఇసుక తవ్వకాలను నిలువరించాలనే సుప్రీంకోర్టు, జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు స్పష్టంగా ఉన్న దృష్ట్యా అధికారులు అక్రమ ఇసుక తవ్వకా లకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవ హరించాలన్నారు. సహజ పర్యావరణానికి నష్టం వాటిల్లకుండా అక్రమ తవ్వకాలపై ఫిర్యాదులు అందితే వెంటనే తగు చర్యలు గైకొని నిరోధానికి పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి జిల్లాలో పోలీసులు, వివిధ శాఖల అధికారులతో త్వరలో కమిటీ ఏర్పాటు చేసి ఎన్జీటీ తీర్పునకు విరుద్ధంగా జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలు ఆపే బాధ్య తలను ఈ కమిటీకి అప్పగించ నున్నదన్నారు. ఈ కమిటీ క్రమం తప్పకుండా పర్యటించి అక్రమ తవ్వకాలు జరగకుండా పర్య వేక్షించనున్నదన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దారు వెంకట రామయ్య, జలవనరుల శాఖ, మైనింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు



# వైభవంగా శ్రీ వీణా శ్యామలాంబ కల్యాణ మహోత్సవం..

**అంబాజీపేట, మే 19, ప్రభాతవార్త..**

అంబాజీపేట పెద్ద వీధిలోని శ్యామలానగర్ లో వేంచేసిఉన్న శ్రీ వీణా శ్యామలంబ సమేత చంద్రశేఖర స్వామివారి కల్యాణ మహోత్సవం ఆదివారం రాత్రి ఎంతో వైభవంగా జరిగింది.అలాగే మాచవరంలో వేంచేసియున్న శ్రీ పార్వతీ సమేత కందుల మల్లేశ్వర స్వామివారి కల్యాణం ఎంతో వైభవంగా బెహరా సుబ్రహ్మణ్యం దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి జరిగింది. శ్రీ వీణా శ్యామలాంబ అమ్మవారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.



# థాయిలాండ్ఓపెన్ విజేతగా సాత్విక్-చిరాగ్ జోడీ.

**అమలాపురం,మే19,ప్రభాతవార్త**

థాయిలాండ్ ఓపెన్ డబుల్స్ టైటిల్ విజేతగా భారత బ్యాడ్మింటన్ జోడీ సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి నిలిచారు. ఫైనల్లో చైనాకు చెందిన చెన్ బోయాంగ్%-%లియూ యీపై 21-15, 21-15 తేడాతో గెలుపొందారు. దీంతో వరల్డ్ నంబర్ 1 ర్యాంకును తిరిగి పొందారు. వీరికి ఇది రెండో థాయిలాండ్ ఓపెన్ టైటిల్. అమలాపురం కి చెందిన రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్ టైటిల్ సాధించడంపట్ల స్థానికులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.




# అంగరంగ వైభవంగా శ్రీ సత్యదేవుని దివ్య కళ్యాణం

- స్వామి దేవేరి కళ్యాణంతో మురిసిన రత్నగిరి
- కళ్యాణానికి హాజరైన ప్రముఖులు
- వీక్షించి తరించిన వేలాది భక్తజనం
- 8 కౌంటర్ లు ద్వారా తలంబ్రాలు పంపిణీ
- పట్టు వస్త్రాల సమర్పించిన కమిషనర్. సత్యనారాయణ

**అన్నవరం శంఖవరం మే 19 ప్రభాత వార్త**

భువనమోహన రూపుడైన సత్యదేవుని దివ్య కళ్యాణం ఆదివారం రాత్రి రత్నగిరిపై భక్తజన నేత్రానందం అంగరంగ వైభవంగా నయనానందకరం ఆనందకరంగా జరిగింది. వరాలిచ్చే దేవుడు వరుడై అనంతలక్ష్మి అమ్మవారిని పరిణయమాడిన వేళ ప్రకృతి పరవశించింది. రత్నగిరి పులకించింది మంగళ వాయిద్యాలు వేదమంత్రాలు సుగంధభరిత పుష్ప పరిమాణాలతో రత్నగిరి దివ్య క్షేత్రం అనువనువున కళ్యాణ శోభతో శోభిలింది. కళ్యాణోత్సవంలో భాగంగా ఉదయం అంకురార్పణతో విగ్నేశ్వరపూజ పుణ్యా హవచనం , నాంది దేవత పఠణ నిర్వహించిన అర్చకులు ధ్వజారోహణం చేసి గరుడ విభాగం ఎగరవేసి కళ్యాణానికి ముక్కోటి దేవతలను ఆహ్వానించారు. సాయంత్రం నాలుగు గంటలకు స్వామివారికి సువర్ణ యజ్ఞోపవీతం అమ్మవారి మంగళ సూత్రాలు సాంప్రదాయబద్ధంగా మేళతాళాలు మంత్రోచ్ఛారణల నడుమ బ్రాహ్మణుని ఇంటి నుంచి తీసుకొచ్చారు. రాత్రి 7 గంటలకు బాజాభజంత్రీలు వేద మంత్రోచ్చారణల నడుమ స్వామి వారు వెండి గరుడ వాహనంపై అమ్మవారు గజ వాహనంపై సీతారాములు వెండి పల్లకి యందు గ్రామోత్సవం నిర్వహించి కళ్యాణ వేదిక వద్దకు చేరుకున్నారు సర్వ శిల్ప కళా శోభితమై వివిధ పరిమలాల పుష్పాలతో దీపాలంకరణతో సర్వాంగ సుందరంగా అలంకరించిన శాశ్వత కళ్యాణ వేదికపై స్వామి అమ్మవార్ల కూర్చోబెట్టారు మరో వేదికపై క్షేత్రపాలకులైన, పెండ్లి పెద్దలు సీతారాములను వేదికపై ఆశీనులు గావించి అర్చక స్వాములు కళ్యాణ తంతుకు శ్రీకారం చుట్టారు. ముందుగా గణపతి పూజ పుణ్యాహవచనం కన్యా వరుణులు జరిపి, అనంత లక్ష్మి అమ్మవారితో మంగళ గౌరీ పూజ జరిపించారు. స్వామి అమ్మవార్ల వంశ వృక్షాన్ని వివరించే ప్రవరను వేద పండితులు పఠించారు. దిజ త్వాన్ని ప్రసాదించే సువర్ణ మంత్ర పూర్వకంగా స్వామికి అలంకరణ చేశారు . శ్రీ చరణుని పాదాలను పవిత్ర జలాలతో కడిగి పాద ప్రక్షాళన కార్యక్రమం జరిపారు మధుపర్క ప్రశన జరిపి మధుపర్కాలు స్వామికి ధరింపజేశారు చతుర్వేద పండితులు దేశ కాలమాన పరిస్థితులు వివరించి మహాసంకల్పని చూర్ణిక మంత్రాలు పఠించారు. సుముహూర్త వేళ భక్త రక్షణలో ఒకరికి ఒకరు బాసటగా ఉండాలంటూ జిలకర బెల్లం మిశ్రమాన్ని స్వామి అమ్మవార్ల ఒకరి శిరస్సుపై మరొకరు ఉంచారు. అమ్మవారి దివ్య తేజస్సు ప్రసాదించే యాగచ్చి ద్రాభిషేకాన్ని నిర్వహించిన అనంతరం భక్తజన గోవింద నామ స్మరణ మధ్య మాంగల్యం తంతునానేనా లోక రక్షణ హేతునా అంటూ స్వామి అమ్మ వారి మెడలో మూడుముళ్లు వేసే ముందు మంగళసూత్రాన్ని భక్తులంతా దర్శించుకునే లా చూపించారు ఈ మంగళసూత్రాన్ని భక్తులంతా దర్శించి తరించారు. అనంతరం మాంగల్యధారణ గావించారు. భక్తులకు నేత్రానందం గా స్వామి



అమ్మవార్లు ఒకరి తలపై మరొకరు మంచి ముత్యాల తలంబ్రాలు వేసుకుంటూ వేడుక కలిగించారు. పట్టు పీతాంబరాలు విశేష ఆభరణాల్లో తో నుదుటిన కళ్యాణ తిలకం బుగ్గన

చుక్క తో స్వామి అమ్మవార్ల దివ్యతేజస్సుతో భక్తులకు దర్శనం ఇచ్చారు ఈ కళ్యాణాన్ని వీక్షించేందుకు అధిక సంఖ్యలో భక్తులుతరలి వచ్చారు. పట్టు వస్త్రాలు సమర్పించిన కమిషనర్ ,కలెక్టర్సత్యదేవని బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని స్వామి అమ్మవార్లకు దేవాదాయ శాఖ. కమిషనర్ సత్యనారాయణ, కలెక్టర్ నివాసే పట్టు వస్త్రాలు సమర్పించారు

దేవస్థానం తరుపున కార్యనిర్మాణ అధికారి కే రామచంద్ర మోహన్ చైర్మన్ ఐవి రోహిత్ లో స్వామి వారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు మంచి ముత్యాల తలంబ్రాలను అందజేశారు

ట్రస్ట్ బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమాన్ని ప్రధానార్చకులు తదితరులు నిర్వహించారు కళ్యాణం అనంతరం 8 ప్రత్యేక కౌంటర్ లు ద్వారా స్వామి వారి తలంబ్రాలు ముత్యాలు పంపిణీ చేశారు . పలువురు ప్రముఖులు కళ్యాణం ఉత్సవంలో పాల్గొన్నారు.విస్తృత ఏర్పాట్లు

స్వామివారి కళ్యాణం తిలకించేందుకు విచ్చేసిన భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు వేడుకలకు దూరంగా ఉన్న భక్తులంతా కళ్యాణాన్ని తిలకించేందుకు స్క్రీన్లు ఏర్పాటు చేశారు. భద్రతకు పోలీసు బలగాలను కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అత్యవసర వైద్యం 108 104 తో పాటు వైద్య శిబిరాలు అగ్నిమాపక కేంద్రం సిద్ధం చేశారు. కళ్యాణ వేదిక వద్ద మూడు గ్యాలరీని ఏర్పాటు చేసి కళ్యాణం తిలకించేందుకు ఏర్పాట్లు చేపట్టారు.

బస్సులు కొండ దిగువన పార్కింగ్ వాహనాలను కొండమీదకు అనుమతించకుండా జూనియర్ కళాశాలలో పార్కింగ్ చేసి దేవస్థానం బస్సులో భక్తులను కొండమీద తరలించారు. ప్రైవేటు కార్లను హరిహరసదన వైపు మళ్ళించి ప్రజాప్రతినిధులు ట్రస్ట్ బోర్డ్ సభ్యులకు ప్రకాష్ సదన్ వద్ద పార్కింగ్ కల్పించారు.అడుగడుగునా బందుబస్తు సత్యదేవుని కళ్యాణానికి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సుమారు 300 మంది పోలీసులను ఏర్పాటు చేసి కళ్యాణం లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పత్తిపాడు సిఐ నేతృత్వంలో అన్నవరం ఎస్సై కిషోర్ లు పర్యవేక్షించారు

# ఘనంగా వెంకటేశ్వర స్వామి వారి తీర్థ మహోత్సవం..

## అలరించిన కోలాటం నృత్య ప్రదర్శనలు,గారడి..

**అంబాజీపేట, మే 19, ప్రభాతవార్త..**

అంబాజీపేట కొర్లపాటివారిపాలెంలో వేంచేసియున్న భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తీర్థ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. స్వామివారిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పోటెత్తారు. స్వామివారి దర్శనానికి, తీర్థంనకు విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ చేశారు. స్వామివారి కల్యాణం తీర్థ మహోత్సవాలను పురస్కరించుకుని ఆలయంతోపాటు, ఆలయ ప్రాంగణం వివిధ రకాల విద్యుత్తు కాంతులతో మిరిమిట్లు గొలిపింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కోలాటం నృత్య ప్రదర్శనలు, గారడీ ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థాన దాస సాహిత్య ఆధ్యాత్మిక గురువు ఈశ్వర్ ఆధ్వర్యంలో స్థానిక కొర్లపాటివారిపాలెంకు చెందిన శ్రీ వెంకటేశ్వర కోలాట భజన మండలి ఆధ్వర్యంలో సుమారు 100 మంది మహిళలు, బాలికలు, చిన్నారులచే నిర్వహించిన కోలాటం నృత్య ప్రదర్శన ప్రత్యేకతను సంతరించుకుంది.





# లక్ష్యాన్ని సాధించాలంటే కష్టపడి చదవాలి.

**మామిడికుదురు.మే19 ప్రభాతవార్త.**

విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే కష్టపడి చదవాలని పెదపట్నంలంక సర్పంచ్ సుందరనీడి చిన్ని,ఎంపీటీసీ కొమ్ముల జంగమయ్య పేర్కొన్నారు. ఆదివారం పెదపట్నంలంక గ్రామానికి చెందిన గిడుగు శ్రీరామదుర్గ 2024 పదవ తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది.ఈసందర్భంగా శ్రీ రామదుర్గ ను గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలు పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘనంగా సన్మానించారు.ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రహానోపాధ్యాయుడు కె.హరినాథ్,పిఎంసి ఛైర్మన్ గిడుగు విజయ నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమ్మేళనం...

## - కార్యకర్తలు చేతుల మీదుగా మాజీ ఎమ్మెల్యే పిల్లి దంపతులకు ఘన సత్కారం

**కాకినాడ రూరల్, మే 19( ప్రభాత వార్త ):**

కాకినాడ రూరల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఆదివారం సాయంత్రం రూరల్ మండలం సర్పవరం జంక్షన్ సమీపంలో ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి నియోజక వర్గంలో రెండు మండలాల, గ్రామాల నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొని మాజీ ఎమ్మెల్యే పిల్లి దంపతులను గజమాలతో ఘనంగా సత్కరించారు.గత ఐదు సంవత్సరాలుగా ప్రతిపక్షం లో ఉండి పాలక పార్టీ పెట్టిన అనేక ఇబ్బందులను ఎదుర్కొని నిలబడ్డమని రూరల్ నియోజకవర్గానికి తమ నాయకుకు పిల్లి సత్యనారాయణ మూర్తి, అనంతలక్ష్మి దంపతులకు సీటు వస్తుందని ఆశించామని, రాష్ట్ర పెద్దల నిర్ణయం మేరకు రూరల్ సీటు జనసేన కు కేటాయించారని, పార్టీ పెట్టిన నాటి నుండి దాదాపు నాలుగు దశాబ్దాలుగా సైకిల్ గుర్తు లేకుండా ఎన్నికలకు వెళ్లిన ఈ ఎన్నికలు చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుని జనసేన అభ్యర్ధి గెలుపుకు కృషి చేశామన్నారు. రానున్నది ఉమ్మడి ప్రభుత్వం మనదేనని, చంద్రబాబు ముఖ్యమంత్రి కాబోతున్నారని , గతం వలే మన గ్రామాలను మళ్ళీ అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ఏకకంఠంతో నినాదాలు చేసారు.సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు, నాయకులు, క్లస్టర్ ఇన్చార్జలు, వివిధ పదవులు నిర్వహించిన మాజీ నేతలు మాట్లాడుతూ రూరల్ నియోజక వర్గం లో కూటమి అభ్యర్ధి గెలుపుకు అహర్నిశలు కృషి చేసిన పిల్లి దంపతులకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించాల్సిన అవసరం పార్టీ పెద్దలకు ఉందని, ఈ నియోజవర్గంలో పార్టీ భవిష్యత్తు, కార్యకర్తల బలోపేతానికి ఒక సృష్టమైన పదవి పిల్లి దంపతులకు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ నియోజక వర్గంలో ప్రతీ ఒక్కరూ మమ్మల్ని మీ కుటుంబ సభ్యులు గా చూస్తారు కాబట్టే మేము ఈ స్థాయిలో ఉన్నామని మీ ప్రేమాభిమానాలు రానున్న రోజుల్లో కూడా మాపై ఉండాలని మీకు



తోడుగా అన్నివేళలా ఉండటానికి మేము సిద్దంగా ఉంటామని అన్నారు. పొత్తులో భాగంగా మనకు సీటు రాకపోయినా అధినేత చంద్రబాబు, నియోజక వర్గంలో మా మాటపై నమ్మకంతో జనసేన గెలుపుకు కృషి చేసిన ప్రతీ కార్యకర్త, నాయకులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని, రానున్నది చంద్రబాబు ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వస్తుందని, కష్ట పడ్డ ప్రతీ కార్యకర్తను, నాయకులను ఆయా గ్రామాలను భాగస్వామ్యం చేస్తూ అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు కోరుకొండ ఎస్సై .డి. ఆనంద్ కుమార్

**కోరుకొండ ఏప్రిల్ 19 ప్రభాత వార్త**


రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు - 2024 అనంతరం పరిణామాలలో జరుగుతున్న ఘర్షణలు, అల్లర్లు, హింసాయుత సంఘటనలను దృష్టిలో పెట్టుకొని, శ్రీయుత జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ గారుల ఆదేశాల మేరకు, మండలంలో ఉన్న అన్ని పెట్రోల్/డీజిల్ బంకులలో విడిగా టిన్నులు/డ్రమ్ములు/బాటిల్స్ లలో పెట్రోల్ అమ్మట పూర్తిగా నిషేధించడం జరిగింది.కావున మండలంలో ఉన్న పెట్రోల్/డీజిల్ బంకుల యాజమాన్యం జిల్లా అధికారుల ఉత్తర్వులు తూ.చ.తప్పకుండా పాటించాలని కోరుచున్నాము.ఉత్తర్వులను ఉల్లంఘించిన యెడల, వెంటనే బంకుల లైసెన్స్ లు కూడా రద్దు చేయబడును. అదేవిధముగా గ్రామాలలో చిన్న చిన్న బడ్డికొట్టులలో బాటిల్స్ లో పెట్టి పెట్రోల్/డిజల్ అమ్మట పూర్తిగా నేరం. అటువంటి వారిపై కఠినమైన కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.అదేవిధముగా మండలంలో ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అన్ని రకాల బాణాసంచా తయారీ/హోల్ సేల్ దుకాణాల్లో కూడా బాణాసంచా సామగ్రి అమ్మట, కనుగోలు చేయుట నిషేధించడం జరిగింది.అదేవిధముగా కార్యక్రమం ఏదైనా కూడా బాణసంచా కాల్చుట నేరం. బాణాసంచా కాల్చిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అదేవిధముగా మోటార్ సైకిల్స్ కి ఎక్కువ శబ్దం వచ్చే సైలెన్సర్ల్ అమర్చిన/తీసివేసిన మెకానిక్ లపై, అటువంటి ఎక్కువ శబ్దం వచ్చే సైలెన్సర్ల్ అమర్చిన/తీసివేసిన మోటార్ సైకిల్స్ ను వేసుకొని రోడ్లపై తిరిగే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవడంతో పాటు, మోటార్ సైకిల్స్ ను స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది.మండలంలో ఎవరి వద్దనైనా అనుమానాస్పదంగా పేలుడు పదార్థాలు, మారణాయుధాలు కలిగి ఉన్నా, రవాణా చేసినా, దాచి ఉంచినా సదరు వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.కావున మండలంలో ఉన్న ప్రజలు, సామజిక కార్యకర్తలు ఎవరైనా పైన చెప్పిన నిభందనలను ఉల్లంఘించిన వారి సమాచారం అందించినచో, సమాచారం ఇచ్చిన వ్యక్తి వివరాలు గోప్యంగా ఉంచబడును.

# గండేపల్లి లో ఘనంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణం

**గండేపల్లి మే 19 (ప్రభాతవార్త):**



గండేపల్లిలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు ఆదివారం స్వామివారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవాన్ని నేమాల అప్పారావు,రాఘవ దంపతులు పీటల మీద కూర్చుని కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్చారణలు భక్తుల గోవింద నామస్మరణల మధ్య స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు.తొలుత స్వామి,అమ్మవార్లను పట్టు వస్త్రాలు,ఆభరణాలతో అలంకరించి,రంగురంగుల పూలతో అలంకరించిన వేదిక పైన ఆసీనులను చేసి శాస్త్రోక్తంగా పుణ్యావాచనం,కంకణ ధారణ రక్షాబంధన్, పాదపక్షాళన, జీలకర్ర బెల్లం వంటి కళ్యాణ తంతును నడిపించారు.భక్తుల గోవింద నామ స్మరణ మధ్య వేద పండితులు కల్యాణాన్ని జరిపించారు.అనంతరం తలంబ్రాలు ఘట్టం నిర్వహించారు. కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణాన్ని కనులారా తిలకించి పరవశించిపోయారు.దీంతో ఆలయమంతా భక్తుతో సందడి నెలకొంది.కళ్యాణ అనంతరం భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కళ్యాణ మహోత్సవం ఐదు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తామని ఉదయం సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆఖరి రోజున స్వామివారి ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.



# రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**రావులపాలెం, మే 19 (ప్రభాతవార్త) :**

రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు జరుగుతున్నట్లు ప్రిన్సిపాల్ పి.గోపాలకృష్ణ తెలిపారు. అడ్మిషన్ పొందగోరే విద్యార్థులకోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద అప్లికేషన్ తో పాటు సంబంధిత జిరాక్స్ కాఫీలను జత చేసి కళాశాల ఆఫీస్ అందజేయాలని సూచించారు. దరఖాస్తులు స్వీకరించేందుకు చివరి తేదీ మే 30 అన్నారు. కళాశాలలో లో చేరగోరే విద్యార్థిని, విద్యార్థులు ఫీజు , ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు తమ తలిదండ్రులను తీసుకుని జూన్ 1 తేదీన కళాశాలకు రావాలని తెలిపారు.




# పుచ్చలపల్లి వర్ధంతికి పండ్లు పంపిణీ

**అమలాపురం,మే19,ప్రభాతవార్త**

పీడిత ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా యుటిఎఫ్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఏరియా హాస్పిటల్ లో రోగులకు, వృద్ధులకు, గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ జ్యోతిబసు మాట్లాడుతూ సుందరయ్య దేశం గర్వించదగిన ఆదర్శ నాయకుడని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం అనేక సూచనలు సలహాలు చేసిన వ్యక్తిని ప్రస్తుతించారు.అనేక సేవా కార్యక్రమాలు చేసినటువంటి మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పెంకే వెంకటేశ్వరరావు, ఎంటివి సుబ్బారావు,కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందర్ మాల్యాద్రి,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు,సిఐటియు జిల్లా కార్యదర్శి జి. దుర్గాప్రసాద్, యుటిఎఫ్ నాయకులు జి సురేంద్ర మురళీ శివకుమార్, బిఎన్ వెంకటేశ్వరులు, శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు



# జెఇఇ బి ఆర్క్, బి ప్లాన్ ఫలితాలలో తిరుమల విద్యార్థుల హవా

## -ఓపెన్ కేటగిరిలో ఆల్ ఇండియా మొదటి ర్యాంక్

## -తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమల రావు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో మే 19 (ప్రభాతవార్త):**

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్టాత్మక జెఇఇ మెయిన్ బి.ఆర్క్.బి ప్లాన్ ఫలితాలలో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ కాతేరు తిరుమల ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యద్భుత ఫలితాలు సాధించి బి ప్లానింగ్ విభాగంలో ఓపెన్ కేటగిరీలో ఆల్ ఇండియా మొదటి ర్యాంక్ ను కె సాకేత్ ప్రణవ్ సాధించి మరోసారి తిరుమల విద్యార్థులు తమ సత్తా చాటారని తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా మొదటి ర్యాంకు తో పాటు వివిధ కేటగిరీలలో జాతీయస్థాయిలో తమ విద్యార్థులు కే.జే.వెంకట సాయి రెండవ ర్యాంకు, పప్పు దినేష్ 8వ ర్యాంకు, కె.వి సత్య నీలచలం ఎనిమిదవ ర్యాంకు,ఎంఎస్ మణికంఠ 15వ ర్యాంకు, ఎం జి వెంకట మహేష్ 15వ ర్యాంకు, జిఎన్ వెంకట సాయి కృష్ణ 18 వ ర్యాంకు, ఎన్ రాజీవ్ 21 ర్యాంకు సాధించటం తో పాటుగా 23,24,25, 26,31,32,36,44,50.. ర్యాంకులు సాధించారని ఆయన తెలిపారు.బి ఆర్క్ విభాగంలో వివిధ కేటగిరీలలో జాతీయ స్థాయిలో తాటిపాక ఆదిత్య నాల్గవ ర్యాంకు, కె సాకేత్ ప్రణవ్ ఐదవ ర్యాంకు, కేజే వెంకట సాయి 5వ ర్యాంకు, పప్పుల దినేష్ 14 ర్యాంకు,జిఎన్ వెంకట దుర్గా సాయి 17వ ర్యాంకు సాధించటంతో పాటుగా 21,27,35,36, 43 ర్యాంకులు సాధించారని ఆయన తెలిపారు.ర్యాంకులు సాధించిన విద్యార్థులను తిరుమల విద్యాసంస్థల డైరెక్టర్ నున్న సరోజినీ దేవి,అకాడమిక్ డైరెక్టర్ జి సతీష్ బాబు, ప్రిన్సిపాల్ వి శ్రీహరి లతో కలిసి ఆయన అభినందించారు.




# ఘనంగా శ్రీ రాజగోపాల స్వామివారి కల్యాణ మహోత్సవం

**పి గన్నవరం మే 19 ప్రభాతవార్త**



పి. గన్నవరం మండలంలోని లంకల గన్నవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రాజగోపాల స్వామివారి ఆలయ సన్నిధిలో స్వామివారి కళ్యాణ మహోత్సవం ఆదివారం రాత్రి ఘనంగా భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అర్చకులు ఖండవిల్లి కృష్ణమాచార్యులు, నారాయణ ఆచార్యులు, మారుతి ఆచార్యులు వేదమంత్రాలు నడుమ స్వామివారి కల్యాణ పూజ కైంకర్యాలను నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖులు ఈ స్వామివారి కల్యాణ వేడుకలకు హాజరై స్థానిక భక్తులతో కలిసి స్వామివారి కల్యాణ వేడుకలను తిలకించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బ్రహ్మశ్రీ యర్రప్రగడ రామకృష్ణ శర్మ పాల్గొని మాట్లాడుతూ అయోధ్యలో చేపట్టిన బాల రాముని విగ్రహ ప్రతిష్ట మహోత్సవం దేశ చరిత్రలోనే సరికొత్త అధ్యయనం అని అన్నారు. బాల రాముని విగ్రహ ప్రతిష్ట తర్వాత భారత దేశ కీర్తి మరింత పెరిగింది అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందుత్వానికి భారతదేశం గర్భగుడి వంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా యువతులు ఆధ్యాత్మిక గీతాలాపన, కోలాటం నృత్య ప్రదర్శన, భరతనాట్య ప్రదర్శన, గ్రామోత్సవా నిర్వహించారు. అదేవిధంగా కళ్యాణానికి ముందు స్వామివారిని భక్తులు గ్రామంలో ఊరేగించి బ్రహ్మోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యుడు డొక్కా నాథ్ బాబు, మాజీ సర్పంచ్ డొక్కా ప్రభాకర్ మూర్తి, మిర్తిపాటి రామం, ప్రముఖ సాఫ్ట్వేర్ ఇంజనీర్ గొల్లపల్లి ఫణీంద్ర, హై కోర్టు లయర్ కొల్లూరు సతీష్ శర్మ, టీటీడీ అర్చకులు ఆదిరాజు నరసింహమూర్తి పాల్గొన్నారు.



# స్ట్రాంగ్ రూమును సందర్శించిన పిఠాపురం ఆర్వో

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, మే 19, ప్రభాత వార్త**



పిఠాపురం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి.. ఆదివారం కాకినాడ జేఎన్టీయూ డా.బీఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలోని ఈవీఎంలు ఇతర ఎన్నికల సామాగ్రి భద్రపరిచిన స్ట్రాంగ్ రూమును సందర్శించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు స్ట్రాంగ్ రూముకు వెళ్లి అక్కడి భద్రతను పర్యవేక్షిస్తునట్లు ఆయన తెలిపారు.

# జిల్లాలో ఇసుక రీచ్ లని పరిశీలించిన సమన్వయ శాఖల అధికారులు

## ఓపెన్ రీచేస్ పరిశీలించి నిర్వాహకులకు అవగాహన కల్పించిన కలెక్టర్

## వంతెన లకి 500 మీటర్ల పరిధిలో త్రవ్వకాలు జరపకుండా చర్యలు - కలెక్టర్ మాధవీలత

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, మే 19, ప్రభాత వార్త**



ఇసుక త్రవ్వకాలు నేపథ్యం లో ఓపెన్ రీచేస్, బోట్స్ మ్యాన్ సొసైటీ, డ్రెజ్జింగ్ పనుల పై వస్తున్న ఫిర్యాదుల మేరకు అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటన చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత తెలియ చేశారు. ఆదివారం సాయంత్రం సుమారు నాలుగు గంటల పాటు కడియం, పెరవలి నిడదవోలు, తాళ్లపూడి, కొవ్వూరు మండలాల్లోని ఇసుక రీచ్ లను అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీ లత మాట్లాడుతూ, గోదావరి నది ప్రాంతంలో ఇరిగేషన్ శాఖ అధికారులు అనుమతితో త్రవ్వకాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఇరిగేషన్ అధికారులు 3 కిమి నుంచి 12 కిమీ వరకు అనుమతులు మంజూరు చెయ్యడం జరిగిందన్నారు. అయితే ఎవ్వరూ కూడా వంతెనలకు 500 మీటర్ల పరిధిలో ఎటువంటి త్రవ్వకాలను జరపడం లేదని తెలిపారు. ఇంజనీరింగ్ అధికారులు ప్రతి రోజూ పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. హై కోర్టు వారి ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో పర్యటన చేసినట్లు తెలిపారు. ఓపెన్ రీచేస్ వద్ద గోదావరి నది ప్రాంతంలో వాహనాలను వాడకూడదు అని అంశం అమలు ఉందని తెలిపారు. అయితే ఈ నేపథ్యంలో ట్రిపర్లు, ప్రోక్సినర్ ల ఉప యోగిస్తున్నట్లు దృష్టికి రావడం తో వాటినీ సీజ్ చేసినట్లు మాధవీలత తెలియ చేశారు. బోట్స్ మ్యాన్ సొసైటీ వారు కూడా డ్రేజ్జింగ్ చెయ్యకూడదని, అయితే డ్రెజ్జింగ్ కోసం అనుమతులు పొందిన వారు మాత్రమే చేసుకోవచ్చునని అన్నారు. ఇసుక డంప్పింగ్ చేసిన ప్రాంతాల్లో ఆ విధంగా డ్రీజ్జింగ్ చేసిన ఇసుకను బోట్స్ మ్యాన్ సొసైటీ ద్వారా అమ్మకాలు చేసుకునే, వాహనాలు ద్వారా రవాణా చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. స్టాక్ పాయింట్స్ వద్ద వాహనాలు ఉపయోగించుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఓపెన్ రీచేస్ అధికారులతో కలిసి పర్యటన చేసి, ఓపెన్ రీచేస్ లకీ అనుమతులు ఇచ్చిన వారికి ప్రభుత్వ ఉత్తర్వులను, నియమ నిబంధనలను తెలియ చెయ్యడం జరిగిం దన్నారు.కలెక్టర్ పర్యటించిన ప్రాంతాలు కడియం మండలం బుర్రిలంక- వేమగిరి ఓపెన్ ఇసుక రీచ్ పెరవలి మండలానికి చెందిన తీపర్రు-ఉసులుమర్రు పెండ్యాల- కానూరు, నిడదవోలు మండలానికి చెందిన పందలపర్రు కొవ్వూరు మండలం కుమారదేవం- చిడిపి తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం - బల్లిపాడు కలెక్టర్ వెంట రాజమండ్రీ డివిజన్ లో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, ఆర్డీవో ఏ. చైత్ర వర్షిణి , మైన్స్ ఏ డీ ఎమ్..సుబ్రహ్మణ్యం , సెబి అధికారి వి. సోమశేఖర్, గ్రౌండ్ వాటర్ డీ డి వై. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి డి రాంబాబు, ఇరిగేషన్ అధికారి ఆర్. కాశీ విశ్వేశ్వర రావు, తదితరులు కొవ్వూరు డివిజన్లో సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్రాలలో కుటమిదే విజయం

## : బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, మే 19 ప్రభాతవార్త**



కేంద్రంలో ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ మూడోసారి ముచ్చటగా ప్రమాణ స్వీకారం చేస్తారని రాష్ట్రంలో 130 పైగా స్థానాలలో కుటమి విజయం సాధిస్తుందని రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి పార్లమెంటు నుండి భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అత్యధిక మెజారిటీతో విజయదుందుభి మోగించబోతున్నారని అమలాపురం పార్లమెంటు నుంచి గంటి హరీష్ మాధుర్ ప్రజా మద్దతుతో అత్యధిక మెజారిటీతో పార్లమెంటుకు పంపిస్తున్నామని అమలాపురం అసెంబ్లీ నుంచి అయితాబత్తుల ఆనందరావు గెలవడం జరుగుతుందని తెలిపారు రాష్ట్ర భవిష్యత్తు కోసం రాష్ట్ర యువత కోసం ఎన్నికల్లో ప్రజలు పెద్ద ఎత్తున తమ ఓటు హక్కుని వినియోగించుకునే అందుకు హైదరాబాదు లో స్థిరపడిన వారితో పాటు ఇతర ప్రాంతాల్లోని స్థిరపడిన వారు సంక్రాంతి పండగకు సొంత ఊర్లకు వచ్చిన దానికంటే మించి వచ్చారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు తెలిపారు 8 గంటలకు గమ్యస్థానానికి చేరవలసిన వారు ట్రాఫిక్ రద్దీ కారణంగా 10 నుంచి 12 గంటల సమయం తీసుకున్నప్పటికీ ఓపికతో వచ్చి కసితో ఓటు వేశారని అన్నారు హైదరాబాదులో ఎన్నికలు ఉన్నప్పటికీ రాష్ట్రంలో రాక్షసుదుని వదిలించుకోవాలని ఉద్దేశంతో ఎవరికి వారు తమ సొంత ఊర్లకు వచ్చి ఓటు వేశారన్నారు. ఒక హైదరాబాదు నుంచే కాకుండా విదేశాలలో స్థిరపడిన వారు తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాలలో స్థిరపడిన వారు కూడా తమ గ్రామాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో 50 వేలకు పైగా మెజారిటీతో గెలిచే అవకాశాలు ఉన్నాయని అన్నారు కుప్పంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు 60 వేల మెజారిటీతో విజయం సాధించబోతున్నారని తెలిపారు పిఠాపురంలో ఓటుకి 4 వేల నుండి 5వేల రూపాయలు వైసీపీ నేతలు పంచినప్పటికీ ఓటర్లు పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని కోరుకున్నారన్నారు. సత్తనపల్లి అసెంబ్లీలో మంత్రి అంబటి రాంబాబుపై కన్నా లక్ష్మీనారాయణ భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని అన్నారు గోదావరి జిల్లాలో వార్ వన్ సైడేనని కూటమి క్లీన్ స్లిప్ చేస్తుందని తెలిపారు. వైసీపీ తరపున పోటీ చేసిన ప్రముఖ నాయకులంతా ఈసారి ఓడిపోతున్నారని మోకా అన్నారు. జగన్మోహన్ రెడ్డి తల్లి పిన్నతల్లి ఇద్దరు చెల్లెలు ఆయన్ని ఓడించాలని కోరుచుంటే మహిళలు జగన్మోహన్ రెడ్డికి ఎందుకు మద్దతుగా ఓట్లు వేస్తారని ప్రశ్నించారు.

# ఈవీఎం స్ట్రాంగ్ రూముల భద్రతను ,కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన ఎన్నికల అధికారి జె.నివాస్, జిల్లా ఎస్ పి ఎస్. సతీష్ కుమార్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 19 ప్రభాతవార్త**

జేఎన్టీయూలో భద్రపరిచిన ఈవీఎం స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత, నిఘా వ్యవస్థకు సంబంధించిన , కౌంటింగ్ ఏర్పాట్లను, ఆదివారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్..జిల్లా ఎస్పీ ఎస్.సతీశ్ కుమార్ ఇతర ఎన్నికల అధికారులతో కలిసి పరిశీలించారు. పెద్దాపురం నియోజకవర్గానికి సంబంధించి జేఎన్టీయూ ఇండోర్ స్టడియంలో ఉన్న ఈవీఎం ల స్ట్రాంగ్ రూమ్ ను వారు పరిశీలించి అధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట , జిల్లా ఎస్పీ , పెద్దాపురం నియోజక రిటర్నింగ్ అధికారి , పెద్దాపురం ఆర్డీఓ జె .సీతారామారావు , ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జీవవైవిధ్యం-పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యం

## ఘనంగా జిల్లాస్థాయి పర్యావరణ పోటీలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,మే 19 ప్రభాతవార్త**

జీవవైవిధ్య పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ సంచాలకులు డాక్టర్ కె వి ఎస్ జి మురళీకృష్ణ అన్నారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి మరియు వృక్ష శాస్త్ర విభాగం పి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కాకినాడ వారి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి పర్యావరణ పోటీలు ఆదివారం నాడు స్థానిక పి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాలుగో తరగతి నుండి డిగ్రీ చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం, వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు జిల్లాలో ఉన్న 52 పాఠశాలలు కళాశాలలు నుండి 273 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నిర్వహించిన జీవవైవిధ్య అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జేఎన్టీయూ సంచాలకులు ప్రముఖ పర్యావరణవేత్త డాక్టర్ కె వి ఎస్ జి మురళీకృష్ణ మాట్లాడుతూ జీవవైవిధ్య పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని అన్నారు భారతదేశం జీవవైవిధ్య పరంగా అతి బలమైన దేశమని, ఇది ప్రపంచ దేశాలతో పోలిస్తే 17వ స్థానంలో ఉన్నదని తెలిపారు ఇక్కడ సుమారు 1200 పక్షి జాతులు, వివిధ జంతువులు ఉన్నాయన్నారు.ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త వై.శివ ప్రసాద్ మాట్లాడుతూ జీవవైవిధ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ జీవవైవిధ్యానికి నష్టం కలిగించే ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని వివిధ వృక్షజాతులు పరిరక్షించాలని పిలుపునిచ్చారు మ. ఈ కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ఎన్.వీరభద్రరావు , వి.ఎస్.వి రమణ మూర్తి, పిల్లి గోవిందరాజులు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# .. వరి గడ్డి డికంపోజర్ ద్వారా పోలం లోనే కుళ్ళబెట్టి సేంద్రీయ పదార్థాన్ని పెంచే విధానాన్ని రైతులు కు అవగాహన కల్పించాం.

## ప్రధాన శాస్త్రవేత్త డా.సి.హెచ్ శ్రీనివాస్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 19 ప్రభాతవార్త**

వరి పంట కోసిన తరువాత మిగిలిన వరి గడ్డిని కాల్చి వేయకుండా దానిని వేస్ట్ డికంపోజర్ ద్వారా పోలం లోనే కుళ్ళబెట్టి సేంద్రీయ పదార్థాన్ని పెంచే విధానాన్ని రైతులు కు అవగాహన కల్పించాలని

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, మరుటేరు ప్రధాన శాస్త్రవేత్త డా.సి. హెచ్ శ్రీనివాస్ (భూసార విభాగం)తెలియచేశారు.ఆచార్య ఎన్. జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన వ్యవసాయ కళాశాల రాజమహేంద్రవరం శనివారం జాతీయ సేవా పథకం ప్రణాళిక లో భాగంగా దొమ్మేరు గ్రామం లో మట్టినమూనా సేకరణ మరియు క్షేత్రసందర్శన, వేస్ట్ డికంపోజర్ తయారుచేసి తద్వారా వరి గడ్డిని కుళ్ళబెట్టుట గురించి ప్రదర్శన కార్యక్రమము రైతుల పొలాల్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంట కోసిన తరువాత మిగిలిన వరి గడ్డిని కాల్చి వేయకుండా దానిని వేస్ట్ డికంపోజర్ ద్వారా పోలం లోనే కుళ్ళబెట్టి సేంద్రీయ పదార్థాన్ని పెంచే విధానాన్ని రైతులు కు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. డీకంపోజర్ని ఉపయోగించి పేడ, కూరగాయల వ్యర్థాలు, వ్యవసాయ వ్యర్థాలు, ఎండు కర్రలు మరియు బెరడులను వేగంగా కుళ్లివేయవచ్చు. దాని నుండి వచ్చే కంపోస్ట్ మట్టి ఎరువుగా ఉపయోగించవచ్చు. పట్టణ ప్రాంతాల్లో ఉద్యానవనాలు ఉన్నవారు వేస్ట్ డికంపోజర్ను సరళమైన గార్డెన్ ఇన్పుట్గా ఉపయోగించవచ్చు.ఇది నేల నత్రజని, భాస్వరం మరియు పొటాష్లను నేల పోషకాలుగా పొందడంలో సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమము లో గ్రామస్తులు,వ్యవసాయ కళాశాల నాల్గవ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమము లో ఎన్.ఎస్.ఎస్. అధికారులు డా.కె.దక్షిణ మూర్తి,డాక్టర్ .సి. హెచ్ సునీత , వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్స్ డా.టి. ఉషారాణి, డా. డి. శేఖర్ పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ భువనేశ్వరి, త్రయంబకేశ్వర స్వామి

**అమలాపురం రూరల్ మే 19 ప్రభాతవార్త**

అమలాపురం రూరల్ మండలం పాత బండారులంక శ్రీ భువనేశ్వరి సమేత త్రయంభకేశ్వరస్వామి ఆలయంలో పంచరాత్రి దివ్య కల్యాణములు సందర్భంగా శ్రీ భువనేశ్వరి, త్రయంభకేస్వస్వామి వార్ల దివ్య కల్యాణం శనివారం రాత్రి 8.59 ని, ల కు ఆలయ పురోహితుడు శ్రీ సద్గురువు సత్యనారాయణ పురోహిత్యము లో ఉదయ కిరణ్, సాయి రత్న ప్రియ దంపతులు కర్తలు, గా అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళవాయిద్యంలు ,మేళతళాల తో జరిగిన ఈ కార్యక్రమంలో పిచ్చికవెంకన్న సమకూర్చున చేతిరుమాళ్లు ,శ్రీశైలం మాజీ ట్రస్టీ శ్రీశైలం మహాక్షేత్రం నుండి తీసుకొని వచ్చిన, పరిమళ విభూతి డబ్బాలు, శ్రీ శైలం లడ్డూ ప్రసాదం, జీ వీ మాల్ అమలాపురం వారి చే మామిడిపండ్లు ప్రసాదం గా వితరణ చేసారు. పుచ్చల వరదరాజులు ,పడవల బాలాజీ, కాశీనా బాబీ, గుమ్మడి రాజు, చింతా శంకరమూర్తి ,చింతా ఉమా, కాసిన బ్రాహ్మణుడు, పాల్గొన్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# 24న వస్తున్న 'సిల్క్‌శారీ'



వాసుదేవరావ్, రీనా చౌదరి, ప్రీతి గోస్వామి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'సిల్క్‌శారీ' ఈ చిత్రాన్ని చాహత్ బ్యానర్‌పై కమలేష్ కుమార్ నిర్మిస్తున్నారు. సరికొత్త రొమాంటిక్ లవ్‌స్టోరీతో దర్శకుడు టి.నాగేందర్ రూపొందిస్తున్నారు. 'సిల్క్‌శారీ' సినిమా ఈ నెల 24న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నటుడు మురళీమోహన్ హీరో శ్రీకాంత్, నటులు శివాజీ రాజా, ఉత్తేజ్ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నిర్మాత కమలేష్ కుమార్ మాట్లాడుతూ, 'సిల్క్‌శారీ' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వచ్చిన పెద్దలు మురళీ మోహన్, హీరో శ్రీకాంత్, నటులు శివాజీ రాజా, ఉత్తేజ్‌లకు థ్యాంక్స్ చెబుతున్నా. ఒక మంచి మూవీతో టాలీవుడ్‌లోకి నిర్మాతగా అడుగుపెట్టడం సంతోషంగా ఉంది. ఇకపైనా మా చాహత్ బ్యానర్‌పై రెగ్యులర్‌గా సినిమాలు రూపొందిస్తాం. మీ సపోర్ట్ కావాలని కోరుకుంటున్నా. ఈ నెల 24న థియేటర్స్‌లోకి వస్తున్న మా 'సిల్క్‌శారీ' సినిమాను చూసి ఆదరిస్తారి ఆశిస్తున్నా అన్నారు.

దర్శకుడు టి.నాగేందర్ మాట్లాడుతూ, 'సిల్క్‌శారీ' సినిమా టైటిల్ అనౌన్స్‌మెంట్ నుంచే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇదొక సరికొత్త రొమాంటిక్ లవ్‌స్టోరి. అన్నివర్గాల ప్రేక్షకులకు నచ్చేలా రూపొందించాం. హీరో వాసుదేవ్‌రావు కెరీర్‌లో గుర్తుండి పోయే మూవీ అవుతుంది. ప్రొడ్యూసర్‌గా కమలేష్‌గారు ఎంతో సపోర్ట్ చేశారు. మా టీమ్ సహకారంతో సినిమాను ఈ నెల 24న గ్రాండ్ రిలీజ్‌కు తీసుకొస్తున్నాం. థియేటర్స్‌కు వచ్చి మా మూవీని చూసి సక్సెస్ చేయాలని కోరుతున్నాఅన్నారు.

హీరో వాసుదేవ్‌రావు మాట్లాడుతూ, హీరో శ్రీకాంత్‌గారు మా ఈవెంట్‌కు రావడం హ్యాపీగా ఉంది. ఈయన నేను కలిసి ఖడ్గం సినిమాలో నటించాం. ఈ సినిమా నాకు నటుడిగా మంచి గుర్తింపు తీసుకొచ్చింది. ఆయన గెస్ట్ గా వచ్చి బ్లెస్ చేసిన మా సిల్క్‌శారీ సినిమా కూడా మంచి ఘనవిజయం సాధించాలని కోరుకుంటున్నా. నాకు ఈ సినిమాతో మంచి అవకాశం ఇచ్చిన నిర్మాత కమలేష్, దర్శకుడు నాగేందర్‌కు థ్యాంక్స్ చెబుతున్నా అన్నాడు.

హీరోయిన్ రీనా చౌదరీ మాట్లాడుతూ, సిల్క్‌శారీ సినిమాతో మీ ముందుకు హీరోయిన్‌గా వస్తుండటం సంతోషంగా ఉంది. ఈ సినిమాలో నాకు ఫర్‌ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న మంచి కార్యరెక్టర్ ఇచ్చారు. డైరెక్టర్‌గారు. ఆయనకు ప్రొడ్యుసర్ గారికి థ్యాంక్స్. రొమెంటిక్ లవ్‌స్టోరీకు ఎప్పుడూ మీ ఆదరణ ఉంటుంది. అలాగే మా సిల్క్‌శారీ సినిమానుకూడా ఆదరిస్తారని ఆశిస్తున్నా అన్నారు.

హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ, 'సిల్క్‌శారీ' సినిమా పోస్టర్స్, టీజర్, ట్రైలర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. వాసుదేవ్‌కు ఈ సినిమా మంచి విజయాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నా. కొత్తగా ప్రయత్నం చేసే ప్రతి సినిమాకు మన తెలుగ ఆడియెన్స్ సపోర్ట్ ఉంటుంది. అది చిన్న సినిమా అయినా పెద్ద విజయాన్ని అందిస్తారు. ఈ సినిమాకు కూడా అలాంటి సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా. దర్శకడు నాగేందర్, నిర్మాత కమలేష్ , ఇతర టీమ్‌కు ఆల్‌ది బెస్ట్ చెబుతున్నా అన్నారు.

నటీనటులు: వాసుదేవ్‌రావు, రీనా చౌదరి, ప్రీతీ గోస్వామి. ఓంకార్ నాథ్, శ్రీశైలం, కోటేష్ మానవ తదితరలు. టెక్నికల్ టీమ్: డైరెక్టర్ :టీ.నాగేందర్, నిర్మాతలు:కమలేష్ కుమార్, రాహుల్ అగర్వాల్ హరిష్ చండక్, బ్యానర్ :చాహద్ ప్రొడక్షన్స్, సంగీత దర్శకుడు: వరికుప్పల యాదగిరి, సంగీత దర్శకుడు: వరికుప్పల యాదగిరి, కెమెరా: సనక రాజశేఖర్, పీఆర్‌వో: శ్రీపాల్ చొల్లేటి.



# యమసందడిగా 'ఐ-20'

## పాటలు -ప్రచార చిత్రం విడుదల!

పి.ఎన్.ఆర్ ప్రొడక్షన్ సమర్పణలో ఆవిష్కార్ మూవీ క్రియేషన్స్ పతాకంపై సూగూరి రవీంద్ర దర్శకత్వంలో పి.బి.మహేంద్ర నిర్మించిన న్యూఏజ్ యాక్షన్ థ్రిల్లర్ 'ఐ-20' బివేర్‌ఆఫ్ గర్ల్స్ (అమ్మాయిలతో జాగ్రత్త) అనేది ఉప శీర్షిక. కొమ్ము మనోహర దేవి సహ నిర్మాత. సూర్యరాజ్-మెరినా సింగ్ జంటగా నటించిన ఈ చిత్రం పాటలు, ప్రచార చిత్రం ప్రసాద్‌ల్యాబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విడుదల చేశారు. ప్రముఖ ఆడియో సంస్థ మధుర ఆడియో ద్వారా ఈ చిత్రం పాటలు లభ్యం కానున్నాయి. తెలుగు నిర్మాతల మండలి అధ్యక్షులు కె.ఎల్. దామోదర్‌ప్రసాద్, ప్రముఖ దర్శక నిర్మాత లయన్ సాయివెంకట్, ప్రముఖ దర్శకులు, వి.సముద్ర ముఖ్య అతిథులుగా హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. సినిమా ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఎన్నో వ్యయ ప్రయాసాల కోర్చి రూపొందించిన 'ఐ-20' అందరికి నచ్చుతుందనే ఆశాభావాన్ని దర్శక నిర్మాతలు వ్యక్తం చేశారు. మ్యూజిక్ డైరెక్టర్ మహావీర్ యెలెందర్, గీత రచయిత దేవకరణ్, సినిమాటోగ్రాఫర్ రామ్ ప్రసాద్, కొరియోగ్రాఫర్ శైలజ- శ్యామ్ తదితర చిత్ర బృందం ఈ వేడుకలో పాల్గొన్నారు. రాగిణి, లీరిషె, చిత్రం శ్రీను, జోష్ రవి, పొట్టి చిట్టిబాబు, సద్దాం హుస్సేన్, రియాజ్, పర్శ, ఈ చిత్రంలో ఇతర కీలకపాత్రలు పోషించారు.



# 22న 5వ 'సూపర్‌స్టార్' రివీల్

## తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, ఇంగ్లీషు భాషలలోకి

మాగ్నమ్ ఓపస్ 'కల్కి 2898 ఎడి' చుట్టూ వున్న ఎక్సయిట్‌మెంట్ ప్రపంచవ్యాప్తంగా సినీ ఔత్సాహికుల్లో నెక్స్ట్ లెవల్‌కర చేరుకుంది. ఈ నెల 22న ఐదవ సూపర్‌స్టార్, భైరవ ప్రాణ స్నేహితుడైన బుజ్జిని రివీల్ చేయనున్నారనే ఎనౌన్స్‌మెంట్‌తో ఎక్సయిట్‌మెంట్ అవధులు లేని ఆనందాన్ని తాకింది.

'ఫ్రమ్ స్క్రాచ్ ఇపి4 : బిల్డింగ్ ఎ సూపర్‌స్టార్' అనే పేరుతో బిహైండ్ ది స్క్రీన్ గ్లింప్స్‌తో, జూన్ 2020లో దర్శకుడు నాగ్‌అశ్విన్ గొప్పవిజన్‌తో ప్రారంభించినప్పటి నుంచి "సూపర్‌హీరో", 'భైరవ'గా ప్రజెంట్ చేసిన వీడియోతో క్రియేటర్‌లు ప్రేక్షకులని అద్భుతమైన ప్రయాణంలోకి తీసుకెళ్తారు. 'బెస్ట్ ఫ్రెండ్', 'బెస్ట్ కంపానియన్' బుజ్జి నెటిజన్లను గెస్సింగ్‌లో వుంచడంతోపాటు 5వ సూపర్‌స్టార్ గురించి మరింత తెలుసుకోవడానికి ఆసక్తిని కలిగిస్తుంది. 2 నిమిషాల 22 సెకన్ల వీడియో గ్యారేజ్ సెట్టింగ్‌లో ప్రభాస్‌తో ఒక మిస్టీరియస్ ఎన్‌కౌంటర్‌తో సహా టీసింగ్ గ్లింప్స్‌ను అందిస్తూ, ఈ నెల 22న బుజ్జి గ్రాండ్ డెబ్యు కోసం ఆసక్తిని పెంచుతుంది. ఇటీవల కల్కి 2898 ఎడి నుంచి విడుదలైన అమితాబ్‌బచ్చన్ అశ్వత్థామ పాత్ర ప్రేక్షకులను మంత్రముగ్ధులని చేసింది. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, ఇంగ్లీషు భాషలలో రివీల్ టీజర్, ట్రూ పాన్-ఇండియన్ టీజర్‌గా సెలబ్రేట్ చేసుకుంది. విజనరీ నాగ్‌అశ్విన్ దర్శకత్వం వహించిన కల్కి 2898 ఎడి ఈ సంవత్సరం సినిమాటిక్ ఈవెంట్‌గా నిలుస్తుంది. అమితాబ్‌బచ్చన్, కమల్‌హాసన్, ప్రభాస్, దీపికా పదుకొనె, దిశా పటాని వంటి సూపర్‌స్టార్స్‌తో కూడిన సమష్టి తారాగణంతో, ప్రతిష్టాత్మక వైజయంతి మూవీస్ బ్యానర్ నిర్మాణంలో, 27 జూన్ 2024న 'కల్కి 2898 ఎడి' వరల్డ్‌వైడ్ మ్యాసీవ్‌గా విడుదల కానుంది.

# కోదండరామిరెడ్డి చేతులమీదుగా "ఇట్లు.. మీ సినిమా" పోస్టర్ లాంచ్

లిటిల్ బేబీస్ క్రియేషన్స్ పతాకంపై నోరి నాగ ప్రసాద్ నిరాతీఈగా, హరీస్ చావా దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రం 'ఇట్లు.. మీ సినిమా". అభిరామ్, వెన్నెల, మనోహర్, పవన్, కృష్ణ, మంజుల హీరోహీరోయిన్లుగా, ఎఫ్2 మేఫ్ ప్రదీప్, అమ్మ రమేష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవల సీనియర్ దర్శకుడు కోదండరామిరెడ్డి చేతులమీదుగా 'ఇట్లు.. మీ సినిమా' పోస్టర్ లాంచ్ చేశారు. నలుగురు యువకులు తమకున్న ఫ్యాషన్‌తో సినిమా రంగానికి విచ్చ వాళ్లు ఎదుర్కొన్న సవాళ్లు ఏంటి, వాళ్ళు సినీ ఇండస్ట్రీలో సక్సెస్ అయ్యారా లేదా అన్నది కథాంశం. లవ్, రొమాన్స్, కామెడీ , సెంటిమెంట్ కలగలిసిన చింత్రం 'ఇట్లు.. మీ సినిమా'. ప్రతి సినిమా వ్యక్తి ఇది నా కథ అని ఫీలయ్యే లాగా ఉంటుంది. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంది. మీరావలి అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ప్రస్తుతం ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలు జరుపుకుంటోంది అన్నారు దర్శక నిర్మాతలు. ఈ చిత్రానికి డాన్స్: తేజ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బుస్సా బాలరాజు, నిర్మాత : నోరి నాగ ప్రసాద్, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : హరీష్ చావా.




# దిగ్గజ పాటల రచయిత సిరివెన్నెలకు నివాళిగా 'నా ఉచ్ఛ్వాసం కవనం' కర్టైన్ రైజర్



'ఘనంగా దిగ్గజ పాటల రచయిత 'సిరివెన్నెల సీతారామశాస్త్రికి నివాళిగా రాబోతున్న నా ఉచ్ఛ్వాసం కవనం ప్రోగ్రాం కర్టైన్ రైజర్ కార్యక్రమం'దిగ్గజ సినీ గీతరచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రికి నివాళిగా రూపొందిన కార్యక్రమం నా ఉచ్ఛ్వాసం కవనం. శృతిలయ ఫౌండేషన్ నిర్వహణలో కార్యక్రమానికి రామ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. సిరివెన్నెల పాటల అంతరంగాన్ని ఆవిష్కరించే ఈ కార్యక్రమం ఈటీవీలో ప్రతి ఆదివారం ఉదయం 9.30గంటలకు ప్రసారం కానుంది. తాజాగా నా ఉచ్ఛ్వాసం ప్రోగ్రాం కర్టైన్ రైజర్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ప్రముఖ దర్శకుడు కృష్ణవంశీ ఈ కార్యక్రమానికి హాజరై టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీరామ్ చెరువు మాట్లాడుతూ -విశ్వనాథ్‌గారితో విశ్వనాథామృతం అనే కార్యక్రమం చేస్తున్నప్పుడు 2011లో సిరివెన్నెల సీతారామ శాస్త్రిగారిని కలిశాం. ఆయన దగ్గరకు ఎవరు వెళ్లినా ముందు తన పాట ఒకటి పాడి వినిపిస్తుంటారు. అలా మాకు కొన్ని పాటలు వినిపించారు. అవి సూపర్‌హిట్ సాంగ్స్ కాదు కానీ సాహిత్యపరంగా ఎంతో విలువైనపాటు. ఆ పాటలు, ఆ పాటల వెనుక సీతారామశాస్త్రి గారు చేసిన కృషి గురించి తెలుసుకున్న తర్వాత ఈ మాటలు మాకే కాదు. అందరికీ తెలియాలనే ఆలోచన కలిగింది. సిరివెన్నెల అంతరంగం పేరుతో నాలుగు ఎపిసోడ్స్ చేశాం. సీతారామశాస్త్రిగారు తన పాట గురించి వివరించిన తర్వాత ఆ పాటను సింగర్స్ పాడేవారు. కొన్నిరోజుల తర్వాత మ్యూజిక్ లేకుండా సింగర్స్‌తో కేవలం లిరిక్స్ పాడించాం. మూడు ఎపిసోడ్స్ అనుకున్నది 13 ఎపిసోడ్స్ చేశాం. దీన్ని టీవీ, ఇతర మాధ్యమాల ద్వారా బహుళ ప్రచారంలోకి తీసుకురావాలని అనుకున్నప్పుడు ఇతర పనులతో బిజీగా ఉండి శాస్త్రిగారు అసక్తి చూపించలేదు. ఆ తర్వాత కోవిడ్ వచ్చింది. కొన్ని రోజులకు సీతారామ శాస్త్రిగారు మనకు దూరమయ్యారు. ఈ తర్వాత ఈ ప్రోగ్రాంను ఎలా ప్రేక్షకులకు చేర్చాలి అనుకుంటున్నప్పుడు త్రివిక్రమ్ గారు మాకు సపోర్ట్ చేశారు. ఈటీవీలో ప్రసారం గురించి బాపినీడుగారు ఎంతో సపోర్ట్ చేశారు. నాతోపాటు మా టీమ్‌లోని వాళ్లంతా శాస్త్రిగారి అభిమానులే. సీతారామశాస్త్రిగారి మాట అందరికీ చేరాలని చేసిందే. ఈ చిన్న ప్రయత్నం. మీ అందరి సపోర్ట్ ఉంటుందని ఆశిస్తున్నాం. అన్నారు.

సిరివెన్నెల సీతారామశాస్త్రి సోదరు శ్రీరామ్‌శాస్త్రి మాట్లాడుతూ, మనమంతా ఒక కారణంతో ఈ భమ్మీదకు వస్తాం. అలా ఒక బృహత్తరమైన బాధ్యతతో పుట్టారు అన్నయ్య సీతారామశాస్త్రి. తన కర్తవ్యాన్ని ముగించి వెళ్లిపోయారు. ఉన్నంత కాలం శ్రమ చేస్తూనే ఉన్నారు. ఎన్నో విలువైన పాటలను మనకు అందించారు. ఆ పాటలతో సమాజాన్ని మేల్కొలిపారు. అన్నయ్య సినిమా పాట రచయిత కాకుండా ఇంకా గొప్పస్థాయిలో ఉండేవారని కొందరు అంటారు. కానీ అన్నయ్య ఆ మాట ఒప్పుకోడు. సినిమా మాధ్యమం వల్లే ఇంత విస్తృతంగా తన పాట ప్రజల్లోకి వెళ్లిందని అనే వారు అన్నారు.

సింగర్ పార్థసారథి మాట్లాడుతూ, సీతారామ శాస్త్రిగారి లాంటి గొప్ప గేయ రచయిత ఉండటం తెలుగు సినిమా అదృష్టం. ఆయన పాటు పాడే గొప్ప అవకాశం నాకు రావడం గర్వంగా భావిస్తున్నా. నా ఉచ్ఛ్వాసం కవనం కార్యక్రమం మొదలు పెట్టినప్పుడు ఇది పూర్తి చేయగలమా అనే భయం ఉండేది. నేను చేయగలనా అనే సందేహం కలిగినప్పుడు శ్రీరామ్ ధైర్యం చెప్పే వారు. ఇవాళ ఎంతో మంది శాస్త్రిగారి అభిమానులు, గొప్ప స్థాయిలో ఉన్నవాళ్లు మాకు సపోర్ట్ చేశారు. సిరిదెవపర్స్ మూర్తిగారు. సిలికానాంధ్ర, డాక్టర్ గురువారెడ్డిగారు, వీళ్లందరి సపోర్ట్ ముందుకెళ్లాం. శాస్త్రిగారి పాటను, మాటలను చిరకాలం నిక్షిప్తం చేయాలనేది మా ప్రయత్నం. అన్నారు.

డాక్టర్ గురువారెడ్డి మాట్లాడుతూ, నేను కోట్ల రూపాయలు సంపాదించుకున్నందుకు కాదు సిరివెన్నెల సీతారామశాస్త్రి లాంటి గొప్ప వ్యక్తుల మధ్య గడిపినందుకు గర్విస్తున్నాను. మా పాతో మేమే నిర్మించిన లిటిల్ సోల్జర్స్ సినిమా మొత్తం పాటలు శాస్త్రిగారే రాశారు. మనం మాట్లాడుకునే చిన్నచిన్న మాటలతోనే గొప్ప పాటలు రాసిన గ్రేట్ రైటర్ శాస్త్రిగారు. కృష్ణవంశీగారు, శాస్త్రిగారి కాంబోలో చాలా మంచి పాటలు వచ్చాయి. మా సన్‌షైన్ ఆస్పత్రి ఆడిటోరియంలో సెట్‌వేసినా ఉచ్ఛ్వాసం కవనం కార్యక్రమం చేయడం సంతోషంగా ఉంది. అన్నారు.

దర్శకుడు కృష్ణవంశీ మాట్లాడుతూ, నాకు సీతారామశాస్త్రిగారు చాలా కాలంగా తెలుసు. ఆయన పరిచయం ఒక అదృష్టంగా భావిస్తా. నేను ఏ సినిమా మొదలు పెట్టినా ముందు సీతారామశాస్త్రిగారి దగ్గరకు వెళ్లి పాటల గురించి డిస్కస్ చేస్తుండేవాడిని నా కొత్త సినిమా మొదలు పెట్టాలని ఆరేడు నెలల నుంచి ప్రయత్నిస్తున్నా. కానీ పాటలు ఏం చేయాలో అర్థం కావడం లేదు. శాస్త్రిగారు లేకపోవడం వల్ల అనాథగా మారిన భావన కలుగుతోంది. శాస్త్రిగారి గురించి ఇంత మంచి క్యాక్రమం శ్రీరామ్‌కు, పార్థసారధి నా కృతజ్ఞతలు చెబుతున్నా. అన్నారు.

సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ- సీతారామశాస్త్రి ప్రోగ్రామ మీరు మీడియా కార్యక్రమం నిర్వహించాలని అడిగినప్పుడు అది అదృష్టంగా భావించా. సీతారామశాస్త్రి గారు గొప్ప సినీ రచయిత. దర్శకుల మనసు తెలుసుకుని, వారికి ఏం కావాలో అది రాసిచ్చే. కృష్ణవంశీగారికి ఆయన చిరకాలం గుర్తుండే పాటలు రాశారు. శాస్త్రిగారు మనకు దూరమైనప్పుడు వచ్చిన ఆశేష జనాన్ని చూసి నేను ఆశ్చర్యపోయాను. ఈ కార్యక్రమంతో శాస్త్రిగారి పాట, మాట ప్రేక్షకులకు విస్తృతంగా చేరాలని కోరుకుంటున్నా. అన్నారు.

# జులైలో రానున్న 'భారతీయుడు-2'



యూనివర్సల్ స్టార్ కమల్‌హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషనల్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్‌తోపాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు-2'. వీరిద్దరి కాంబినేషన్‌లో 1996లో విడుదలైన బాక్సాఫీస్ దగ్గర సరికొత్త రికార్డులను క్రియేట్ చేసిన 'ఇండియన్' చిత్రాన్ని 'భారతీయుడు'గా విడుదల చేసింది. ఆ మూవీకి సీక్వెల్‌గా ఇప్పుడు 'భారతీయుడు-2' రూపొందుతున్న విషయం తెలిసిందే.

భారతీయుడు సీక్వెల్ అంటే ఎలాంటి అంచనాలుంటాయో వాటిని మించేలా డైరెక్టర్ శంకర్ భారతీయుడు-2ను విజువల్ వండర్‌గా ఆదిష్కరిస్తున్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడే స్వాతంత్ర్య సమరయోధుడు సేనాపతిగా కమల్‌హాసన్ పవర్‌ఫుల్ పెర్ఫామెన్స్ ఇవ్వడానికి రెడీ అయ్యారు. ఈ సినిమా శరవేగంగా రూపొందుతోంది. జూలైలో సినిమాను తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్.

లేటెస్ట్‌గా ముంబైలోని స్టార్ స్పోర్ట్స్ ఛానల్‌లో 'భారతీయుడు-2' ప్రమోషన్స్‌ను వినూత్నంగా ప్రారంభించడం విశేషం. అలాగే జూన్ 1న చెన్నైలో ఈ మూవీ ఆడియో వేడుక ప్రముఖుల సమక్షంలో భారీ ఎత్తున నిర్వహించనున్నారు. కమల్‌హాసన్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రంలో సిద్ధార్థ్, కాజల్ అగర్వాల్, రకుల్‌ప్రీత్ సింగ్, ప్రయాభవానీ శంకర్, ఎస్.జె.సూర్య, బాబీసింహ తదితరులు ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు. రవివర్మన్ సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ చిత్రానికి అనిరుద్ రవిచంద్రన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఎ.శ్రీకరప్రసాద్ ఎడిటర్, ప్రొడక్షన్ డిజైనర్‌గా టి.ముత్తురాజ్‌గా వర్క్ చేస్తున్నారు. బి.జయమోహన్, కబిలన్ వైరముత్తు, లక్ష్మీ శరవణకుమార్‌లతో కలిసి డైరెక్టర్ శంకర్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్, రెడ్‌జైంట్ మూవీస్ ఈ భారీ చిత్రాన్ని రూపొందిస్తున్నాయి.

# "గం..గం.. గణేశా"లో ఆనంద్ దేవరకొండ సిక్స్‌ప్యాక్ లుక్

తన ప్రతి సినిమాకు కథల ఎంపికలో కొత్తదనం చూపిస్తూ వస్తున్నారు యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ. ఈసారి 'గం..గం..గణేశా" కోసం తన లుక్ కూడా మార్చేశారు. ఆయన ఫస్ట్ టైమ్ ఈ సినిమాలో సిక్స్‌ప్యాక్‌బాడీతో కనిపించబోతున్నారు. సిక్స్‌ప్యాక్‌తో తన ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు ఆనంద్ దేవరకొండ.

"గం..గం.. గణేశా" యాక్షన్ క్రైమ్ కామెడీ మూవీగా ఈ నెల 21న థియేటర్స్‌లోకి రాబోతోంది. ఆనంద్ సరసన ప్రగతి శ్రీవాస్తవ, నయన్ సారిక హీరోఇన్స్‌గా నటిస్తున్నారు. ఈ సినిమాను హై-లైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. "గం..గం.. గణేశా" ట్రైలర్‌ను రేపు సాయంత్రం 4 గంటలకు విడుదల చేయబోతున్నారు. ఈ మంత్ ఎండ్‌లో వస్తున్న చిత్రాల్లో ఒక కొత్త ప్రయత్నంగా "గం..గం.. గణేశా" ప్రేక్షకుల్లో ఆసక్తి కలిగిస్తోంది.





శ్రీవీరవేంకట సత్యనారాయణ స్వామివార్లకు పట్టువస్త్రాలు తీసుకెళుతున్న దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ

# అన్నవరం శ్రీసత్యనారాయణస్వామికి దుర్గమ్మ పట్టువస్త్రాలు

**ఇంద్రకీలాద్రి, మే 19, ప్రభాతవార్త:** అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివార్లకు బెజవాడ దుర్గమ్మ పట్టువస్త్రాలు ఆదివారం అందించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం తరపున ఆదివారం రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ అన్నవరం దేవస్థానంకు చేరుకోగా అక్కడ ఇఓ రామచంద్ర మోహన్ స్వాగతం పలికి శ్రీ సా ్వమివార్ల చెంతకు తోడ్కొని వెళ్ళారు. అక్కడ అర్చక స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సత్యనారాయణ స్వామివార్లు, అనంతలక్ష్మి సత్యవతి దేవి అమ్మవార్ల దర్శనాన్ని కమీషనర్‌కు కల్పించారు. అనంతరం వేదపండితులు వేదా శీర్వచనం పలికారు. శ్రీ స్వామివార్ల ప్రసాదాన్ని కమీషనర్‌కు అందించారు. కార్యక్రమంలో ఏఇఓ బి వెంకటరెడ్డి, వైదిక సిబ్బంది మార్తి యజ్ఞనారాయణ, ఓగేటి రమేష్‌బాబు, ఉండి శ్రీనివాస్ శాస్త్రి, వేదపండితులు, ఉపాధ్యాయులు సుబ్ర



దుర్గమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు

హ్మణ్య ఘనాపాఠి, తంగిరాల వేంకటేశ్వరరావు ఘనాపాఠి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

**వేదోక్తంగా సూర్యోపాసన:** ఆదివారం సందర్భంగా దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా సూర్యోపాసన సేవలను పండితులు నిర్వహించారు. సూర్య నమస్కారాలు, ఆదిత్యహృదయం, అరుణ పారాయణలు చేస్తూ, శ్రీ స్వామివార్లకు ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్ధ ప్రసాద వినియోగం చేశారు.

**శ్రీమాతా వైభవం ప్రవచనానికి తరలిరండి:** ఈనెల 24,25 తేదీల్లో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనామృతాన్ని భక్తులు ఆస్వాదించాలనిన ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. విజయవాడ లోని క్షేత్రయ్య కళాక్షేత్రంలో శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వారి వైభవం అంశంపై ఆద్యాత్మిక ప్రసంగం వుంటుందన్నారు. సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు ప్రవచనామృతం కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఈఓ బుధవారం శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అధికారులు సిబ్బందితోసమావేశమయ్యి ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించారు. భక్తులకు కావాల్సిన సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని దుర్గమ ఆశీస్సులందుకోవాలన్నారు.

**దుర్గమ్మ ఆలయంలో భక్తులరద్దీ:** దుర్గమ్మను ఆదివారం సందర్భంగా దర్శించుకోడానికి భక్తులు పెద్దఎత్తున వచ్చారు. దుర్గమ్మ ఆలయంలో నిత్యపూజలైన ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, చండీహోమం, శాంతికళ్యాణం, రాహుకేతు పూజలు, సాయంసంధ్యాహారతులు తదితర కార్యక్రమాలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా త్వరితంగా దర్శనమయ్యేలా ఇఓ కెఎస్ రామారావు చర్యలు తీసుకున్నారు.

**జగజ్జననికి నృత్యనీరాజనం:** దుర్గమ్మను ఆరాధిస్తూ నిత్యం జరిగే నృత్యనీరాజనంలో భాగంగా ఆదివారం శ్రీ నటరాజ రామకృష్ణ ఆర్ట్స్ అకాడమికి చెందిన పి ఉమామహేశ్వర పాత్రుడు నేతృత్వంలో ఆంధ్రనాట్య ప్రదర్శనను శిష్యబృందం ప్రదర్శించి ఆహుతుల మన్ననలందుకున్నారు. కుంభహారతి, పుష్పాంజలి, అలరిపు, ఆనంద నర్తన గణపతి, శ్రీ చక్రరాజ, శివకైవారం, శ్రీ రాఘవం, త్రిపుర సంహ్వార శబ్దం, శంకర శ్రీ గిరి, సంధ్యాసమయం, వారాహిస్తుతి, మంగళం తదితర ఆధ్యాత్మిక కీర్తనలకు నృత్యరీతులతో వీక్షకులను అబ్బురపరిచారు.

**దుర్గమ్మను దర్శించుకున్న కమిషనర్:** దుర్గమ్మను ఆదివారం రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ సత్యనారాయణ దర్శించుకున్నారు.



శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతోత్సవ రథోత్సవంలో టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, వాసవీక్లబ్ ప్రతినిధులు

# కన్నుల పండువగా శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి రథోత్సవం

**జగ్గయ్యపేట, మే 19, ప్రభాతవార్త :** శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతోత్సవం సందర్భంగా ఎన్‌టిఆర్‌జిల్లా జగ్గయ్యపేటలో రథోత్సవం కన్నులపండువగా జరిగింది. రథోత్సవంలో టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, వాసవీక్లబ్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రథోత్సవాన్ని వాగ్దేవి కళాశాల ప్రిన్సిపల్ దంపతలు బుస్సా సురేష్-సరిత దంపతులు సౌజన్యంతో ఏర్పాటుచేయగా పెనుగొండ వెంకటనారాయణ కుమారులు, మనుమళ్ళు వితరణతో ప్రసాదాన్ని ఏర్పాటుచేశారు. వాసవీక్లబ్ నందనవనం, వాసవీక్లబ్ ఆనంద వనం, వాసవీక్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో రీజనల్ చైర్మన్ కర్లపాటి కొండ, రీజనల్ సెక్రటరీ చిన్నం సీతా రామకృష్ణప్రసాద్, జోన్ చైర్మన్ మద్దుల ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు భక్తులు కూడా అందించిన విరాళాలతో అమ్మవారి రథోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. కోలాట నృత్యగానాలతో అమ్మవారి రథోత్సవ వేడుక పట్టణవాసుల్ని విశేషంగా ఆకర్షించింది.

కాగా కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు కొత్తమాసు మల్లిఖార్జునరావు, మోటమర్రి లక్ష్మి, పువ్వాడ పార్ధసారధి, చింతా శేషానందం, శ్రీరామ్ మైనర్‌బాబు, మానేపల్లి పెద్ద బ్రహ్మం, చౌడవరపు జగదీష్, కాకరపర్తి రమేష్, తుమ్మేపల్లి చిన్నా, మోటమర్రి హనుమంతరావు, కొంకిమళ్ళ నారాయణ, ఆకుల స్వాతికుమార్, దోగుపర్తి సురేష్, పెనుగొండ రామకృష్ణ, యర్రా శ్రీనివాసరావు, చిన్నం హరికృష్ణ, చౌడవరపు కృష్ణ, వాసా నాగమణి, సూరే శ్రీదేవి, చిన్నం శ్రీదేవి, చారుగుండ్ల అరుణ, పేరూరి నరసిం హారావు దంపతులు, అమ్మవారి ఆలయ ఆస్థాన పండితులు నాగరాజు, పిల్లలమర్రి కృష్ణశర్మ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిపై కేసు

**ప్రొద్దుటూరు క్రైం, మే 19, ప్రభాతవార్త:** ప్రొద్దుటూరు వన్‌టౌన్ సీఐ శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిపై కేసు నమోదు చేయడం జరిగింది. అలాగే శివప్రసాద్‌రెడ్డి బావమరిది బంగారు మునిరెడ్డిపైనా కూడా కేసు నమోదు చేయడం జరిగిందని సీఐని బెదిరించి విధులకు ఆటంకం కలిగించారని కేసునమోదు చేయడం జరిగింది. శనివారం కొందరు వైసీపీ కార్యకర్తలను పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చేందుకు తీసుకెళ్తుండగా వారి విధులుకు ఆటంకం కలిగించారని సీఐ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది.

# ఐపిఎల్ 70వ మ్యాచ్ వర్షార్పణం

## రాజస్థాన్ రాయల్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌కు చెరొకపాయింట్



**గువాహతి, మే 19:** ఐపిఎల్ 2024సీజన్‌లో మరో మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. రాజస్థాన్ రాయల్స్, కోల్‌కత్తానైట్‌రైడర్స్ మధ్య గువాహతి వేదికగా ఆదివారం జరిగే మ్యాచ్‌చివరి లీగ్‌మ్యాచ్. ఈ మ్యాచ్‌లో ఒక్క బంతి కూడా పడకుండానే వర్షం కారణంగా ఆగిపోయింది. పదేపదే వర్షం అంతరాయం కలిగించడంతో అంపైర్లు మ్యాచ్‌ను రద్దుచేసి రెండు జట్లకు చెరొకపాయింట్‌ను కేటాయించారు. దీనితో పాయింట్స్ టేబుల్‌లో 20 పాయింట్లతో కెకెఆర్ టాప్‌లోనిలిస్తే సన్‌రైజర్స్ హైదరాబాద్; రాజస్థాన్ రాయల్స్ 17 పాయింట్లతో రెండు,మూడు స్థానాలు దక్కించుకున్నాయి. 14 పాయింట్లతో ఆర్సీబీ నాలుగో స్థానంలో నిలిచింది. కెకెఆర్‌తో మ్యాచ్‌రద్దవడంతో రాజస్థాన్ రాయల్స్‌మూడోస్థానానికే పరిమితం కావాల్సి వచ్చింది. 17 పాయింట్లతోమెరుగైన రన్‌రేట్‌తోరెండోస్థానంలోనిలిచినసన్‌రైజర్స్ క్వాలిఫయర్ మ్యాచ్‌వన్‌కు అర్హత సాధించింది. మంగళవారం అంటే 21వ తేదీ అహ్మదాబాద్ వేకదిగా క్వాలిఫయర్ వన్‌లో టేబుల్ టాపర్ కెకెఆర్‌తో రన్నరప్ సన్‌రైజర్స్ అమీ తుమీ తేల్చుకోనుంది. అహ్మదాబాద్ వేదికగానే 22వ తేదీ జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌లోరాజస్థాన్ రాయల్స్ ఆర్సీబీ తలపడతాయి. ఇందులో గెలిచినజట్టు శుక్రవారం జరిగే క్వాలిఫయర్2లో క్వాలిఫయర్1లో ఓడిపోయే టీమ్‌తో తలపడుతుంది. వర్షం కాసేపు ఆగిపోవడంతో రెండు జట్లమధ్య ఏడు ఓవర్ల మ్యాచ్ నిర్వహించాలని అంపైర్లునిర్ణయించారు. టాస్‌గెలిచిన కెకెఆర్ బౌలింగ్ ఎంచుకుంది. ఆటగాళ్లంతా మైదానంలోకి అడుగుపెట్టే సమయానికి మరోసారి వర్షం రావడంతో ఆటను పూర్తిగా రద్దు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిన్నస్వామి స్టేడియంలో అద్భుతం చేసిన ఆర్సీబీ తొమ్మిదోసారి ప్లేఆఫ్స్ బరిలో నిలిచింది. 218 పరుగులు చేసిన బెంగళూరు ఆఖరి ఓవర్‌థ్రిల్లర్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్‌కింగ్స్‌ను ఓడించింది. యశ్ దయాల్ చివరి ఓవర్‌లో ఏడుపరుగులు మాత్రమే ఇవ్వడంతో 27పరుగుల తేడాతో ఆర్సీబీ విజయ ఢంకా మోగించింది.

## ప్రభాకర్, శ్రవణ్‌ల 'రెడ్' నోటీసుపై

# ఇంటర్‌పోల్‌ను సంప్రదించిన సిబిఐ

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్‌ఐబి ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడుగా, సూత్రధారిగా ఉన్న ఎస్‌ఐబి మాజీబాస్ ప్రభాకర్‌రావుతోపాటు ఎ6 నిందితుడైన మీడియా అధినేత శ్రవణ్‌రావులపై రెడ్ కార్నర్ నోటీసు జారీకి సంబంధించి సిబిఐ అధికారులు ఫ్రాన్స్‌లోని ఇంటర్‌పోల్ అధికారులతో సంప్ర దింపులు చేబట్టారు. మార్చిలో ఫోన్ ట్యాపింగ్ వెలుగుచూడగానే ప్రభాకర్ రావుతోపాటు శ్రవణ్‌రావు అమెరికాకు వెళ్లిపోవడం తెలిసిందే. దీని తరువాత ఈ కేసులో ఎస్‌ఐబి మాజీ డిఎస్‌పి దుగ్యాల ప్రణీత్‌రావు, మాజీ అదనను ఎస్‌పిలు భుజంగ రావు, తిరుపతన్న, హైదరాబాద్ సిటీ టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్‌రావును అరెస్టు చేయడం విదితమే. వీరి అరెస్టు తరువాత అనేక విషయాలు వెలుగుచూడగా దీని ఆధారంగా పదుల సంఖ్యలో పోలీసు అధికా రులను, కిందిస్థాయి పోలీసు సిబ్బందిని, ఇతరులను విచారించారు. అయితే ఎవరిని విచారించినా అందరు అప్పట్లో ఎస్‌ఐబి బాస్‌గా వున్న ప్రభాకర్ రావు పేరునే సూచించడంతో విచారణ ముందుకు సాగకుండా ఆగిపోయింది. ఇదే సమయంలో ఈ కేసులో అరెస్టయిన నలు గురు అధికారులు రెండు నెలలకు పైగా జైల్లో వుండడంతో వారు బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. నిబంధనల

### ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

ప్రకారం మూడు నెలల తరువాత వీరికి బెయిల్ ల భించే వీలుండడంతో వీరంతా వచ్చే జూన్ నెలలో విడుదలయ్యే వీలుంది. వీరికి బెయిల్ రాకుండా చూసేందుకు ఈ కేసును విచారిస్తున్న సిటీ పోలీసులు అమెరికాలో వున్న ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులను భారత్‌కు రప్పించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేసినా అవి ఫలించలేదు. దీంతో అమెరికాలో వున్న ఇద్దరిని భారత్‌కు రప్పించాలంటే రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయించడం ఒక్కటే మార్గంగా భావించిన పోలీసులు ఇందులో భాగంగా వీరిపై అరెస్టు వారెంట్ జారీ చేయాలని నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేసి వారెంట్ జారీ అయ్యేల చూడడంలో సఫలమయ్యారు. దీని తరువాత ప్రభాకర్ రావు, శ్రవణ్ రావుల అరెస్టుకు సంబంధించి తదుపరి ప్రక్రియ లో భాగంగా రాష్ట్ర సిఐడికి దీనికి సంబంధించి లేఖ రాశారు. ఈ లేఖ ఆధారంగా సిఐడి అమెరికాలో వున్న ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులపై రెడ్‌కార్నర్ నోటీసు కోసం సిబిఐకి సిఫార్సు చేసింది. ఇదంతా వెంట వెంటనే జరిగిపోవడం గమనార్హం. దీని తరువాత ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావుపై రెడ్‌కార్నర్ నోటీసు జారీపై సిబిఐ అ ధికారులు ప్రాన్స్‌లోని ఇంటర్‌పోల్ కార్యాలయంతో సంప్రదింపులు చేబట్టారు.

ఫోన్ ట్యాపింగ్ కేసును వివరించడం తోపాటు అందులో ప్రభాకర్‌రావు, శ్రవణ్ రావుల పాత్రను వివరించి, రెడ్‌కార్నర్ నోటీసు జారీ కోసం నాంపల్లి కోర్టు ఇచ్చిన వారెంట్‌ను కూడా సిబిఐ అధికారులు ఇంటర్‌పోల్‌కు పంపారు. విదేశాల్లో తలదాచుకున్న ని ందితుల అరెస్టుకు రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసే అధికారం కేవలం ఇంటర్ పోల్‌కే వుండడం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇంటర్‌పోల్‌కు సిబిఐ అధికారులు ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులపై రెడ్ కార్నర్ నోటీసు జారీపై లేఖ రాయడంతో పాటు సంప్రదింపులు చేబట్టారు. కాగా సిబిఐ సంప్రదింపులకు ఇంటర్‌పోల్ అధికారులు సాను కూలంగానే స్పందించినట్లు తెలిసింది. అన్నీ కుదిరితే వారం రోజుల్లోనే ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులపై ఇంటర్ పోల్ రెడ్ కార్నర్ నోటీసు జారీచేసే వీలుంది. దీని తరువాత ఇంటర్ పోల్ అధికారులు అమెరికా అధికా రులకు దీనిపై సమాచారం చేరవేస్తారు. ఇదే సమయంలో సిబిఐ కూడా దీనిపై అమెరికాలోని భారత రాయబార కార్యాలయానికి సమాచారం చేరవేసి, ప్రభాకర్ రావు, శ్రవణ్‌రావులను భారత్‌కు పంపేలా చూడాలని కోరు తుంది. అప్పటికీ ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులు భారత్‌కు రాకుంటే సిబిఐ బృందం అమెరికాకు వెళ్లి ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావును అరెస్టుచేసి భారత్‌కు తీసుకువచ్చి తెలంగాణ సిఐడి పోలీసులకు అప్పగించే వీలుంది. అనంతరం వీరికి కోర్టు ద్వారా హైదరాబాద్ పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారించే వీలుంది.

# శాంతిభద్రతలు కాపాడాల్సిన దశలో ఎపి సిఎం విదేశ పర్యటనకు వెళ్లడమా?

## ఆ బాధ్యత ఎపి సిఎం, కేబినెట్‌పై ఉంటుంది: మాజీ జెడి లక్ష్మీనారాయణ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 19:** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సమరం ముగిసింది. ఫలితాల కోసం అందరు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఇంతకాలం ఎంతో శ్రమించిన నేతలంగా ఇప్పుడు రిలాక్స్ మూడ్‌లోకి వెళ్లారు. వైఎస్సార్సీపీ అధినేత, సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కోర్టు అనుమతితో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక విమానంలో లండన్ పర్యటనకు వెళ్లారు. సిఎం జగన్ విదేశీ పర్యటనకు వెళ్లడంపై సిబిఐ మాజీ జేడీ,జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వీవీ లక్ష్మీనారాయణ స్పందించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు నెలకొల్పాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి,మంత్రివర్గంపై ఉంటుందని, ఇలాంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి విదేశీ పర్యటనకు వెళ్లడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఏపీలో ఎన్నికలు ముగియగానే అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఎన్నికల సంఘం అంటే ఎన్నికలను నడిపిస్తుంది కానీ శాంతిభద్రతలను నడిపించాల్సింది ముఖ్యమంత్రి, వారి మంత్రివర్గమన్నారు. 144 సెక్షన్ పేరు కాగితంపై ఉందే తప్పు... దాన్ని సక్రమంగా ఎక్కడా అమలు చేయడంలేదన్నారు. పోలింగ్ రోజున కూడా గుంపులుగుంపులుగా వచ్చి ఓటర్లను ప్రభావితం చేసేందుకు ప్రయత్నించారు. అలాంటి వారిపై పెద్దగా చర్యలు తీసుకున్నటఉ్ల ఎక్కడా కనిపించలేదన్నారు. సిట్ కూడా త్వరగా దర్యాప్తు పూర్తి చేసి,ఈసీకి త్వరగా నివేదిక అందించాలని, ఏ పార్టీకి చెందిన వారినైనా బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనన్న స్పష్టమైన సందేశం వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

**కుటుంబ సమేతంగా అమెరికా వెళ్లిన చంద్రబాబు**

తాజాగా చంద్రబాబు కూడా సతీసమేతంగా అమెరికా వెళ్లారు. చంద్రబాబు వైద్య పరీక్షల కోసం శనివారం రాత్రి హైదరాబాద్ నుంచి బయలుదేరి ఆమెరికా వెళ్లారు. వారం రోజుల పాటు అమెరికాలో ఉండనున్నారు. గతంలో కూడా వైద్య పరీక్షల కోసం అమెరికా వెళ్లారు. ఇప్పుడు మెడికల్ టెస్టులు చేయించుకోనున్నారు. జూన్ 1వ తేదీలోగా తిరిగి రానున్నారని సమాచారం. నారా లోకేశ్ ఈనెల 16నే కుటుంబ సభ్యులతో కలిసి ఆమెరికా వెళ్లారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా విదేశీ యాత్రలకు వెళ్లినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అమెరికాకు వెళ్లినట్లు సమాచారం. ఎన్నికల కంటే ముందే అమెరికాకు వైఎస్ విజయమ్మ అమెరికాకు వెళ్లిపోయారు. షర్మిల విజయమ్మను కలువనున్నారు.

## విదేశాల్లో ఉంటూ సైబర్ నేరాలకు పాల్పడే

# నేరగాళ్ల కట్టడికి సిఎస్‌బి కొత్త వ్యూహం

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** విదేశాల్లో స్థావరాలు ఏర్పాటు చేసుకుని భారత్‌లో సైబర్ నేరాలకు పాల్పడే వారికి చెక్ పెట్టేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (సిఎస్‌బి) కొత్త వ్యూహాలను అమలు చేయసాగింది. విదేశాల్లో వున్న సైబర్ నేరగాళ్లకు భారత్‌లో వుంటూ సహకరిస్తున్న కొందరు లోకల్ నేర గాళ్లను పట్టుకోవడం సంచలనం రేపింది. తెలంగాణ వరకు వస్తే సిఎస్‌బి, సిరిసిల్లా, ఎపిలో వైజాగ్‌లో లోకల్ నేరగాళ్లను పట్టుకున్నారు. ఈ నేరగాళ్లు ఆయా ప్రాంతా లలో వుంటూ స్థానికుల చేత బ్యాంకు ఖాతాలను తెరిపించి, వారి పాస్ బుక్కులు, ఎటిఎం కార్డులు, దీని ద్వారా తీసుకుంటున్న సిం కార్డులను దుబాయ్, కాంబోడి యాతో పాటు మరికొన్ని దేశాలలో వుంటూ

### భారత్‌లో సహకరిస్తున్న వారిని వరుసగా అరెస్టు చేస్తున్న వైనం

భారత్‌లో సైబర్ నేరాలకు పాల్పడే నేరగాళ్లకు కమీషన్ పద్ధతిన సమకూరుస్తున్నారు. ఈ నేరగాళ్లు తాముండే ప్రాంతాల లో చిన్నా చితక వ్యాపారాలు చేసుకుంటూ ఎవరికి అనుమానం రాకుండా విదేశీ సైబర్ నేరస్తులతో మిలాఖత్ అవుతున్నారు. దుబాయ్, కాంబోడియా దేశాల నుంచి సాగుతున్న సైబర్ నేరాలు భారత్‌లోని అనేక నగరాలలోని పోలీసులకు సవాల్‌గా మారాయి. అక్కడి నేరగాళ్ల ధాటికి భారత్‌లోని అనేక నగరాలలో వేల సంఖ్యలో బా ధితులు కోట్లాది రూపాయలను పోగొట్టుకుంటున్నారు. దీనిపై దేశ వ్యాప్తంగా అందుబాటులో వున్న సైబర్ నేరాల నివారణ ఫోన్ నంబర్ 1930 వుండడం కొంత వరకు మేలు చేస్తున్నా చాలావరకు కేసుల్లో బాధితులు నిమిషాల వ్యవధిలోనే లక్షలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. ఈ విషయంలో పోలీసులు ప్రజలను నిరం తరం అప్రమత్తం చేస్తూనే వున్నా వీటి గురించి పెద్దగా తెలియని వారు మాత్రం మోసపోతూనే వున్నారు. విదేశాల్లో వుంటూ నేరాలకు పాల్పడే వారు భారత్ నుంచి అందిన భోగస్ బ్యాంకు ఖాతాలను వాడుతూ, అనంతరం ఆయా బ్యాంకుల ఎటిఎం కార్డుల ద్వారా నగదను విత్ డ్రా చేసుకుంటున్నారు. గతంలో భారత్‌లోని ఉత్త రాది, తూర్పు, ఈశాన్య రాష్ట్రాలలో ఈ తరహా నేరగాళ్లు ఎక్కువగా వుండే వారు. ఇప్పటికీ ఈ ప్రాంతాలలో సైబర్ నేరగాళ్లు వున్నా వీరికన్నా విదేశీ నేరగాళ్ల మోసా లు తీవ్రంగా వుంటున్నాయి. దీంతో ఓవైపు స్వదేశీ నేరగాళ్ల భరతం పడుతున్న పోలీసులు మరోవైపు విదేశీ నేరస్తులపైనా కొరడా ఝుళిపించసాగింది. ఈ విషయంలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆదర్శంగానూ దిక్సూచిగానూ నిలుస్తుండడం గమనార్హం. దేశంలోనే సైబర్ నేరగాళ్ల భరతం పట్టేందుకు ప్రత్యేక ంగా ఒక విభాగం ఏర్పాటవడం ఇదే తొలిసారి. రెండేళ్ల క్రితం ఏర్పాటైన ఈ విభాగం అద్భుత ఫలితాలను సాధించడం గమనార్హం. ఇప్పటికే లక్షల రూపాయలను మో సగాళ్ల బారిన పడి పోగొట్టుకున్న వారికి సిఎస్‌బి న్యాయం చేయడం గమనార్హం. నాలుగు రోజుల క్రితం సైబరాబాద్‌కు చెందిన ఓ మహిళ ఓ నేరగాడి బారినపడి 60 లక్షల రూపాయలు పోగొట్టుకోగా దీనిని గంట వ్యవధిలోనే సిఎస్‌బి జప్తు చేయించడం గమనార్హం. ఇంతకు ముందు కూడా ఇటువంటి ఘటనలు జరిగాయి. ఇదే స మయంలో సైబర్ నేరగాళ్ల బాధితుల్లో చాలా మందికి పోగొట్టుకున్న నగదులో 70 నుంచి 90 శాతం వరకు తిరిగి ఇప్పించడం విశేషం. ఇదంతా ఒక ఎత్తయితే విదేశాల్లో వుంటూ భారత్‌లో నేరాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లకు భారత్‌లో వందల సంఖ్యలో నేరగాళ్లు సహకరిస్తున్న విషయాన్ని సిఎస్‌బి గుర్తించి వారి భరతం పట్టేందుకు నిర్ణయించింది. ఇందులో భాగంగా ఆయా ప్రాంతాల పోలీసులను అప్రమత్తం చేస్తుండడంతో కొందరు లోకల్ నేరస్తులు పట్టుబడుతున్నారు. తాజాగా హై దరాబాద్‌లో ఇలాంటి నేరగాళ్లు ఐదుగురు దొరికిపోగా వీరివద్ద పెద్దసంఖ్యలో భోగస్ బ్యాంకు పాస్ బుక్కులు, సిం కార్డులు, ఎటిఎం కార్డులు లభ్యమయ్యాయి. వైజాగ్‌లోనూ ఇటువంటి నేరగాళ్లు దొరికిపోయారు. ఇదే సమయంలో కాంబోడియా దేశంలో వుంటూ నేరాలకు పాల్పడుతున్న కొందరు నేరగాళ్లను ఆయా నగరాల పోలీ సులు పట్టుకోగా ఇప్పుడు దుబాయ్‌లో వుంటూ సైబర్ నేరాలకు పాల్పడే వారిని పట్టుకునేందుకు సిఎస్‌బి రెడీ అవుతోంది. ఇదే సమయంలో మరికొన్ని దేశాలలో వుండే సైబర్ నేరగాళ్ల భరతం పట్టేందుకు కూడా సిఎస్‌బి సిద్ధమవుతోంది.

# ఆదిలాబాద్‌లో ట్రిపుల్ తలాక్.. నిందితుడి అరెస్టు

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** భారత్‌లో ట్రిపుల్ తలాక్‌ను కేంద్రం నిషధించినా అనేకచోట్ల ఇవి వెలుగు చూస్తూనే వున్నాయి. తాజాగా ఆదిలాబాద్ పట్టణంలో ఇటువంటి ఘటన వెలుగు చూడగా దీనిపై స్పందించిన పోలీసులు వెంటనే బాధిత మహిళ పక్షాన నిలిచి ఆమెకు ట్రిపుల్ తలాక్ ఇచ్చిన భర్తను అరెస్టు చేసి జైలుకు తర లించారు. వివరాలు ఇలావున్నాయి. ఆదిలాబాద్‌లోని కెఆర్‌కె కాలనీకి చెందిన జాస్మిన్ అనే యువతికి అదే ప్రాంతానికి చెందిన అతిక్‌తో 2017లో వివాహం జరిగిం ది. ఈ దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు వున్నారు. అయితే కొంత కాలంగా భార్య భర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి.

ఈ నేపథ్యంలో అతిక్ భార్యను హింసించ సాగాడు. దీంతో జాస్మిన్ పోలీసులకు 2023లో ఫిర్యాదు చేయగా దీనిపై కేసు నమోదయ్యింది. ఈ కేసుకు సంబంధించి కోర్టు జాస్మిన్‌కు ఆమె భర్త అతిక్ 7200 రూ పాయలు ప్రతీనెల ఇవ్వాలని ఆదేశించింది.

అయితే కొన్ని నెలల పాటు ఈ డబ్బులు ఇచ్చిన అతిక్ ఆ తరువాత ఇవ్వడం మానేశాడు. దీంతో బాధితురాలు మళ్లీ పోలీ సులను ఆశ్రయించింది. ఈ విషయం తెలుసుకున్న అతిక్ తన భార్యకు ఫోన్‌లో ట్రిపుల్ తలాక్ చెప్పి నీకు నాకు ఏ సంబంధం లేదని అన్నాడు. దీనిపై అతని భార్య మళ్లీ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఈ ఫిర్యాదు మేరకు అతిక్‌పై ముస్లిం మహిళల రక్షణకు సంబంధించిన సెక్షన్ 4, రెడ్‌విత్ 3 కింద కేసు నమోదు చేసిన ఆదిలా బాద్ పట్టణ పోలీసులు నిందితుడిని ఆదివారం అరెస్టు చేసి జైలుకు తరలించారు. తెలంగాణలో ట్రిపుల్ తలాక్ కేసుకు సంబంధించి ఇదే తొలి అరెస్టు కావడం గమనార్హం.



ప్రసంగిస్తున్న ఒడిశా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్.మురళీధర్

# కమ్యూనిస్టు ఉద్యమానికి తొలితరం నేతల్లో ఒకరు పుచ్చలపల్లి

## ఒడిశా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్.మురళీధర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 19, ప్రభాతవార్త:** కమ్యూనిస్టు ఉద్యమానికి తొలితరం నేతలలో ఒకరు పుచ్చలపల్లి సుందరయ్య అని ఒడిశా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది జస్టిస్ ఎస్.మురళీధర్ అన్నారు. ఆదివారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ స్మారకోపన్యాసం 'రాజ్యాంగ ప్రజాస్వామ్యం-భావప్రకటనా స్వేచ్ఛ-నేటి వాస్తవాలు'పై ఆయన ప్రసం గించారు. ఎస్వీకె.ట్రస్ట్ చైర్మన్, సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి. రాఘవులు అధ్యక్షత వహించారు. జస్టిస్ ఎస్.మురళీధర్ మాట్లాడుతూ సుందరయ్య ధనిక కుటుంబంలో పుట్టినా పేదల కష్టాలను, సమస్యలను తీర్చడంలో ప్రముఖపాత్ర పోషించారన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో కమ్యూనిస్టుల పాత్ర ఎంతో ఉందన్నారు. భావప్రకటన స్వేచ్ఛ, పత్రికాస్వేచ్ఛ దేశంలో అనేక పోరాటాల ఫలితంగా రాజ్యాంగంలో హక్కు కల్పించడం సాధ్యమైందన్నారు. నేడున్న పరిస్థితుల్లో దేశంలో వివిధ ప్రాంతాల నుంచి వెలువడుతున్న అన్ని జాతీయ దినపత్రికలు, ప్రచార సాధనాలు కేవలం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసే అడ్వర్‌టైజ్ మెంట్లపైనే ఆధారపడడం సిగ్గుచేటన్నారు. ప్రస్తుతం మీడియా రంగం పూర్తిగా పారిశ్రామికవేత్తల చేతుల్లోకి వెళ్లిందని అన్నారు. దేశంలో మీడియా స్వేచ్ఛ కోసం జరిగిన పోరాటంలో మీడియా స్వేచ్ఛ అనేది ఇంత అధ్వాన్నంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి, ఎస్వీకె మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్.వినయకుమార్, సభ్యుడు జి.బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంలో టిఎస్ఆర్టీసీ విలీనం ఎప్పుడో?

## గత ప్రభుత్వ హయాంలోనే ప్రక్రియ పూర్తి

## ఎన్నికల హామీ నిలబెట్టుకోవాలి : ఉద్యోగ సంఘాల డిమాండ్

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త :** టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో ఎప్పుడు విలీనం చేస్తారోనని సంస్థ ఉద్యోగులు, కార్మికులు ఎదురుచూస్తున్నారు. 2019లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏపీలో మాదిరిగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో సుదీర్ఘ సమ్మె జరిగింది. ఈ సమయంలో ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. ఇదే సమయంలో అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా కార్మికుల డిమాండ్‌ను సమర్థించింది. అయితే, అప్పటి ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులకు భారీగా ఫిట్‌మెంట్ పెంచడంతో పాటు రానున్న రోజుల్లో ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆ తరువాత ఈ డిమాండ్ తెరమరుగైంది. విలీనానికి సంబంధించిన ప్రక్రియ దాదాపు 90 శాతం గత ప్రభుత్వ హయాంలోనే పూర్తయింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 ఆగస్టులో ప్రభుత్వంలో టీఎస్ఆర్టీసీ విలీనం అంశాన్ని ఒక్కసారిగా తెరపైకి తీసుకొచ్చింది. అదే నెలలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో సానుకూలత వ్యక్తం కాగా అసెంబ్లీ సమావేశాలలో దీనిపై బిల్లు ప్రవేశపెట్టడంతో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. అనంతరం అప్పటి గవర్నర్ తమిళిసై ఆమోదం కోసం బిల్లును పంపగా, గవర్నర్ ఈ బిల్లుపై కొన్ని సందేహాలు వ్యక్తం చేస్తూ తిరిగి ప్రభుత్వానికి పంపారు. ఆ తరువాత జరిగిన పరిణామాల నేపథ్యంలో గవర్నర్ విలీనం బిల్లుకు సెప్టెంబర్‌లో ఆమోద ముద్ర వేయడంతో ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారినట్టు అయింది. అనంతరం ప్రభుత్వం టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తే ఉద్యోగులు, కార్మికుల జీత భత్యాలు ఎంత పెంచాలి ? వాటిని ఏ పద్ధతిలో చెల్లించాలి ? వంటి విషయాలపై విధివిధానాల రూపకల్పను ప్రత్యేకంగా ఓ కమిటీని వేసింది. ఈ లోపే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో విలీనం ప్రక్రియకు తాత్కాలికంగా బ్రేక్ పడినట్లయింది. మరోవైపు, అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము రాష్ట్రంలో అధికారంలోకి వస్తే టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని హామీ ఇచ్చింది. గత నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కార్మికులు, ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తు న్నాయి. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ఆర్టీసీ ఉద్యోగులకు ఇవ్వాల్సి న డీఏలన్నింటినీ క్లియర్ చేసింది. అలాగే, సీసీఎస్ డబ్బులను కూడా చెల్లించింది. అయితే, ఇప్పటికిప్పుడు సంస్థ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తే వారి జీతాలు పెంచా ల్సి ఉంటుంది. దీంతో ప్రభుత్వ ఖజానాపై భారం పడుతుంది. ఇది ప్రభుత్వానికి మరింత భారంగా మారే అవకాశం ఉన్నందున ప్రభుత్వం విలీనం అంశంపై అంతగా దృష్టి సారించడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. ఈ ప్రక్రియ గత ప్రభుత్వంలోనే పూర్తవుతుందని ఆశించామనీ, ప్రభుత్వం వెంటనే దీనిని పూర్తి చేసి తక్కువ జీతాలతో పని చేస్తున్న ఉద్యోగులకు ఊరట కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాయి. విలీనానికి సంబంధించి గత ప్రభుత్వం వేసిన కమిటీ వద్దనుకుంటే కొత్త కమిటీ వేసి వీలైనంత త్వరగా నివేదిక తెప్పించుకుని అమలు చేయాలని కోరుతున్నారు. దీంతో వేతనాలు కూడా పెరిగి తాము ప్రభుత్వ ఉద్యోగు లుగా పరిగణింప బడతామని ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# టిఎస్‌పిఎస్‌సి పేరు టిజిపిఎస్‌సిగా మార్పు?

## త్వరలో అధికారిక ఉత్తర్వులు విడుదల

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త :** తెలంగాణ స్టేట్‌కు సంక్షిప్త పదంగా ఇప్పటి వరకు వాడుతున్న టీఎస్‌ను టీజీగా మార్చాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల నేమ్ బోర్డులపై టీజీకి బదులుగా టీఎస్ అని రాయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వ నోటిఫికేషన్లు, లెటర్ హెడ్స్, అధికారిక పత్రాల్లో ఇకపై టీఎస్‌కు బదులు టీజీనే వాడాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే అన్ని ప్రభుత్వ సంస్థలు ఇప్పటి వరకు టీఎస్‌కు బదులుగా టీజీ అని రాస్తున్నాయి. ఇప్పటికే తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ పేరును టీజీఎస్‌పీడీసీఎల్‌గా మార్చారు. అయితే, తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పిఎస్‌సి)గా కొనసాగుతుండగా, దీనిని ఇకపై టీజీపీఎస్‌సిగా మార్చనున్నారు. మరికొద్ది రోజుల్లోనే దీనికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడనున్నట్లు సమాచారం.

# రూ. 150 కోట్ల మేర ముంచిన ఫైనాన్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

## బాధితులకు సిఎం న్యాయం చేయాలి: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 19, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన అమాయక ఎస్సీ, ఎస్టీ, బిసి ప్రజలను మోసంచేసి రూ. 150 కోట్లు దోచుకున్న ఓం సాయిరామ్ ఫైనాన్స్ కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకుని బాధితు లకు న్యాయం చేయాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 50 గ్రామాల బాధితులతో కలిసి ఆయన మాట్లాడారు. 50 గ్రామాల ప్రజల నుంచి అధిక వడ్డీ ఇస్తామంటూ డబ్బులను కంపెనీలో డిపాజిట్ చేయించుకుని మూడేళ్ల నుంచి డబ్బులు చెల్లించకుండా కాల యాపన చేస్తున్నారని బాధితులు వాపోయా రు. ఈ విషయంపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే సిఎం జోక్యం చేసుకుని బాధితుల వద్ద కంపెనీతీసుకున్న డబ్బులను రికవరీచేసి బాధితు లకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



బాధితులతో కలిసి మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**స్థానిక సంస్థల్లో బిసిలకు రిజర్వేషన్‌లు కేటాయించాకే ఎన్నికలు నిర్వహించాలి**

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా స్థానిక సంస్థల్లో బిసిలకు రిజర్వేషన్‌ల శాతాన్ని 23 శాతం నుంచి 42 శాతం వరకు పెంచాకే ఎన్నికలు నిర్వహించాలని ఆర్.కృష్ణయ్య ప్రభుతా ్వన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని మీడియా సమావేశంలో ఆయన హెచ్చ రించారు. తక్షణమే ప్రభుత్వం బిసి కులగణన చేపట్టి రిజర్వేషన్‌లు కేటాయించి ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# ఎంసెట్ ఫలితాల్లో బిసి గురుకులాలు మంచి ఫలితాలు సాధించడం హర్షణీయం

## రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త :** రాష్ట్ర విద్యా శాఖ ప్రకటించిన ఎంసెట్ 2024 ఫలితాల్లో బీసీ గురుకుల విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించడం పట్ల రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఫలితాలను ఆదర్శంగా తీసుకుని వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులు మరిన్ని ర్యాంక్‌లు సాధించేలా ఉన్నత నాణ్యతా ప్రమాణాలతో విద్యను అందించాలని పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఇప్పటికే గ్రీన్ చానెల్ ద్వారా మెస్ చార్జీలు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందనీ, బీసీ గురుకుల పాఠశాలలకు హాస్టల్‌లకు పక్కా భవనాలు నిర్మించేందుకు ఇప్పటికే ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందన్నారు.

బీసీ గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కరించి వారు మరిన్ని ఉన్నత ర్యాంకులు సాధించేలా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. బీసీ విద్యా ర్థులకు ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో గురుకులాలు పని చేస్తున్నాయని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం అన్నారు.

369 ర్యాంకులు సాధించిన స్ఫూర్తిని ఇతర విద్యార్థులను బోధనా సిబ్బందిని ఆయన అభినందించారు. ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులను మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి సైదులు అభినందించారు.

# మూడు నెలల్లో నాటుసారా నిర్మూలన

## ఉన్నతాధికారుల ఆదేశాలతో అధికార యంత్రాంగం అప్రమత్తం

## అక్రమంగా తరలిస్తున్న బెల్లం, వాహనాలు స్వాధీనం

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త :** తెలంగాణలో నాటుసారాను మూడు నెలల్లో నిర్మూలించాలన్న ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉన్నతాధికారుల ఆదేశాలతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.

ఇటీవల ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ కమిషనర్ శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించి నాటుసారాను రాష్ట్రంలో ఎక్కడా కనబడకుండా చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ యంత్రాంగం నిఘా పెంచి 24 గంటల్లోనే 25 లక్షల మేర నాటుసారా తయారీ, బెల్లం ఆలం వాహనాలు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు పలువురిని అరెస్టు చేశారు. మహారాష్ట్ర లాతూర్ నుంచి నాగర్‌కర్నూల్ జిల్లా తెల్కపల్లికి అక్రమంగా తరలిస్తున్న రూ.5 లక్షల విలువైన బెల్లంతో పాటు రూ.10 లక్షల విలువైన వాహనాన్ని పట్టుకున్నారు. ఇదే జిల్లాలో హైదరాబాద్ నుంచి వనపర్తి జిల్లాలోని కల్వకుర్తి, కొల్లాపూర్ ప్రాంతాలకు కర్ణాటక నుంచి అక్రమంగా తరలిస్తున్న బెల్లం, ఆలంతో పాటు రెండు వాహనాలు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని వ్యక్తులను అరెస్టు చేశారు.

అసిస్టెంట్ కమిషనర్ విజయ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో తమ సిబ్బందితో కలసి దాడులు నిర్వహించి రూ.10 లక్షలకు పైగా విలువచేసే బెల్లం, ఆలంను స్వాధీనం చేసుకున్నారు. కాగా, ఈ దాడుల పట్ల ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి అధికారులను అభినందించారు. ఇదే తరహాలో అన్ని జిల్లాల్లో ముందుకు సాగి మూడు నెలల్లో నాటు సారా నిర్మూలన లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.

# సహకార సమరం ప్రారంభం

## సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్‌కు జూన్ 6న ఎన్నికలు

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త :** తెలంగాణలో సహకార సమరం ప్రారంభమైంది. సహకార రంగంలో పేరొందిన సిరిసిల్లా సహకార అర్బన్ బ్యాంక్ పాలకవర్గ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట్ మండలాల్లో బ్యాంకింగ్ రంగంలో సేవలు అందిస్తున్న సిరిసిల్లా కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల 22వ తేదీన సహకార శాఖ అధికారులు జారీ చేయనున్నారు. ఈ నెల 27వ తేదీ నుండి 29వ తేదీ వరకూ నామినేషన్లను స్వీకరించనున్నారు. 30న నామినేషన్ల పరిశీలన, 31న నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. జూన్ 6న ఎన్నికలు జరగనున్నాయి. ఆ రోజు మధ్యాహ్నం వరకూ పోలింగ్ ఉండగా, అనంతరం కౌంటింగ్ ప్రారంభించనున్నారు. అదే రోజు రాత్రి ఫలితాలను ప్రకటించనున్నారు. సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికలకు సంబంధించి 12 డివిజన్లుగా విభజించారు. 12 మంది డైరెక్టర్ స్థానాల్లో ఎస్సీ, ఎస్టీలకు ఒక్కో స్థానం, మహిళ లకు రెండు స్థానాలు రిజర్వేషన్ చేశారు.

# నా భార్య నుంచి కాపాడండి!

## పోలీసులను వేడుకున్న బాధిత ఇంగ్లీష్ ప్రొఫెసర్



తల్లిదండ్రులతో కలిసి గాయాల ఫోటోలను చూపుతున్న ప్రొఫెసర్ టెమూజియన్

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 19, ప్రభాతవార్త:** తన భార్య నుంచి తనకు, నా తల్లిదండ్రులకు ప్రాణహాని ఉందని తగిన రక్షణ కల్పించాలని కోరుతూ ఓ బాధిత భర్త పోలీసులను వేడుకున్నారు. తనపైన కత్తితో నా భార్య మూడుసార్లు హత్యా ప్రయత్నంచేసి, శారీరకంగా, మానసికంగా, హింసిస్తున్నదని వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఎస్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అల్వాల్ నివాసి, ఇంగ్లీష్ ప్రొఫెసర్ టెమూజియన్ తన తల్లిదండ్రులు కలిసి మాట్లాడుతూ ఏడేళ్ల క్రితం పెద్దలు కుదిర్చిన ప్రకారం ఏపిలోని రాజోలు సమీపంలోని యువతితో తనకు వివాహం జరిగిందన్నారు. తాను హైదరాబాద్‌ని ఓ కళాశాలలో ఇంగ్లీష్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ అల్వాల్‌లో ఉంటున్నానని అన్నారు. పెళ్లయిన 15 రోజుల నుంచే తనపై వేధింపులకు పాల్పడు తున్నదని ఆరోపించారు. తమకు ఐదేళ్ల కొడుకున్నాడని, తమ ఇంటిని ఆమె పేరున రాయాలని, కోటి రూపాయలు ఇవ్వాలంటూ బెదిరిస్తున్నదన్నారు. శనివారం తనపై కత్తితో దాడిచేసిందని, తాను ఇంటినుంచి కట్టుబట్టలతో బయటకు వచ్చి అల్వాల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. పోలీసులు తన భార్యపై చట్టరీత్యాచర్యలు తీసుకుని నాకు, తల్లిదండ్రులకు రక్షణ కల్పిం చాలని బాధిత ప్రొఫెసర్ విజ్ఞప్తి చేశారు.

# మేము కబ్జా చేసినట్లు తేలితే ఆ స్థలం నుంచి వైదొలగుతాం

## ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

**హైదరాబాద్ (పేట్ బషీరాబాద్), మే 19, ప్రభాతవార్త:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుచిత్ర చౌరస్తాలో మాజీమంత్రి మల్లారెడ్డి భూవివాదంలో తాము ఏ సర్వే చేపట్టిన సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ఆదివారం కొంపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2015లో తనతోపాటు మరో ఎనిమిది మంది కలిసి సర్వే నెంబర్ 82/1/ఈఈలో నాలుగు వేల గజాల స్థలాని ్న కె.సుధామ అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేశామన్నారు. 2021లో శేరి శ్రీనివాస్‌రెడ్డికి అందరం కలిసి అమ్మేశామన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మంత్రి పదవిలో కొనసాగిన మల్లారెడ్డి ఆ స్థలంలో ఎందుకు నిర్మాణ పనులు చేపట్టలేదని ప్రశ్నించారు. కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చినా దానికి ఎలాంటి స్పందన ఇవ్వలేదన్నారు. సర్వే చేయడానికి నోటీసులు ఇప్పిస్తే దానికి స్పందించ కుండా తన వియ్యంకుడు మర్రి లక్ష్మారెడ్డితో సమాధానం పంపిం చాడని, స్థలంలో వెలిసిన తేజా వైన్స్‌ను నిషేధించాలని ఎక్సైజ్ శాఖకు, అందులో ఎలాంటి వ్యవహారాలు జరపరాదని మున్సిపల్, పోలీస్‌శాఖకు ఫిర్యాదులు చేసినా ఎవ్వరూ పట్టించుకోలే దన్నారు. సాటి ఎమ్మెల్యేగా గౌరవం ఇస్తానని, చట్టపరంగా వ్యవహరించాలని కోరారు. ఆ భూమిలో తమది ఏదైనా తప్పు అని తేలితే అక్కడి నుండి అందరం తప్పుకుంటా మన్నారు. అందుకు మల్లారెడ్డి ఏ సర్వే చేపట్టిన తమవారంత సిద్ధంగా ఉన్నామన్నారు.

**నేడు సిఎం రేవంత్‌రెడ్డిని కలుస్తా : మల్లారెడ్డి**

సుచిత్రలో నెలకొన్న భూ వివాదంపై మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. భూమి విషయంలో తన వద్ద ఉన్నవి తప్పుడు డాక్యుమెంట్స్ అని కాంగ్రెస్ నేతలు ఆరోపించడంపై తీవ్రంగా స్పందించారు. తన డాక్యుమెంట్స్ ఫేక్ అని నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు తాను సిద్ధమని మల్లారెడ్డి ప్రకటించారు. తనపై ఆరోపణలు చేసిన ప్రభుత్వ విప్ లక్ష్మణ్ సిద్ధమా? అని ప్రశ్నించారు. భూమి విషయంలో తన తప్పు ఉందని నిరూపిస్తే అన్నీ వదిలేసిపోతానని అన్నారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి, కలెక్టర్లను కలుస్తానని, తన వద్దనున్న ఒరిజినల్ డాక్యుమెంట్స్‌ని వారికి చూపిస్తానని మల్లారెడ్డి చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

# కాంగ్రెస్‌వి అన్నీ మోసపూరిత వాగ్దానాలే

## మాజీ మంత్రి కెటిఆర్

**భువనగిరి, ప్రభాతవార్త :** కాంగ్రెస్‌వన్ని మోసపూరిత వాగ్దానాలేనని, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆదివారం ఆయన వరంగల్, ఖమ్మం, నల్గొండ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించడమే కాకుండా ప్రజలను మభ్య పెట్టే ధోరణిని అవలంభిస్తూ రేవంత్‌రెడ్డి సర్కార్ పబ్బం గడుపుతుందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో రైతులకు రూ.73వేల కోట్ల రైతు బంధు నిదులను మాఫీ చేసిన ఘనత కేసిఆర్‌కే దక్కిందన్నారు. 13లక్షల మంది ఆడబిడ్డలకు కేసీఆర్ కిట్లు, 12 లక్షల మందికి కళ్యాణలక్ష్మి కింద నిదులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఢిల్లీలో మోసం చేసిన మోడీ, ఇక్కడి కేడీ అని చట్టసభల్లో కడిగి పారేసే విజ్ఞానవంతులైన ఏనుగుల రాకేశ్‌రెడ్డిని పట్టభద్రులు చట్టసభలకు పంపాలని ఆయన పిలుపునిచ్చారు. మరోసారి మోసపోకుండా సమిష్టితో, స్థానిక నాయకులు సమన్వయంతో నిర్వహించి రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి ఓటును కీలకంగా భావించి మరో వారం రోజుల్లోనే ఎన్నికలు జరగనున్నందున అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఛాలెంజ్‌గా ఎమ్మెల్సీ ఎన్నికను ఛాలెంజ్‌గా తీసుకుని అభ్యర్థి గెలుపుకు ప్రత్యేక దృష్టికి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బూడిద భిక్షమయ్యగౌడ్, పైళ్ళ శేఖర్‌రెడ్డి, గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డితోపాటు జిల్లా పరిధిలోని ఎంపీపీలు, జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మున్సిపల్ చైర్మన్‌లు, తదితరులు పాల్గొన్నారు.



# వేడికి సహజ మంత్రం !



పెరుగుతున్న వేడి మనల్ని ఉక్కిరిబిక్కిరి చేసేస్తోంది కదూ ! దీనికి ఉక్కబోతకి చర్మం జిడ్డెకనకడం, దదునదర్లు, దురద సహా ఇంకెన్ని సమస్యలో! పోగొట్టుకోవడానికి మార్కెట్‌లో బోలెడు ఉత్పత్తులు. కానీ ఖర్చేమో ఎక్కువ. దాన్ని తగ్గిస్తూ సహజ మార్గాలను ప్రయత్నిద్దామా? నిపుణులా వాటికే ఓటేయమంటున్నారు. అవేంటంటే..

◆ పనిమీద అలా బయటికి వెళ్లొచ్చామంటే చాలు. ముఖం ఎర్రగా కమిలిపోతుంది. కొందరిలో కాసేపటికి తగ్గుతుంది. కానీ చాలామందిలో దద్దుర్లు, చర్మమంతా నల్లగా మారడం లాంటివి కనిపిస్తాయి. తప్పించుకోవాలంటే ఇంటికి రాగానే ముఖాన్ని శుభ్రం చేసుకొన్నాక కలబంద గుజ్జును రాసి చూడండి. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఈ సమస్యలన్నింటికీ చెక్ పెట్టేస్తాయి. గ్రీన్ టీని చల్లార్చి దూదితో రాసి, ఆరాక కడిగినా మంచిదే.

◆ ఇంట్లో ఉన్నా ఉక్కబోత తక్కువా? అదేమో చెమటకాయలు, దురదలకు దారితీస్తుంది. సాధారణంగా పౌడర్ చల్లుతుంటాం కదా? బదులుగా ఓట్‌మీల్‌ని ప్రయత్నించండి. దీన్ని మెత్తగా పౌడర్‌లా చేసుకుని, బకెట్ గోరువెచ్చని నీటిలో రెండు పెద్ద చెంచాలు కలపాలి. పావుగంట అలా వదిలేసి, ఆ నీటితో స్నానం చేయండి. ఇలా తరచూ చేస్తే సరి. చర్మానికీ పోషణ అందుతుంది. సమస్యా అదుపులోకివస్తుంది.

◆ చెమటకి జిడ్డుగా అనిపిస్తుందని మాయిశ్చరైజర్‌ని రాయడానికి సందేహించేవారే ఎక్కువ. దీంతో చర్మం నిర్జీవంగా, కళావిహీనంగా తయారవుతుంది. రాత్రుల్లు స్నానం చేశాకగానీ, ఉదయం స్నానానికి ముందుగానీ కొబ్బరి నూనెను ఒళ్లంతా పట్టించండి. నలుగుకు ముందులా కాకుండా రెండు మూడు చుక్కలు వేసుకుంటూ మృదువుగా రాసుకుంటూ వెళితే చాలు. దీనిలో సమృద్ధిగా ఉండే ఫ్యాటీయాసిడ్లు కావాల్సిన తేమను అందిసూనతనే చర్మం అందంగా, ఆరోగ్యంగా ఉండేలానూ చూస్తాయి. అదీ జిడ్డే అనిపిస్తే పుచ్చకాయ రసాన్ని రాసుకొని, ఆరాక కడిగినా చాలు. చిన్నవే కానీ.. చర్మసంరక్షణలో చూపే ప్రయోజనమెంతో. ఈ చిట్కాలతో వేసవి నుంచి చర్మాన్ని కాపాడుకుందా మరి.

# స్వాతంత్ర్యోద్యమ కాలంలో వెలుగొందిన చీరెలు..



**అందమైన ఆ వస్త్రం తయారీకి ఎనిమిది పద్ధతుల్లో శుద్ధి అయిన పత్తి కావాలి. చేపముల్లు తప్పనిసరి. వీటికి అతివల చేతి నైపుణ్యం కూడా తోడయ్యింది కాబట్టే ఈ నేత చీరలు ఎక్కడెలేని ప్రత్యేకతను మూటకట్టుకున్నాయి. అవే పొందూరు నేత చీరలు. స్వాతంత్ర్యోద్యమ సమయంలో వెలుగొందిన ఈ నూరుకౌంట్ చీర మళ్లీ ట్రెండ్ అవుతోంది.**

మండుటెండల్లో పొందూరు చీర ఏసీలా చల్లగా పలకరిస్తుంది. ఎముకలు కొరికే గడ్డు శీతాకాలంలో..నులివెచ్చగా, హాయిగా చుట్టుకుంటుంది. ఇదొక్కటేనా ఎన్నో ప్రత్యేకతలున్న ఈ పొందూరు నేత రచ్చ గెలిచిన తరవాతే ఇంట గెలిచింది. అదెలా అంటారా? స్వదేశీ ఉద్యమ సమయంలో పొందూరు ఖద్దరు గొప్ప తనం గురించి తెలుసుకున్న గాంధీ.. ఈ మరిన్ని విషయాలు తెలుసుకోవడానికి స్వయంగా తన కొడుకు దేవదాస్ గాంధీని పొందూరుకు పంపించారట. ఇక్కడి వస్త్రాల తయారీ, నాణ్యతను చూసి దేవదాస్ ఎంతో ముచ్చటపడ్డారట. ఆయన చెప్పిన వివరాలతో మహాత్మ తన యంగ్ ఇండియా పత్రికలో అద్భుతమైన వ్యాసం రాశారు. అది చదివిన అనేకమంది నాయకులు, ఉద్యమకారులు పొందూరు గ్రామానికి క్యూ కట్టారు. అలా మొదలైంది పొందూరు వైభవం. ఆచార్య వినోభాభావే 1955లో శంకుస్థాపన చేసిన పొందూరు చేనేత సంఘ భవనమే.. నేడు ఆంధ్రా ఫైన్‌ఖాదీ కార్మిక అభివృద్ధి సంఘంగా మారింది. దీని పరిధిలో సుమారు 26 గ్రామాల ప్రజలు జీవనం సాగిస్తుంటే వీరిలో 200 మంది నేత కార్మికులు, 1500 మంది నూలు వడికేవారు ఉన్నారు. వీరిలో అత్యధికులు మహిళలే. ఈ గ్రామాల్లో ఏ ఇంటికి వెళ్లినా సున్నితమైన చేతులతో పత్తిని శుద్ధి చేసి వడుకుతోన్న స్త్రీలే ఎక్కువగా కనిపిస్తారు. 'పొందూరు నేత కోసం మొదట చేసే పని.. చేప ముల్లుతో పత్తిని శుద్ధి చేయడం. చాలా మంది ఆశ్చర్యపోతారు కానీ ఇది నిజమే. వాలుగ చేప దవడని ఇందుకోసం ఉపయోగిస్తాం. ఇదే మా ప్రధాన పరికరం. రాజమహేంద్రవరం పరిసరాల్లో మాత్రమే దొరకే ఈ చేపముల్లుని జాలర్లు మా కోసం ప్రేమగా ఇస్తారు. వీటిని మేం స్థానికంగా, ఒక్కోటి ఇరవై రూపాయలకు కొంటాం. దీంతో దూదిని ఏకడం వల్ల పత్తిలోని మలినాలు పోయి. వస్త్రం దృఢంగా ఉంటుందని అంటారు పొందూరు గ్రామానికి చెందిన కోరుకొండ సరోజిని.



**అక్కినేని మనసు దోచి ...** తెల్లని దుస్తులు ధరించాలనుకునే చాలామంది ఆశ పడే విషయం.. ఒక్క ఉతుకు తరవాత అవి మెరుపు పోవడం, నల్లగా ఆరడం, కానీ ఈ పొందూరు చీరలు, పంచెలు ఉతికేకొద్దీ ఇంకా ఇంకా వన్నెతేస్తాయి. అది మా గొప్ప తనం కాదు, చేనేత ఇక్కడి మహిళలు. వేసవిలో చల్లగా, తెల్లగా ఉండే ఈ పంచెల్ని అక్కినేని, సినారే వంటివారు ఎంతగానో ప్రేమించారు. బ్రాండ్ అంబాసిడర్లుగానూ మారారు. ఇప్పటికీ అక్కినేని అంచు పంచెలు' ఇక్కడ బాగా అమ్ముడవుతాయి. నూరు కౌంట్ మా ప్రత్యేకం. వాలుగ చేప దవడతో దూదిని ఏకిన తరవాత.. మగ్గానికి చేరే ముందు వివిధ దశల్లో శుద్ధిచేస్తాం. ఏకటం, నిడవటం, ఏకటం, పొల్లు తియ్యటం, మెత్తబరచటం, ఏకు చుట్టడం, వడకటం, చిలక చుట్టడం ఇలా ఎనిమిది దశలు ఉంటాయి.మేమే పత్తిని కొనుక్కుని ప్రత్యేక పనిముట్లను ఉపయోగించి పైన చెప్పి పద్ధతుల్లో సన్నని, స్వచ్ఛమైన నూలుపోగులుగానే చీరలు రూపొందిస్తాం. మా దగ్గర తయారయ్యే జాందాని చీరలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. పూర్తిగా చేతులతోనే నేస్తాం. ఒక్కో చీర ధర రూ.4000 నుంచి రూ.15000 వరకూ ఉంటుంది. తయారీకి 15-20 రోజులు పడుతుంది. ధరతో సంబంధం లేకుండా మేం నేసిన చీరలకు డిమాండ్ ఉంటుంది. మాజీ రాష్ట్రపతి ప్రతిభాపాటిల్, గాంధీజీ మనవరాలు తారాగాంధీ వంటివారు మా పొందూరు చీరల్ని ఎంతగానో ఇష్టపడ్డారని చెప్పుకొచ్చారు నేత కార్మికురాలు అనకాపల్లి శ్రీదేవి.

**మెదీకి వివరించి...** 75 ఏళ్ల జల్లేపల్లి కాంతమ్మ.. ఆరేళ్ల ప్రాయం నుంచీ ఈ నేత పనిలోనే ఉన్నారు. నూలును నాణ్యంగా వడికే నైపుణ్యం ఉన్న అతి కొద్దిమందిలో కాంతమ్మ ఒకరు. గాంధీజీ సిద్ధాంతాల్ని ఇప్పటికీ ఆచరిస్తోన్న కాంతమ్మని కలవడానికి దేశం నలుమూలల నుంచి చేనేత ప్రేమికులు వస్తూనే ఉంటారు. 2013లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు రావాల్సిందిగా ఎర్రకోట నుంచి ఆహ్వానం అందుకున్నారు కాంతమ్మ. అప్పుడే ప్రధాని మోదీకి ఖాదీ గొప్పతనం వివరించి, తన చేతులతో వడికిన నూలును బహుకరించారు. అయితే ఇంత పేరున్నా ఆర్థికంగా ప్రోత్సహం లేకపోవడంతో తరవాత తరాలు ఈ విద్యపై ఆసక్తి చేపించడం లేదు అని బాధపడుతున్నారు నేత కార్మికులు.

# కాల్షియం అందించే ద్రాక్ష



సీజన్‌తో సంబంధం లేకుండా దొరికే పండ్లలో ద్రాక్ష ఒకటి! పండైనా, ఎండినదైనా ఇది మనకు అందించే పోషకాలెన్నో! శారీరకంగానే కాదు.. మానసికంగానూ ఆరోగ్య ప్రయోజనాలు అందించే దీని గురించి తెలుసుకుందాం..

1. 30 దాటాక కొందరు మహిళల్లో ఎముక బలం తగ్గుతుంది. ద్రాక్షను తరచూ తీసుకోండి. దీనిలో క్యాల్షియం పొటాషియం, మెగ్నీసియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉండి, ఎముకలను దృఢంగా చేయడంలో సాయపడతాయి. పాలిఫినాల్ రక్తంలోని చెడుకొవ్వులనుకరిగించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. ★. ద్రాక్షలోని మెలటోనిన్ ప్రశాంతమైన నిద్రను అందిస్తుంది. ఒత్తిడిని దూరం చేస్తుంది. దీనిలోని పోషకాలు అల్జీమర్స్‌నీ దరి చేరనీయవు.★ యాంటీఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్, ఎండవల్ల జరిగే నష్టం నుంచి కాపాడతాయి. విటమిన్ సి చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా తయారయ్యేలా చేయడమే కాదు. రోగనిరోధకతనూ అందిస్తుంది. ★ కెలోరీలు తక్కువ, నీటి శాతం ఎక్కువ. అధిక మోతాదులో ఉండే ఫైబర్ బరువు తగ్గించటంలో సాయపడుతుంది. లుటిన్ కళ్ల ఆరోగ్యాన్ని సంరక్షిస్తుంది.

# అతిగా ఉడికిస్తున్నారా?

చికెన్‌ని వేగంగా వండాలి అనుకుంటే ఆ రుచి రాదు. దీన్ని దినుసులతో మారినేట్ చేసిన తర్వాత ఎంత సేపు ఉంచితే అంత రుచిగా ఉంటుంది. లేత చికెన్‌ని ఎంచుకుని.. అల్లం వెల్లుల్లి పేస్ట్, ఉప్పు, నూనె, పెరుగు లేదా నిమ్మరసం కలిపి 2 గంటలు పాటు ఉంచాలి. ఇంకా మృదువుగా రావాలనుకుంటే రాత్రంతా ఫ్రిజ్‌లో ఉంచొచ్చు. అంత సమయం లేదంటే కనీసం అరగంటైనా ఉంచాలి. ఇక ఉల్లిపాయల్ని గోధుమ రంగులోకి వచ్చే వరకు వేయించాలి. ముందే చికెన్ వేస్తే తీయగా ఉంటుంది. అలాగే చిక్కటి నరగేవీ కావాలనుకుంటే వేయించిన వాటిని మిక్సీ పట్టండి. తక్కువ మంట మీద ఉడకనివ్వాలి. టొమాటోలు వేస్తే కొంతమందికి నచ్చదు.



అలాంటప్పుడు టొమాటోలని ప్యూరీ చేసి వేస్తే కూరకి మంచి రుచి వస్తుంది. స్టౌ కట్టేయడానికి ఐదు నిమిషాల ముందు మసాలా పొడులు వేసుకోవాలి. చక్కని సువాసన వస్తుంది. అలాగే చికెన్‌ని ఎక్కువ సేపు ఉడికించ కూడదు.

# నడక నేర్చుకుంటూనే ..

బుడిబుడి అడుగులేసేటప్పుడు పడుతూ లేచే బుజ్జాయిలను చూసిన ప్రతిసారీ భయపడుతుంటాం. తప్పటడుగులేస్తూనే.. పరుగులు పెట్టాలనే వారి ఆసక్తి చూస్తుంటే ముచ్చటేసినా.. గాయాలవకుండా కాపలా కాస్తుంటాం. బ్రేక్ లేకుండా వారి నడక సాగేలా వాకర్స్ సాయాన్ని స్తాం. అలా నడకతోపాటు ఆట, కొత్తపాఠాలను నేర్పే సరికొత్త డిజైన్ వాకర్లు వచ్చాయి. అవేంటో చూద్దాం.





**బొమ్మల బండి..** 10-12 నెలల మధ్య చిన్నారులు తమని తాము నిల బెట్టుకవోడానికి తగిన శక్తిని కూడబెట్టుకంఉటారు. అడుగులేయడానికి ఏదైనా ఆసరా కోరుకుంటారు. ఆ సమయంలో వారు వినియోగించడం కోసం వాకర్ లేదా స్ట్రోలర్‌ను డిజైనర్లు ఇప్పుడు మరింత ప్రత్యేకంగా తీర్చి దిద్దుతున్నారు. ప్లాస్టిక్, చెక్క, స్టాండులకు చక్రాల ఏర్పాటుతో తేలిగ్గా కదులుతాయివి. అంతేనా, వీటిని నడక కోసం మాత్రమే కాకుండా బొమ్మలు పెట్టుకునే సౌకర్యాన్ని కల్పిస్తూ రూపొందిస్తున్నారు. దీనివల్ల మధ్య మధ్యలో కాసేపు కూర్చునీ వాటితో ఆడుకుంటారు. అలాంటి బొమ్మల బండ్లే ఇవన్నీ. భలేగున్నాయి కదూ..!





**ఆసక్తి కలిగిస్తూ..** పిల్లలు నడిచేటప్పుడు ఆసరాగా నిలిచే వాకర్స్ ఇప్పుడు ఎన్నో రకాలుగా దొరుకుతున్నాయి. అదనపు హంగులెన్నో అద్దుకుని ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా రకరకాల జంతువులూ, పక్షులబొమ్మలు, రంగుల్లో అక్షరాలు, ఇంద్రధనస్సుని తలపించే డిజైన్ల వంటివెన్నో వాకర్‌పై కనిపిస్తూ.. చిన్నారులకు కొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తున్నాయి. ఇవన్నీ వారిని ఆకర్షిస్తూ, ఆడుకోవాలనే ఆసక్తిని కలిగిస్తాయి. కొత్త విషయాలను నేర్చుకునేలా చేసి పలు రకాల నైపుణ్యాలనూ అందిస్తున్నాయి. ఇలాంటి ఓ వాకర్‌ని మీ బుజ్జాయికీ అందించాలనిపిస్తోంది కదూ..



# ఈ కాలంలో చర్మానికి జిడ్డు సమస్యా?

అసలే ఎండాకాలం.. చర్మాన్ని ఎంత జాగ్రత్తగా సంరక్షించుకున్నా ఏదో ఒక సమస్య తలెత్తుతుంది. ఇక జిడ్డు చర్మతత్వం ఉన్న వారి వెతలు చెప్పనక్కర్లేదు. ఎంత శుభ్రం చేసుకున్నా, ఎన్ని జాగ్రత్తలు పాటించినా వారి చర్మం పదే పదే జిడ్డుగా మారుతుంటుంది. నిజానికి మనం చేసే కొన్ని పొరపాట్లే ఈ సమస్యకు కారణమంటున్నారు నిపుణులు. తద్వా మొటిమలు, మచ్చలు, బ్లాక్‌హెడ్స్, వంటి ఇతర దుష్ప్రభావాలూ తప్పవంటున్నారు. మరి, వేసవిలో జిడ్డు చర్మతత్వం ఉన్నవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటో తెలుసుకుందాం..

**నీటి శాతం లోపిస్తే! ...** మన శరీరంలోని సెబేషియస్ గ్రంథులు విడుదల చేసే సీబమ్ చర్మాన్ని తేమగా ఉంచుతుంది అయితే అది మరింత ఎక్కువగా ఉత్పత్తవడం వల్ల చర్మం జిడ్డుగా మారుతుంది. నీళ్లు ఎక్కువగా తాగకపోయినా సీబమ్ ఉత్పత్తి పెరుతుందంటున్నారు నిపుణులు. అదెలాగంటే. మన శరీరాన్ని సరిపడా నీళ్లు అందనప్పుడు శరీరం తగిన నీటి స్థాయులు కోసం సెబేషియస్ గ్రంథులపై ఆధారపడుతుంది. తద్వారా అవసరానికి మించి సీబమ్ ఉత్పత్తి పెరుగు తుందంటున్నారు నిపుణులు. అదెలాగంటే. మన శరీరానికి సరిపడా నీళ్లు అందనప్పుడు శరీరం తగిన నీటి స్థాయుల కోసం సెబేషియస్ గ్రంథులపై ఆధారపడుతుంది. తద్వారా అవసరానికి మించి సీబమ్ ఉత్పత్తవుతుంది. ఇది జిడ్డు చర్మాన్ని మరింత జిడ్డుగా మార్చుతుంది. కాబట్టి ఇలా జరగకూడదంటే ఎవరికి వారు తమ బరువును బట్టి సరైన మోతాదులో నీళ్లు తాగడం ముఖ్యం.


**ఈ నూనెల వల్లే .. !** అందాన్ని పెంపొందించుకోవడంలో అత్యవసర నూనెల పాత్ర కీలకం! అయితే వీటిలో కొన్ని నూనెలు చర్మంపై జిడ్డును బ్యాలన్స్ చేసి.. మొటిమలు, అలర్జీ.. వంటి సౌందర్య సమస్యల నుంచి విముక్తి కలిగిస్తే.. మరికొన్ని నూనెలు మాత్రం ఈ జిడ్డుదనాన్ని మరింతగా పెంచుతాయంటున్నారు నిపుణులు. కొబ్బరినూనె ఇదే కోవకు చెందుతుందట! అందుకే ఈ సమస్య ఉన్న వారు రోజువారీ పాటించే సౌందర్య చికిత్సల్లో కొబ్బరి నూనెను ఉపయోగించకపోవడమే మంచిదంటున్నారు. అలాగే దీన్ని జుట్టుకు పట్టించినా.. జుట్టు కూడా మరింత జిడ్డుగా మారుతుంది.కాబట్టి జిడ్డు సమస్య మరీ ఎక్కువగా ఉన్న వారు మాత్రం కొబ్బరి బదులుగా రోజ్‌మేరీ, జెరానియం.. వంటి అత్యవసర నూనెల్ని ఉపయోగిస్తే.. సీబమ్ ఉతత్తి అదుపులో ఉంటుంది. ఫలితంగా చర్మం మరింత జిడ్డుగా మారకుండా జాగ్రత్తపడచ్చు.

**మాయిశ్చరైజర్ ఇలా...** జిడ్డు చర్మతత్వం ఉన్న వారు మాయిశ్చరైజర్ రాసుకుంటే చర్మం మరింత జిడ్డుగా మారుతుందని దాన్ని ఉపయోగించడమే మానేస్తుంటారు. కానీ ఇది కూడా చర్మం మరింత జిడ్డుగా మారేందుకు దోహదం చేస్తుంట. అలాగే ఒక చర్మతత్వం ఉన్న వారు మరో చర్మతత్వానికి



సంబంధించిన మాయిశ్చరైజర్ రాసుకున్నా ఈ సమస్య తలెత్తుతుందంటున్నారు నిపుణులు.

**మేకప్ ఎక్కువైనా ? ...** కొంతమందికి వృత్తిలో భాగంగా మేకప్ వేసుకోక తప్పదు. మరి కొంతమందికి రోజూ మేకప్‌తో తమ అందానికి మెరుగులు దిద్దుకుంటుంటారు. ఈ క్రమంలో



కొంతమంది మరీ ఎక్కువగా మేకప్ వేసుకుంటుంటారు. జిడ్డు చర్మతత్వం ఉన్న వారు ఇలా అధిక మొత్తంలో మేకప్ వేసుకునాన చర్మం మరింత జిడ్డుగా మారుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అదెలాగంటే మేకప్ వేసుకునే క్రమంలో చర్మ రంధ్రాలు మూసుకుపోవడంతో పాటు ఎక్కువ మొత్తంలో నూనెలు విడుదలవు తాయట! తద్వారా చర్మం మరింత జిడ్డుగా మారుతుంది. కాబట్టి మేకప్ మోతాదులో ఉండేలా చూసుకోవాలి. అదీ అత్యవసరమైతేనే వేసుకోవడం మంచిది.

# ఏకాగ్రతను పెంచే బంతాట

**కాలక్షేపం అంటూ ఫోన్లూ, ట్యాబ్‌లకు అతుక్కుపోతోన్న** పిల్లల మనసు మళ్లించాలంటే ఆరుబయట ఆడించే ఆటే సరైన మార్గం. ఇవి వారికి శారీరక శ్రమను అందించడమే కాదు, మెదడునీ చురుగ్గా ఉంచుతాయి. అలాంటిదే ఈ బ్యాలెన్సింగ్ బాల్ గేమ్. దీనికోసం మీరు చేయాల్సిందల్లా.. ముందు ఒక లక్ష్యం ఏర్పాటు చేయాలి. దానికి ఐదు మీటర్ల దూరం వరకూ కాస్త ఎడం ఇచ్చి సమాంతరంగా రెండు గీతలు గీయాలి. ఇద్దరు చిన్నారుల్ని లక్ష్యానికి మరోవైపు లైన్ చివర నిలబెట్టాలి. వారి చేతికి ఒకేలాంటి కర్రలిచ్చి ఇద్దరినీ పట్టుకోమనాలి. ఇప్పుడు వాటిపై ఓ బంతిని పెడితే, కింద గీత దాటకుండా ఆ బాల్ కింద పడకుండా ఇద్దరూ బ్యాలెన్స్ చేసుకుంటూ లక్ష్యాన్ని చేరుకోవాలి. ఈ ఆట ఏకాగ్రతను పెంచడంతో పాటు, ఇతరులతో సులువుగా కోఆర్డినేట్ చేసుకునే సామర్థ్యాన్ని పెంచుతుంది.



# నిర్లక్ష్యం చేస్తే..



ధర్మసాధనంబు తనువు అన్నారు. ఏ ధర్మాన్ని సాధించాలన్నా శరీరం ప్రధాన సాధనం. మోక్షం శారీరకమైంది కాకపోయినా దాన్ని సాధించటానికి శరీరం అవసరం. దేహం ఆరోగ్యంగా ఉంటే మనసు, హక్కు రెండూ నియంత్రణలో ఉంటాయి. ఈ మూడు కలిస్తేనే నరతికరణ శుద్ధి, యోగసిద్ధి ఇది మోక్షానికి మార్గం. కాబట్టి వీటన్నిటికీ మూలమైన శరీరాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. 'శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్' అని కదా ఆర్యోక్తి. అంటే ఏ ధర్మాన్ని సాధించాలన్నా ముందుగా శరీరాన్ని జాగ్రత్తగా పరిరక్షించ ఎకోవాలి అని అర్థం. శరీర పోషణ, మనసు నిలకడగా ఉంచుకోవడం, ఆత్మ స్వరూపం, పరతత్వ సాధన ఈ నాలుగూ జీవితంలో క్రమంగా సాధించవలసిన అంశాలు. వాటిని ఎలా సాధించాలో అనుగీత చెబుతుంది. అందువల్ల మోక్షసాదనలో శరీర ప్రాధాన్యాన్ని అశ్రద్ధ చేస్తే వచ్చే అనార్థలను విపులంగా వివరించింది అనుగీత. ఒక వ్యక్తి అత్యుత్సాహంతో తన స్థాయికి మించి కానీ, అలసత్వంతో తన స్థాయికి తగ్గి కానీ ప్రవర్తించ కూడదు. శరీర పోషణకు ఎంతో ముఖ్యమైన ఆహార స్వీకరణలో కూడా స్థాయి. కాలం, గుణాలను దృష్టిలో ఉంచుకోవాలి. ఎవరికి వారు తమ శరీరం-వాత, పిత్త,కఫ ప్రకృతుల్లో ఏదో గుర్తించి. దానికి అనుగుణమైన ఆహారం తీసుకోవాలి. అందుకు విరుద్ధమైన ఆహారం తీసుకోవడం, అతిగా తినడం, సమయానికి తినకపోవడం-ఈ మూడింటిపై ఎవరు శ్రద్ధ పెట్టరో. వారికి ఆహారమే శత్రువు అవుతుంది. రుతుచర్యను (రుతువును బట్టి జీవనశైలి) పాటించని శరీరంలో త్రిదోషాలు (వాత, పిత్త, కఫ) విజృంభించి ఆయా భాగాలను దెబ్బతీస్తాయి. ఆ బాధను కొంతకాలం భరించినప్పటికీ శరీరం రోగగ్రస్తంగానే జీవిస్తుంది. ఆ ఒత్తిడిని తట్టుకోలేని నాడు శరీరంలోని ప్రాణ శక్తులు తమ తమ స్థానాల్ని విడిచిపెట్టి వెళ్లిపోతాయి. అదే మరణమంటే ఇలా త్రివిధ దోషాలు, ఒక్కొక్కదాని లక్షణం, అది విజృంభించినప్పుడు శరీరంలో వచ్చే మార్పులు, దాని పర్యవసానాలు తదితర అంశాలతో ముక్తికి మూలమైన శరీర తత్వాన్ని విస్పష్టం చేస్తుంది

ఆధ్యాత్మికం

# సానుకూల భావన కోసం..



**ఒత్తిడి మనకు పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు. నిద్రలేమి, నెలసరి సమస్యలు.. ఇలా దీనికి కారణాలు బోలెడు. కాబట్టి ఓ రెండు నిమిషాలు ఇలా చేస్తే అది కాస్తా మటుమాయం.**

కళ్లు మూసుకొని దీర్ఘశ్వాస తీసుకొని వీలైనంత సేపు అలా పట్టి ఉంచండి. తర్వాత నెమ్మదిగా వదలాలి. ఈ ప్రక్రియలో ధ్యాసంతా పొట్ట మీదే ఉంచాలి. ఇలా రెండు నిమిషాలు చేస్తే చాలు. ఈ వ్యాయామం నాడీవ్యవస్థను నెమ్మదింపజేసి.. ఒత్తిడిని దూరం చేస్తుంది.

◆ చిన్న చిన్న వార్మప్‌లు.. నడుముపై చేతులు ఉంచి వెనక్కి వాలడం, జాగింగ్, స్ట్రెచింగ్ వంటివీ చేయొచ్చు. వేగంగా కొద్దిసేపు నడిచినా ఫలితం కనిపిస్తుంది. ◆. నేల మీద కాళ్లు ముడుచుకొని కూర్చోవాలి. కళ్లు మూసి, మీరు ప్రేమించే వాళ్లనో.. మీకు ఆనందాన్నిచ్చే సందర్భాన్నో గుర్తు తెచ్చుకోండి. మనసు ఇతర అంశాల మీదకి మళ్లి ఆందోళన దూరం అవుతుంది. మనసు లగ్నం కావట్లేదనిపిస్తే ఎదురుగా ఉన్న వస్తువుని తదేకంగా చూడండి. కళ్లు మూసి మరోసారి ప్రయత్నించండి. మనసు తేలిక పడుతుంది.

◆. ఇతరులతో పోలిస్తే మీరు ఏ అంశాల్లో మెరుగ్గా ఉన్నారో ఆలోచించుకోండి. కనీసం మూడు అంశాలను ఎతుక్కున్నా చాలు. జీవితం మీద సానుకూల భావన ఏర్పడుతుంది. ఇదీ ఒత్తిడిని తగ్గించే మార్గమే. పోనీ.. మంచి జోక్‌ని గుర్తుతెచ్చుకోండి.లేదా చదవండి.. నవ్వు ఎండార్ఫిన్లను విడుదల చేసి, ఒత్తిడిని దూరం చేస్తుంది.

◆ మొక్కల మధ్యకు వెళ్లండి. ఆ పూల సువాసనలు చూడండి. ఆ అవకాశం లేకపోతే ఆరోమా ఆయిల్‌ని వాసన చూడటమో.. సెంటెడ్ క్యాండిల్‌ని వెలిగించడమో చేసినా చాలు. ఇవి మనసును తేలికపరిచి ఒత్తిడిని తగ్గిస్తాయి.

# పంజాబ్‌పై హైదరాబాద్ విక్టరీ

## ఆఖరి మ్యాచ్‌లో సత్తా చూపిన ఆరెంజ్ ఆర్మీ

### 19.1 ఓవర్లలో 4 వికెట్ల తేడాతో విజయం

### పాయింట్ల పట్టికలో 2వ స్థానానికి ఎగబాకిన సన్ రైజర్స్



**ఢిల్లీ:** పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఆఖరి కీలక మ్యాచ్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు విక్టరీ సాధించింది. పంజాబ్ నిర్దేశించిన 215 పరుగుల లక్ష్యాన్ని 4 వికెట్ల తేడాతో 19.1 ఓవర్లలో సన్ రైజర్స్ ఛేదించింది. రాహుల్ త్రిపాఠి 33 పరుగులతో మెరుపు ఆరంభాన్ని ఇవ్వగా, అభిషేక్ శర్మ 66 పరుగులతో అర్థ సెంచరీతో ఆ జోరును అలాగే కొనసాగించాడు. వీరిద్దరకూ వెనుదిరిగాక నితీశ్‌రెడ్డి 37 పరుగులు, హెన్రిచ్ క్లాసెన్ 42 పరుగులు చేసి సూపర్ ఇన్నింగ్స్‌తో ఫినిషింగ్ టచ్ ఇచ్చి జట్టును విజయతీరాలకు చేర్చారు. ఈ గెలుపుతో సన్ రైజర్స్ హైదరాబాద్ పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి చేరుకుంది. హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో పరుగుల వరద పారే పిచ్‌పై ఆదివారం టాస్ గెలిచిన పంజాబ్ బ్యాటర్లు నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 214 పరుగులు చేసి సన్ రైజర్స్ ముందు భారీ లక్ష్యాన్ని ఉంచారు. 215 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సన్ రైజర్స్ హైదరాబాద్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. అర్షదీప్ సింగ్ వేసిన ఇన్నింగ్స్ తొలి బంతికే ట్రావిస్ హెడ్ ఒక బంతితో ఒక్క పరుగు కూడా చేయకుండా క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత రాహుల్ త్రిపాఠి 18 బంతుల్లో 33 పరుగులు, 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో కాసేపు మెరుపులు మెరిపించాడు. అనంతరం దూకుడుగా ఆడే ప్రయత్నంలో హర్షల్ పటేల్ బౌలింగ్‌లో త్రిపాఠి వెను తిరగ్గా, క్రీజులోకి వచ్చిన నితీశ్‌రెడ్డి 25 బంతుల్లో 37 పరుగులు, ఒక ఫోర్, 3 సిక్స్‌లతో నలకడగా ఆడాడు. అదే సమయంలో మరో ఎండ్‌లో అభిషేక్ 28 బంతుల్లో 66 పరుగులు, 5 ఫోర్లు, 6 సిక్స్‌లతో బౌండరీల వర్షం కురిపించాడు. అభిషేక్ కొట్టుడుకు మ్యాచ్ త్వరగా ముగిసేలా కనిపించింది. ఆ సమయంలో పార్ట్ టైమ్ బౌలర్ శశాంక్ సింగ్ దెబ్బకొట్టాడు. ప్రమాదకర అభిషేక్ 28 బంతుల్లో 66 పరుగులకు పెవిలియన్ చేర్చాడు. అయినప్పటికీ పంజాబ్‌కు ఊరట దక్క లేదు. క్రీజులోకి వచ్చిన క్లాసెన్ 26 బంతుల్లో 42 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో అలరించాడు. అయితే పంజాబ్‌బౌలర్లలో అర్షదీప్ సింగ్, హర్షల్ పటేల్ రెండు వికెట్లు పడగొట్టగా, హర్‌ప్రీత్ బ్రార్, శశాంక్ సింగ్ చెరో వికెట్‌ను తమ ఖాతాలో వేసుకున్నారు. చివర్లో సన్ రైజర్స్ 19.1ఓవర్లలో 6వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేధించింది. అంతకు ముందు పంజాబ్ ఓపెనర్లు ప్రభ్ సిమ్రాన్ సింగ్ 69 పరుగులతో అర్థ సెంచరీ బాదగా, అథర్వ తైడే 46 పరుగులతో వీరవిహారం చేశారు. వీరి బాదుడుతో పవర్ ప్లేలో పంజాబ్ వికెట్ పడకుండా 61 పరుగులు కొట్టింది. అయితే ప్రభ్ సిమ్రాన్, అథర్వ తైడే జోడీని 97 వద్ద నటరాజన్ విడదీయడంతో హైదరాబాద్ జట్టు ఊపిరి పీల్చుకుంది. ఆ కాసేపటికే ప్రభ్ సిమ్రాన్ స్పిన్నర్ వియస్కాంత్ ఓవర్లో భారీ సిక్సర్‌తో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం రీలే రసువో 49 పరుగుల బౌండరీలతో ఉప్పల్ స్టేడియాన్ని హోరెత్తించాడు. అయితే స్వల్ప వ్యవధిలో ప్రభ్ సిమ్రాన్, రసువోతో పాటు, 2 పరుగులు చేసిన శశాంక్ సింగ్, 2 పరుగుల చేసిన అశుతష్ శర్మలు ఔట్ కావడంతో పంజాబ్ స్కోరు నెమ్మదించింది. కానీ నితీశ్ వేసిన 20వ ఓవర్లో జితేశ్ శర్మ 32 పరుగులతో నాటౌట్‌గా పంజాబ్ స్కోర్ 200 దాటించాడు.




## థాయ్‌లాండ్ ఓపెన్ టైటిల్ భారత్ కైవసం

**ఢిల్లీ:** థాయ్‌లాండ్ ఓపెన్ ఫైనల్‌లో టైటిల్‌ను భారత్ కైవసం చేసుకుంది. థాయ్‌లాండ్ ఓపెన్ పురుషుల డబుల్స్ ఈవెంట్ ఫైనల్‌లో భారత్ స్టార్ షట్లర్ల జోడీ టైటిల్‌ను ముద్దాడింది. భారత్ షట్లర్లు సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి ద్వయం ఆదివారం థాయ్‌లాండ్ ఓపెన్ ఫైనల్స్‌లో విజయం సాధించారు. చైనీస్ జోడీ చెన్ బో యంగ్-లి యూతో జరిగిన థాయ్‌లాండ్ ఓపెన్ ఫైనల్స్‌లో సాత్విక్-చిరాగ్ జంట 21-15, 21-15 తేడాతో వరుస సెట్లలో అలవోకగా నెగ్గారు.

## భారత్ స్టార్ బాక్సర్ నిఖత్‌కు పసిడి పతకం



**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక పారిస్ ఒలింపిక్స్‌కు ముందు భారత్ స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్, మీనాక్షి పసిడి పతకంతో మెరిశారు. ఎలోర్డా బాక్సింగ్ టోర్నీలో మహిళల విభాగంలో నిఖత్ తోపాటు, మీనాక్షి టైటిళ్లతో తళుక్కుమన్నారు. ఆస్తానాలో జరిగిన మహిళల 52 కిలోల ఫైనల్ బౌట్‌లో నిఖత్ జరీన్ 5-0తో కజకిస్థాన్‌కు చెందిన జాజిర ఉర్రబయేవాపై అద్భుత విజయం సాధించింది. ఆది నుండే తనదైన దూకుడు ప్రదర్శించిన ఈ ఇందూరు బాక్సర్ ప్రత్యర్థికి ఎక్కడా అవకాశం ఇవ్వకుండా ముందుకు సాగింది. పదునైన పంచ్‌లకు తోడు, జాబ్స్, హుక్స్‌తో రౌండ్ రౌండ్‌కు తన ఆధిక్యాన్ని పెంచుకుంటూ పోయింది. మరోవైపు 48 కిలోల తుది పోరులో మీనాక్షి 4-1తో ఉజ్బెకిస్థాన్‌కు చెందిన రమనోవా సైదాహోన్‌పై గెలిచి పసిడి పతాకాన్ని ఖాతాలో వేసుకుంది. మిగిలిన బౌట్లలో 50 కిలోల విభాగంలో అనామిక, 60 కిలోల విభాగంలో మనీశ రజత పతకాలు సాధించారు. యైఫబాసింగ్, అభిషేక్, విశాల్, గౌరవ్ చాహాన్, సోను మంజు, షలకసింగ్, మోనిక కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. దీంతో భారత్ మొత్తంగా 12 పతకాలతో టోర్నీని ఘనంగా ముగించింది.

## టి20 వరల్డ్ కప్‌కు టీమిండియా రెడీ

### ఫస్ట్ బ్యాచ్ 25న న్యూయార్క్ పయనం?

### మిగిలిన వారు ఐపిఎల్ ఫైనల్ మ్యాచ్ తర్వాతే



ఢిల్లీ: ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీ కోసం టీమిండియా సిద్ధమవుతోంది. జూన్ 2వ తేదీన ప్రారంభం అవుతున్న ఈ వరల్డ్ కప్ టోర్నీ 30 వరకూ అమెరికా, న్యూజిలాండ్‌లలో జరగనుంది. ఈ నేపథ్యంలో టీ 20 ప్రపంచ కప్ దగ్గర పడుతున్నందున ఇప్పటికే జట్లన్నీ తమ ప్రయాణానికి సంబంధించిన ఏర్పాట్లను చేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా టీమిండియా జట్టు కూడా బయల్దేరేందుకు న్యూయార్క్ వెళ్లే ఏర్పాట్లలో తలమునకలై ఉంది. అయితే ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2024, సీజను 17 తుది దశకు చేరుకున్న పరిస్థితుల్లో టీమిండియా ప్లేయర్లు అందరూ ఒకే సారి వరల్డ్ కప్ వేదిక అయిన అమెరికా న్యూయార్క్ వెళ్లడం లేదు. ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఎలిమినేట్ అయిన జట్లలోని టీ 20 వరల్డ్ కప్ టోర్నీకి ఎంపికైన ప్లేయర్లు మాత్రమే ఈ నెల 25వ తేదీన న్యూయార్క్ వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. మిగిలిన వారంతా ఈ నెల 26వ తేదీన ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ ఆడిన తర్వాత బయలు దేరనున్నారు. వాస్తవానికి ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించని జట్లలోని ఆటగాళ్లు ఈ నెల 21వ తేదీన న్యూయార్క్ వెళ్లాల్సి ఉంది. అయితే వారి ప్రయాణ షెడ్యూల్‌లో మార్పులు జరగడం వల్ల ఈ నెల 25న మొదటి బ్యాచ్ వెళుతోంది. వీరిలో కెప్టెన్ రోహిత్ శర్మ, హార్థిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్, అక్షర్ పటేల్, అర్షదీప్ సింగ్ తదితర కొంత మంది ప్లేయర్లు తమ సహాయక సిబ్బందితో కలిసి ఈ నెల 25న న్యూయార్క్‌కు బయలు దేరనున్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫైనల్లో పాల్గొన్న జట్లలోని ప్లేయర్లు మాత్రం ఇక్కడే ఉండి ఈ నెల 27న న్యూయార్క్‌కు వెళ్లనున్నారు. అలాగే బంగ్లాదేశ్‌తో సన్నాహక మ్యాచ్‌కు ముందుకు కనీసం మూడు నుండి నాలుగు నాణ్యమైన నెట్ సెషన్లు జరగనున్నాయి. కాగా ఈ టోర్నీలో 20 దేశాలు తలపడనున్నాయి. ఈ 20 జట్లను నాలుగు గ్రూపులుగా విభజించి లీగ్ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. యూఎస్ఏ, కెనడా, యుగానా దేశాల జట్లు ఈ టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో ఆడటం ఇదే మొదటి సారి. జూన్ 2 నుండి 30 తేదీ వరకూ టోర్నీ జరగనుంది. జూన్ 5న న్యూయార్క్ వేదికగా ఐర్లాండ్‌తో టీమిండియా తమ మొదటి మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత జూన్ 9న జరిగే మ్యాచ్‌లో టీమిండియా పాకిస్థాన్‌తో ఢీ కొట్ట నుంది. ఇక భారత్ జట్టులో రోహిత్ శర్మ (కెప్టెన్), హార్థిక్ పాండ్య (వైస్ కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, అర్షదీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీ, సిరాజ్ ఉన్నారు.

# మధ్యస్థాయి టెక్ కంపెనీలకు కష్టాలే..

**ముంబై, మే 19:** ఐటి రంగంలోని కంపెనీల భవితవ్యం పూర్తిగా మారిపోయింది. వ్యాపార మందగమనంతో పాటు మారిన క్లైయింట్ల ధోరణితో మధ్యస్థాయి టెక్ సేవల కంపెనీలకు కష్టాలు మొదలయ్యాయి. దీంతో ఆ సంస్థలో పనిచేస్తు న్న టెక్కీలు తమ ఉద్యోగ భద్రతపై ఆందోళన చెందుతున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మిడ్-టైర్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కంపెనీలు తమ రంగంలోని పెద్దసంస్థల కంటే ఎక్కువ నష్టాన్ని చవిచూశాయి. వాస్తవానికి



క్లయింట్లు వెండర్ కన్సాలిడేషన్ డీల్‌లు ఈ కంపెనీలు రాబడి వృద్ధిలో క్షీణతకు దారితీశాయి. దీనికి తోడు కీలక మార్కెట్లలో అనిశ్చిత స్థూల ఆర్థిక పరిస్థితుల కారణంగా క్లయింట్లు తక్కువ టెక్ ఖర్చు చేయడం గతకొన్ని త్రైమాసికాలుగా ఐటి కంపెనీలకు ఇబ్బందులను పెడుతోంది. పెద్ద కంపెనీలు తమ వెండర్లను తగ్గించిన సమయంలో మిడ్-టైర్ కంపెనీలపై భారం పడింది. ఇది పరోక్షంగా మార్జిన్‌లపై ఒత్తిడి తెచ్చింది. వాస్తవానికి ఐటి పరిశ్రమలో విక్రేత కన్సాలిడేషన్ ఒప్పందాల్లో క్లయింట్‌లు సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి సరఫరాదారుల సంఖ్యను తగ్గించుకుంటారు. ఇది తరచుగా పెద్ద ఐటి కంపెనీలకు సానుకూలంగా మారుతుంటుంది. ఇక్కడ కంపెనీలకు-క్లయింట్లకు మెరుగైన ధరలకు డీల్ చేసుకునేందుకు వెసులుబాటు కల్పిస్తుంది. ఇదే క్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, జనరేటివ్ ఏఐ వంటి సాంకేతికతలపై ఖర్చు చేయడం వల్ల తక్కువ నిధులు కలిగి ఉంటే చిన్న కంపెనీలకు, అదనపు ఖర్చులకు దారితీశాయని నిపుణులుఅంటున్నారు. ప్రస్తుతం మిడ్‌టైర్ కేటగిరీకిందకు వచ్చే ఐటి సేవల కంపెనీలను పరిశీలిస్తే, ఎల్‌టిఐమైండ్‌ట్రీ, పెర్సి స్టెంట్ సిస్టమ్స్, ఎల్అండ్‌టి టెక్నాలజీ సర్వీసెస్, కోఫోర్జ్, కెపిఐటి టెక్నాలజీస్ ఉన్నాయి. ఈ కేటగిరీలోని కంపెనీలుప్రధానంగా తమ వ్యాపారంలో కీలకమైన క్లయింట్లపైనే ఆధార పడతాయని అన్నారు. అందువల్ల తమ ఖాతాదారులకు ఏదైనా జరిగితే వాటి వ్యాపారం పూర్తిగా దెబ్బతింటుంది. పెద్దకంపెనీలు తమ వెండార్లను తగ్గించినప్పుడల్లా మధ్యస్థాయి కంపెనీలు ఎక్కువగా నష్టపోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో కంపెనీలు పునరుద్ధరణ చర్యలుచేపట్టి ఉద్యోగుల సంఖ్యను, ఖర్చులను మదింపు చేసుకుంటుంటాయి. 2024 ఆర్థికసంవత్సరంలోచాలా మధ్యస్థాయి కంపెనీల ఆదాయ వృద్ధి భారీగా తగ్గినట్లు ఇటీవల కంపెనీల ఫలితాలు వెల్లడించాయి.

## ఆన్‌లైన్ బీమా ప్లాట్‌ఫామ్‌ల చీటింగ్

**న్యూఢిల్లీ, మే 19:** ఆన్‌లైన్ బీమా ప్లాట్‌ఫామ్‌లు పాలసీ సమయంలో మోసపూరిత పద్ధతులను విస్తృతంగా ఉపయోగిస్తున్నట్లు సర్వేలో వెల్లడైంది. దేశవ్యాప్తంగా 309 జిల్లాల్లో 36వేల మంది పాలసీదారులు ఈ సర్వేలో పాల్గొన్నారని సంస్థ తెలిపింది. ఇందులో 66 శాతం మంది పురుషులు కాగా, 34 శాతం మంది మహిళలు ఉన్నట్లు చెప్పింది. 49శాతం మంది టైర్ 1 సిటీ నుంచి 24శాతం మంది టైర్ 2 సిటీ, 27శాతం మంది టైర్ 3, 4 గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు సర్వేలో పాల్గొన్నట్లు తెలియచేసింది.





సర్వేలోని వివరాల ప్రకారం ఆన్‌లైన్ బీమాను కొనుగోలు చేసిన 61శాతం మంది 'సబ్‌స్క్రిప్షన్ ట్రాప్'లో పడుతున్నారు. తర్వాత తమ పాలసీని రద్దు చేసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారు. 86శాతం బీమా ప్లాట్‌ఫారమ్‌లు తరయూ 'నగ్గింగ్' విధానాన్ని ఉపయోగిస్తున్నాయి. పాలసీని రద్దు చేయడానికి ప్రయత్నిస్తున్నప్పుడు సరైన పరిష్కారం చూపకుండా సందేశాలతో సమాధానమిస్తున్నాయి. 57శాతం మంది పాలసీదారుల నుంచి ఆన్‌లైన్ బీమా ప్లాట్‌ఫామ్‌లు అనవసరమైన వ్యక్తిగత వివరాలు కోరుతున్నాయి. ఆ సమాచారాన్ని దుర్వినియోగం చేస్తున్నాయి. 'జీవిత బీమా, ఆరోగ్య బీమా, మోటారు, ఆస్తి వంటి బీమా పాలసీను అమ్మేప్పుడు పాలసీదారులకు ఏజెంట్లు పూర్తి వివరాలు తెలియచేయడం లేదు. తమ టార్గెట్లు చేరుకోవాలనే ప్రయత్నంలో ఎక్కువ ఇన్సెంటివ్ ఉన్న వాటికే ఏజెంట్లు ప్రాధాన్యం ఇస్తున్నారు. అందులోని పరిమితులు, నిబంధనలను చెప్పడంలేదు. పాలసీదారులు కూడా ఆ 'టర్మ్స్ అండ్ కండిషన్' పత్రాలను పూర్తిగా చదవకుండానే పూర్తిగా ఏజెంట్‌ను నమ్మి బీమా తీసుకుంటున్నారు. ఏదైనా ఒక పాలసీ పరిమిత కాలంలో మాత్రమే అందుబాటులో ఉంటుందని వినియోగదారులకు తప్పుడు సమాచారం ఇస్తూ లేని అత్యవసరాన్ని సృష్టిస్తున్నారు' అని కూడా తెలిపింది. ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకునే వారి సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలో బీమారెన్యువల్,రద్దుకు సంబంధించిన ఫిర్యాదులు అధికమవుతున్నాయని నివేదిక తెలిపింది. గత 9 నెలల్లో ఆన్‌లైన్ బీమా ప్లాట్‌ఫామ్‌లపై మిస్ సెల్లింగ్, మానిప్యులేటివ్ సెల్లింగ్ ఫిర్యాదులు ఎక్కువయ్యాయని సర్వే ద్వారా తెలిసింది.

## వాణిజ్యం

## జూన్ నుంచి బ్రైట్‌కామ్ ట్రేడింగ్ బంద్..

**ముంబై, మే 19:** ఇటీవలకాలంలో స్టాక్‌మార్కెట్లోలోని ఇన్వెస్టర్లకు మోసాల నుంచి కాపాడేందుకు నియంత్రణ సంస్థలు కృషి చేస్తున్నాయి. ఈ క్రమంలో నిబంధనలు పాటించని కంపెనీలపై తమ కఠిన వైఖరిని కొనసాగిస్తున్నాయి. అయితే ఇవి కొంత మంది ఇన్వెస్టర్లను కష్టాల్లోని నెట్టేస్తున్నాయి. వాస్తవానికి నేషనల్ స్టాక్ ఎక్చేంజీ బ్రైట్‌కామ్ గ్రూప్ షేర్లను జెడ్ కేటగిరీ కిందకు చేర్చింది. అలాగే జూన్ 14 నుంచి కంపెనీ షేర్లలో ట్రేడింగ్ నిలిపివేస్తున్నట్లు ఎన్ఎస్ఇ ప్రకటించింది. అయితే 15 రోజుల తర్వాత ట్రేడింగ్ పునరుద్ధరించబడుతుందని వెల్లడించినప్పటికీ అవి జెడ్ కేటగిరీ కింద జరుగుతాయని పేర్కొంది. దీంతో కంపెనీ షేర్లు కేవలం వారంలో ఒక్కరోజు చొప్పున తర్వాత 6 నెలల పాటు ట్రేడింగ్ కొనసాగించనున్నాయి. వాస్తవానికి కంపెనీ ఎన్ఎస్ఇ రూల్స్ ప్రకారం వరుసగా రెండు త్రైమాసికాల్లో తమ ఆర్థిక ఫలితాలను ప్రకటించడంలో ఫెయిల్ కావడంతో కఠిన చర్యలు వచ్చాయి. ఇదే క్రమంలో కంపెనీ ప్రమోటర్ సురేష్ రెడ్డి షేర్ల అలాట్‌మెంట్ కేసులో ఉన్న తరుణంలో గందరగోళ పరిస్థితులు కంపెనీలో కొనసాగుతున్నాయి. దీంతో కంపెనీలో షేర్లు కలిగి ఉన్న దాదాపు 5.7 లక్షల మంది రిటైల్ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడి విలువను రోజురోజుకూకోల్పోతున్నారు. ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో ప్రస్తుతం షేర్ లోయర్ సర్క్యూట్ తాకుతూ ఇన్వెస్టర్ల సంపదను క్షీణింపజేస్తోంది. ఈ తరుణంలో ఎన్ఎస్ఇ చర్యల తర్వాత త్రైమాసిక ఫలితాలకు సంబంధించి బ్రైట్‌కామ్ గ్రూప్ ఒక వివరణను విడుదల చేసింది. జూన్ 11 నాటికి 2023-24 ఆర్థిక సంవత్సరం రెండవ, మూడవ త్రైమాసికానికి సంబంధించిన ఫలితాలను ప్రకటించేందుకు కృషి చేస్తున్నట్లు బ్రైట్‌కామ్ గ్రూప్ స్టాక్ ఎక్చేంజీలకు వివరణ ఇచ్చింది. దీనికోసం తమ బృందం శ్రద్ధగా పనిచేస్తోందని వెల్లడించింది. ఈ టైమ్‌లైన్‌లకు కట్టుబడి ఉండడం ద్వారా




ట్రేడింగ్ సస్పెన్షన్ నుంచి తప్పించుకోగలమనే నమ్మకం తమకు ఉందని గ్రూప్ తెలిపింది. వాస్తవానికి ఆగస్టు 2023లో బ్రైట్‌కామ్ గ్రూప్‌పై సెబి కఠినంగా వ్యవహరించింది. ఆ తర్వాత గ్రూప్ చైర్మన్ సురేష్ రెడ్డి, సిఎఫ్‌వో నారాయణ్‌రాజులను పదవుల నుంచి తొలగించారు. అదే సమయంలో బ్రైట్‌కామ్ గ్రూప్‌పై చర్యను సడలించడానికి సెబి నిరాకరించింది.

## స్మార్ట్‌ఫోన్ యూజర్లకు కేంద్రం అలర్ట్

**ముంబై, మే 19:** దేశంలోని స్మార్ట్‌ఫోన్ యూజర్లకు ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సిఇఆర్టి-ఇన్) హెచ్చరిక జారీచేసింది. ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టంలోని లోపాల కారణంగా మీ ఫోన్ హ్యాకింగ్‌కు గురయ్యే ప్రమాదం ఉందని పేర్కొంది. ఈ లోపాలను ఆధారంగా చేసుకుని హ్యాకర్లు చాలా సులభంగా మీ ఫోన్‌ను తమ కంట్రోల్‌లోకి తీసుకోవచ్చుని, ఫోన్‌లోని మీ వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించే అవకాశం ఉందని చెప్పింది. దీనిని అడ్డుకోవడానికి ఇండియన్ స్మార్ట్ ఆండ్రాయిడ్ యూజర్ల కోసం అప్‌డేట్ వెర్షన్‌ను రిలీజ్ చేసినట్లు తెలిపింది. వెంటనే మీ ఆండ్రాయిడ్ ఫోన్‌ను అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. దేశంలో చాలా వరకు స్మార్ట్‌ఫోన్లు ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌తోనే పని చేస్తున్నాయని సిఇఆర్టిఇన్ పేర్కొంది. ఇప్పటికే పాతవెర్షన్‌లోనే ఉన్న స్మార్ట్ ఫోన్లలోని హ్యాకర్లు సులభంగా ప్రవేశిస్తారని, యూజర్‌కు కోసం అప్ డేట్ వెర్షన్‌ను రిలీజ్ చేసినట్లు తెలిపింది. వెంటనే మీ ఆండ్రాయిడ్ ఫోన్‌ను అప్ డేట్ చేసుకోవాలని సూచించింది. దేశంలో చాలా వరకు స్మార్ట్‌ఫోన్లు ఆండ్రా



యిడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌లోనే పని చేస్తున్నాయని సిఇఆర్టి-ఇన్ పేర్కొంది. ఇప్పటికే పాత వెర్షన్‌లోనే ఉన్న స్మార్ట్ ఫోన్‌లలోకి హ్యాకర్లు సులభంగా ప్రవేశిస్తారని, యూజర్‌కు తెలియకుండానే అందులోని విలువైన సమాచారాన్ని తస్కరిస్తారని చెప్పింది. ఫోటోలు, యూపీఐ వివరాలు, ఇతరత్రా సమాచారం దొంగిలించవచ్చని వివరించింది. ఆండ్రాయిడ్ఆపరేటింగ్ సిస్టంలోని పలు లోపాలను తాజాగా గుర్తించినట్లు తెలిపింది. ఇవి ఆండ్రాయిడ్ యూజర్ల ప్రైవసీకి ముప్పుగా పరిణమిస్తాయని చెప్పింది. అంతేకాకుండా హానికరమైన సాఫ్ట్‌వేర్‌ను మీ ఫోన్‌లో ఇన్ స్టాల్ చేసే అవకాశమూ లేకపోలేదని హెచ్చరించింది. ఆండ్రాయిడ్ 12, ఆండ్రాయిడ్ 12ఎల్, ఆండ్రాయిడ్ 13, ఆండ్రాయిడ్ 14 ఈ వెర్షన్లు వాడుతున్న స్మార్ట్‌ఫోన్ యూజర్లు అప్రమత్తంగా ఉండాలని, లేటెస్ట్ వెర్షన్‌తో అప్ డేట్ చేసుకోవాలని సిఇఆర్టి-ఇన్ సూచించింది.

## అనుభవం కంటే ఏఐ నైపుణ్యాలే మేలంటున్న బాస్‌లు

**ముంబై, మే 19:** భారత్‌లో దాదాపు 80శాతం కంపెనీల నాయకులు అనుభవం కంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) నైపుణ్యాలు కలిగిన అభ్యర్థులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఒక నివే దిక పేర్కొంది. కంపెనీల ఉత్పా దకత, సామర్థ్యాలను పెంచడానికి జనరేటివ్ ఏఐ ఉపయోగపడుతుం దని వారు భావిస్తున్నట్లు వర్క్ ట్రెండ్ ఇండెక్స్ నివేదిక వెల్లడించింది. దాదాపు 75శాతం మంది భారతీయ కంపెనీల బాస్‌లు ఏఐ నైపుణ్యాలు లేని ప్రతిభావంతులను నియమించుకోవడానికి ఇష్టపడట్లేదు. అయితే ఇది గ్లోబల్‌గా చూసుకుంటే 66శాతం సగటు కంటే ఎక్కువగానే ఉందని డేటా తెలిపింది. 31 దేశాల్లోని 31వేల మంది వ్యక్తులు, లింక్డ్‌ఇన్‌లో లేబర్, హైరింగ్ ట్రెండ్‌ల పరిశో ధన సర్వే ఆధారంగా ఈ నివేదిక వచ్చింది. భారత్‌లో 92శాతం




మంది నాలెడ్జ్ వర్కర్లు పనిలో ఏఐని ఉపయోగిస్తుండగా, గ్లోబల్ వర్కర్లలో 75శాతం మంది మాత్రమే పనిలో ఏఐని వాడుతున్నారు. వర్క్ ట్రెండ్ ఇండెక్స్ నుంచి డేటా ప్రకారం, అన్ని పనుల్లో ఏఐ స్వీకరణ వేగవంతం అయింది. 2023 చివరి నాటికి, లింక్డ్‌ఇన్ సభ్యులలో వారి ప్రొఫైల్‌లకు కోపైలెట్, చాట్‌జిపిటి వంటి ఏఐ నైపుణ్యాలను జోడించడం ప్రపంచ వ్యాప్తంగా 142 రెట్లు పెరిగింది. అదే సమయంలో నాన్-టెక్నికల్ ప్రొఫెషనల్ తమ ఏఐ సామర్థ్యాలను పెంచుకోవడానికి లింక్డ్‌ఇన్ లెర్నింగ్ కోర్సులను ఉపయోగించడం 160 శాతం పెరిగింది. అభ్యర్థులు తమ సాధారణ స్కిల్స్‌తో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నైపుణ్యాలు కలిగి ఉన్నట్లయితే వేగంగా

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.